# ఈనాడు విశాఖపట్నం

సిటీ | శుక్రవారం 11 ఆగస్టు 2017 | 16 పేజీలు





# వారి రూటే... సెపరేటు!



ఈనాడు - విశాఖపట్నం
న్యూస్‌టుడే - వన్‌టౌన్, పూర్ణామార్కెట్, గురుద్వారా

*ప్రతీ పనికో ధర... భూమి విలువను బట్టి పర్సంటేజీ.. ఇదీ జిల్లాలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల తీరు..*

భూమి రిజిస్ట్రేషన్‌కు ఎంత సమర్పించుకోవాలో సబ్‌రిజిస్ట్రార్లు డిమాండు చేయడం..

*దస్తావేజు లేఖర్లు మధ్యవర్తులుగా మారి ముక్కుపిండి మరీ వసూలు చేయడం..*

ఎవరైనా అంత ఇచ్చుకోలేమని చెబితే.. కొర్రీలు వేయడం...

- వాటంగా వసూలు చేయడం.. వాటాలు పంచుకోవటం..
- సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమాల పర్వంపై అనిశా ఆరా
- దస్తావేజు లేఖర్లు, అధికారులపై ప్రశ్నల వర్షం
- రూ. 2.21 లక్షల వ్యవహారంపై భిన్న కోణాల్లో విచారణ



సబ్‌రిజిస్ట్రార్-I ఎంవీ రత్నకుమార్

*అనిశా ఎన్ని దాడులు చేసినా.. ఎంతమందిపై కేసులు పెట్టినా.. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో వసూళ్ల దందా ఆగడం లేదు..*

*తాజాగా సూపర్ బజార్ సమీపంలోని సంయుక్త సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో దాడులు చేసిన అనిశా రూ. 2.21 లక్షల అదనపు సొమ్మును స్వాధీనం చేసుకుంది. అక్రమాల మూలాలేమిటి? ఈ అవినీతిలో ఎవరెవరికి ఎంత వాటా ఉంది? అన్నదానిపై లోతుగా దర్యాప్తు ప్రారంభించింది.*

నగరంలోని సంయుక్త సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి మూలాలపై అనిశా అధికారులు దృష్టి సారించారు. భిన్న కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. ఈ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ...మిగతా 7లో

## కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోలు విభాగం

- ప్రతీ నెలా పర్యాటక ఉత్సవాలు
- త్వరలో అధికారుల పల్లె నిద్ర
- భూకబ్జాలో బాధ్యులపై చర్యలు తప్పవు
- 300 ఎకరాల ప్రభుత్వ భూమి వెనక్కి వచ్చే అవకాశం
- కలెక్టరు ప్రవీణ్‌కుమార్

వివరాలు 11లో

## ప్రాణం తీసిన ఆటో



రెండు ఆటోలు ఎదురెదురుగా ఢీకొన్న దుర్ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. గురువారం ఉదయం అనకాపల్లి నుంచి చోడవరం వెళ్లే రహదారిలో తుమ్మపాల దాటాక ఈ ప్రమాదం చోటుచేసుకుంది. తీవ్రంగా గాయపడ్డ మరో 8 మంది కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు.

వివరాలు 2లో

## విచిత్రం



విశాఖపట్నంలో ఎక్కడ వర్షం పడుతుందో.. ఎక్కడ ఎండకాస్తుందో తెలియదు. దీంతో ఓ ద్విచక్రవాహనదారుడు బండిపై క్లాత్‌తో కూడిన పైకప్పు ఏర్పాటు చూసుకొని ఇలా దూసుకుపోతున్నారు. ఇలా ఉంటే వర్షం కురిసినా.. ఎండ కాసినా కాస్త ఉపశమనమేగా..

– చిత్రం: నాయుడు, ఈనాడు

## నాడు తమ్ముడు.. నేడు అన్న..

### భవనం పైనుంచి పడి మృతి

కంచరపాలెం, మధురవాడ, న్యూస్‌టుడే : ఆ కుటుంబాన్ని విధి వెక్కిరించింది. పొట్ట నింపే పనే మృత్యుబాట పట్టించింది. అన్నదమ్ములిద్దరూ చేస్తున్న పనివద్ద నుంచే పడిపోవడం.. మృత్యువాత పడటం విషాదం నింపింది. వివరాలు ఇలా ఉన్నాయి. రెడ్డికంచరపాలెంకు చెందిన శరగడం నరేంద్రరెడ్డి(36) గురువారం రోజు కూలీకి కొమ్మాది సమీపంలో గల వుడా కాలనీ అపార్ట్‌మెంటులో పనికి వెళ్లాడు. ఆరో అంతస్థుపై వాటర్ ట్యాంక్ నిర్మాణం నిమిత్తం సెంట్రింగ్ పనులు చేస్తుండగా భవనం పైనుంచి కింది పడిపోయి అక్కడికక్కడే మృతిచెందాడు. నరేంద్రరెడ్డి తమ్ముడు త్రినాథ్ రెడ్డి కూడా 2015లో విజయనగరం జిల్లా చీపురుపల్లిలో ఓ భవనంపై వెల్డింగ్ చేస్తుండగా కిందికి పడిపోయి మృతి చెందాడు. ఇంట్లో ఇద్దరన్నదమ్ములు ఒకేవిధంగా మృతిచెందడంతో రెడ్డికంచరపాలెంలో విషాదం అలముకుంది. నరేంద్రరెడ్డికి కనకరత్నంతో పెళ్లి అయి ఏడాది అయింది. వీరికి చిన్న పాప కూడా ఉంది. తండ్రి గోవిందరెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. ఇంట్లో మగవారు ఇలా మృత్యువాతపడటంతో తమకు దిక్కెవరని కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు.



నరేంద్రరెడ్డి (పాతచిత్రం)

# విషాదం..

## ముగ్గురిని మింగేసిన రోడ్డు ప్రమాదం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: మరి కాసేపట్లో గమ్యానికి చేరుకుంటారనగా.. రోడ్డు ప్రమాదం వారిని కబళించింది. శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తున్న ఆనందం ఆవిరైంది. రహదారిపై ఎదురెదురుగా వస్తున్న రెండు ఆటోలు ఢీకొన్న ఘటనలో ముగ్గురు మృతిచెందగా 8 మందికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులు, ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం అనకాపల్లి నుంచి చోడవరం వెళ్లే రోడ్డుపై తుమ్మపాల దాటాక ఎదురుదెదురుగా వస్తున్న రెండు ఆటోలు ఢీకొన్నాయి. అనకాపల్లి మండలం రామాపురం కాలనీకి చెందిన కొప్పల సత్తిబాబు(ఆటోడ్రైవర్), ఇతని భార్య కొప్పల నారాయణమ్మ, కుమార్తెలు హిమబిందు, చిన్నారి బుధవారం రాత్రి చోడవరంలో జరిగిన శుభకార్యానికి వెళ్లారు. గురువారం తమ ఆటోలో అనకాపల్లి బయలుదేరారు. చోడవరంలోనే మరో నలుగురు వీరి ఆటో ఎక్కారు. తుమ్మపాల సమీపానికి వచ్చేసరికి తమ ముందు వెళ్తున్న టీవీఎస్ మోపెడ్ వాహనాన్ని తప్పించబోయి ఎదురుగా వస్తున్న మరో ఆటోను ఢీకొన్నారు. గాజువాక నుంచి ఈ ఆటో బియ్యం లోడుతో వస్తోంది. ఇందులో డ్రైవర్‌తో పాటు మరో ఇద్దరు ప్రయాణికులు ఉన్నారు. అధిక బరువుతో ఉన్న ఆటోను ఢీకొట్టడంతో వాహనంలో ఉన్న వారంతా చెల్లాచెదురయ్యారు. బలమైన గాయాలతో, రక్తపు మడుగులో రహదారిపైనే ఉండిపోయారు. ఉదయం 8.40 గంటల సమయంలో ప్రమాదం జరగ్గా 9 గంటల వరకు వీరిని ఎవరూ పట్టించుకోలేదు. చివరకు ట్రాఫిక్ పోలీసులు వచ్చి కొంత మంది యువకుల సాయంతో గూడ్స్ ఆటోలో ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించాల్సి వచ్చింది. కాసేపటికి 108 వాహనం రావడంతో మిగిలిన వారిని ఆసుపత్రికి తరలించారు.



ప్రమాద స్థలం వద్ద క్షతగాత్రులు

### భయాందోళనలు

ఈ ప్రమాదంలో రెండు ఆటోల్లో కలిపి 11మంది ప్రయాణికులు ఉన్నారు. తీవ్రంగా గాయపడ్డ చోడవరం గాంధీగ్రామానికి చెందిన వ్యాకరణ స్వరాజ్యలక్ష్మి(45) విశాఖపట్నం కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఈ ప్రమాదంలో స్వరాజ్యలక్ష్మి కుమార్తె హారికకు తీవ్రగాయాలయ్యాయి. రామాపురం కాలనీకి చెందిన కొప్పల సత్తిబాబు, కొప్పల నారాయణ్మ, కొప్పల హిమబిందు, కొప్పల చిన్నారి(8)లకు తీవ్రగాయాలయ్యాయి. ఇందులో చిన్నారిని చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించగా మృతిచెందింది. కుటుంబ సభ్యులంతా ప్రమాదం బారిన పడి, కూతురిని కోల్పోవడంతో తల్లిదండ్రులు రోదించిన తీరు పలువురిని కలచివేసింది. చోడవరం మండలం పీఎస్.పేటకు చెందిన పాచిలి సత్యనారాయణ(35)ను ఎన్టీఆర్ వైద్యాలయానికి తీసుకురాగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఇతడు విశాఖ డెయిరీలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. ఎలమంచిలి మండలం పులపర్తిలో పని ఉందని బయల్దేరి ప్రమాదంబారిన పడ్డాడు. అలాగే కె. ముత్యాలనాయుడు, దాడి నర్సింగరావు, బొట్టా కుంచారావు(గాజువాక), గన్నెపల్లి ఫణీంద్ర(గజపతినగరం)లకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుల్లో ఐదుగురిని విశాఖ కేజీహెచ్‌కు పంపారు. ఉదయం ఒకరు మృతిచెందగా సాయంత్రానికి మృతుల సంఖ్య ముగ్గురికి చేరింది.



ప్రమాదంలో దెబ్బతిన్న ఆటో

#### కేజీహెచ్‌లో కోలుకుంటున్న క్షతగాత్రులు

వన్‌టౌన్: అనకాపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిలో కేజీహెచ్‌కు తీసుకొచ్చిన క్షతగాత్రులు కోలుకుంటున్నారు. జె.ఎల్లాజీ, హారికలకు స్వల్ప గాయాలు కావడంతో చికిత్స తీసుకుని ఇంటికి వెళ్లిపోయారు. ముత్యాలనాయుడు, నరసింగరావు, కొండలరావు, హిమబిందు, నారాయణమ్మ, సత్తెమ్మ, కె.సత్తిబాబు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరంతా ఆర్థోపెడిక్స్, సర్జికల్, న్యూరోసర్జరీ వార్డుల్లో చికిత్స పొందుతున్నారు.



## సీఏ విద్యార్థిపై కేసు నమోదు

కానూరు, న్యూస్‌టుడే: విజయవాడ నగరంలో మరో ఫేస్‌బుక్ మోసం వెలుగు చూసింది. నగరానికి చెందిన కె.కార్తీక్ పవన్ తనను పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేశాడని విశాఖకు చెందిన యువతి పెనమలూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ దామోదర్ తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖకు చెందిన బీటెక్ చదువుతున్న విద్యార్థిని, విజయవాడకు చెందిన కార్తీక్‌లకు 2014లో ఫేస్‌బుక్‌లో పరిచయం ఏర్పడింది. అదికాస్తా వారిమధ్య ప్రేమకు దారితీసింది. ఈ విషయం వారి తల్లిదండ్రుల దృష్టికి వెళ్లింది. దీంతో తనను పెళ్లి చేసుకోవాలని ఆ యువతి కార్తీక్‌ను కోరారు. అతడు తప్పించుకు తిరుగుతుండడంతో ఆమెకు అనుమానం వచ్చి నిలదీశారు. అప్పటికీ కార్తీక్ స్పందించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయడానికి బుధవారం పెనమలూరు స్టేషన్‌కు వచ్చారు. అక్కడ పోలీసులు పట్టించుకోకపోవడంతో ఆమె ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు. బంధువులు ఆమెను వెంటనే ఓ ఆస్పత్రిలో చేర్చి చికిత్స చేయించారు. దీంతో పోలీసులు గురువారం ఆమె ఫిర్యాదు మేరకు కార్తీక్‌పై లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారు. అనంతరం యువతిని వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి పంపించారు.

**అబ్బాయికి ఇష్టమే..:** ఈ వివాదంపై ఆ యువతి మాట్లాడుతూ తన తల్లి మూత్రపిండాల శస్త్రచికిత్సకు కార్తీక్ కుటుంబం రూ. రూ. 5 లక్షలు, కారు ఇచ్చిందని, వాటిని తిరిగి ఇవ్వలేదనే నెపంతో తమను వేధిస్తున్నట్లు ఆరోపించారు. అంతేగాక కార్తీక్ తమ ఇంట్లోనే ఉంటుండటంతో తనపై కార్తీక్ తల్లి కోపం పెంచుకున్నారన్నారు. కేసు పెట్టిన రోజు అర్ధరాత్రి పోలీస్ స్టేషన్‌లో ఉన్న కార్తీక్ దగ్గరకు వెళ్లానని, అతను "నాకు నువ్వంటే ఇష్టమే.. కానీ మా ఇంట్లో వాళ్లు ఒప్పుకుంటేనే చేసుకుంటా"నని చెప్పాడన్నారు. నువ్వు ఆ అమ్మాయిని పెళ్లి చేసుకుంటే మాకు, మీకు ఎలాంటి సంబంధం ఉండదని అతని కుటుంబ సభ్యులు చెప్పడంతోనే వివాహానికి కార్తీక్ నిరాకరిస్తున్నాడని బాధితురాలు ఆరోపిస్తున్నారు.

## నైపుణ్యాభివృద్ధి సంస్థకు అసోచం అవార్డు

ఆరిలోవ, న్యూస్‌టుడే: ముడసర్లోవ వద్ద నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌కు నూతన ఆవిష్కరణల విభాగంలో ప్రతిష్ఠాత్మక అసోచాం అవార్డు లభించింది. బుధవారం న్యూదిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి రాజీవ్ ప్రతాప్ రూఢీ చేతుల మీదుగా నైపుణ్యాభివృద్ధి సంస్థ కార్యదర్శి కె.నగేష్, ఇన్‌ఛార్జి సి.వి.ఎన్. దాసు ఈ అవార్డును అందుకున్నారు. సంస్థ ప్రారంభమైన ఎనిమిది నెలల్లోనే వివిధ వినూత్న కార్యక్రమాలను రూపొందించి నిరుద్యోగ యువతకు మార్గదర్శనంగా చేసిన కార్యక్రమాలకు ఈ అవార్డును అభించినట్లు నగేష్ తెలిపారు.




కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి రాజీవ్ ప్రతాప్ రూఢీ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కె.నగేష్

## మహిళ ఆత్మహత్య

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: కడుపు నొప్పి తాళలేక గృహిణి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం రాసాలవమ్మకాలనీలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం బి.కోమలి(26)కి మేనమామ శ్రీనివాసరావుతో నాలుగేళ్ల క్రితం వివాహమైంది. ఏడాది కాలంగా కడుపునొప్పితో బాధపడుతున్న ఆమె గురువారం ఉదయం నొప్పి తీవ్రమవడంతో భరించలేక ఇంటిలో ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. భర్త ఇంటికి వచ్చి చూసేసరికి ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. 108 వాహనానికి సమాచారం అందించడంతో సిబ్బంది వచ్చి పరీక్షించగా అప్పటికే మరణించినట్లు తెలిపారు. తండ్రి టి.అప్పారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. సీఐ ఎన్.సాయి ఆధ్వర్యంలో ఎస్సై అప్పనాయుడు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## భర్తకు ఉద్యోగం లేదని భార్య ఆత్మహత్య

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: వివాహిత ఆత్మహత్య చేసుకొని మృతిచెందిన సంఘటన ఎంవీపీ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హెచ్.బి.కాలనీ దుర్గానగర్‌లో నివాసముంటున్న పరిమళ భర్త భీమేష్‌కు ఉద్యోగం లేకపోవడంతో మనస్థాపంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో గురువారం ఉరేసుకొని మృతి చెందింది. విషయం తెలుసుకున్న మృతురాలి తండ్రి సాంబమూర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమెకు రెండు సంవత్సరాల పాప కూడా ఉంది. సి.ఐ మళ్ల మహేష్ ఆధ్వర్యంలో ఎస్సై రవికుమార్ కేసు నమోదు చేసి పోస్టుమార్టం కోసం కేజీహెచ్‌కు తరలించారు.

## ధమీజా హత్య కేసులో మరో నిందితుడి అరెస్టు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: బీచ్‌రోడ్డులోని ఓ అపార్టుమెంటులో గత నెల విక్రమ్ ధమీజా అనే వ్యాపారి హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఝార్ఖండ్‌కు చెందిన ఐదో నిందితుడు జలీబ్‌ఖాన్‌ను అక్కడే అరెస్టు చేసిన పోలీసులు గురువారం నగరానికి తీసుకొచ్చారు. అనంతరం రిమాండుకు తరలించారు. ఈ కేసులో ఇప్పటి వరకు ఐదుగురు నిందితుల్ని అరెస్టు చేయగా మరో ఆరుగుర్ని అరెస్టు చేయాల్సి ఉందని పోలీసులు చెప్పారు. వారికోసం అన్వేషిస్తున్నట్లు తెలిపారు.

పల్లెల్లోని సొబగులన్నీ ఒకే చోట కొలువుదీరి మనసును దోచే అందాలతో ఆకట్టుకుని, సందర్శకుల మదిలో ఓ మధుర జ్ఞాపకంగా మిగిలిపోయే పర్యాటక ప్రదేశం మధురవాడ శిల్పారామం. ఆ మనోహర ప్రదేశాన్ని తిలకించినందుకు గుర్తుగా సందర్శకులు జ్ఞాపికలు కొనుగోలు చేయడం పరిపాటి. ఆ జ్ఞాపికా కేంద్రం అధికారుల నిర్లక్ష్యం వల్ల మూతపడడంతో హస్తకళాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యం నీరుగారుతోంది. మరోవైపు హస్తకళల ప్రదర్శన, విక్రయ కేంద్రానికి 'జాతర'లో చోటు లేకుండా పోతోంది.



శిల్పారామంలో మూతపడిన జ్ఞాపికా కేంద్రం

- ✦ శిల్పారామంలో మూతపడిన కేంద్రం
- ✦ తిరిగి ప్రారంభం ఎప్పుడో..!

# బూజు పట్టిన జ్ఞాపిక

**కొమ్మాది, న్యూస్‌టుడే**

విశాఖ పర్యాటక సిగలో మణిహారంగా గుర్తింపు పొందిన శిల్పారామంలో 2013 ఆగస్టు 15న హైదరాబాద్ శిల్పారామం అధికారుల ఆదేశాల మేరకు జ్ఞాపిక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సంప్రదాయ వృత్తికళాకారులు రూపొందించిన వస్తువులను జ్ఞాపికలుగా అందించి అటు సంప్రదాయాన్ని పరిరక్షిస్తూ ఇటు వృత్తి కళాకారులను ఆర్థికంగా ప్రోత్సహించాలనే లక్ష్యంతో అప్పటి పరిపాలనాధికారి పి.బక్తార్ స్వాతంత్ర్య దినోత్సవం రోజున జ్ఞాపికల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామీణ కళాకారులు రూపొందించిన లక్కబొమ్మలు, చేనేత వస్త్రాలు, కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, కళంకారీ వస్తువులు, గిరిజన ఉత్పత్తులు.. ఇలా వివిధ వస్తువులు మార్కెట్‌లో కన్నా తక్కువ ధరకు లభించేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శిల్పారామంను సందర్శించే ప్రతి ఒక్కరూ స్నేహితులకు బహుమతులుగా ఇచ్చేందుకు, గృహాలంకరణ కోసం ఎంతో మక్కువతో వీటిని కొనుగోలు చేసేవారు. నేడు అధికారుల నిర్లక్ష్యంతో ఈ కేంద్రం కళావిహీనంగా మారి మూతపడింది. శిల్పారామాన్ని వీక్షించే సందర్శకులు ఈ ప్రాంత జ్ఞాపకంగా హస్తకళాకారులు రూపొందించిన అపూర్వ ఉత్పత్తులను కొనుగోలు చేసే వీలు లేక నిరాశతో వెనుదిరుగుతున్నారు.



కేంద్రంలో విక్రయించడానికి ఉంచిన కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు



మూతపడిన కేంద్రంలో వివిధ వస్తువులు

### త్వరలో ప్రారంభిస్తాం..



ఈ విషయమై పరిపాలనాధికారి శివప్రసాద్‌రెడ్డిని వివరణ కోరగా హుద్‌హుద్ తుపానులో జ్ఞాపిక కేంద్రం పాడైందన్నారు. ఇటీవల హైదరాబాద్ నుంచి ఎస్‌ఈ జయదేవ్ వచ్చి ఈ కేంద్రాన్ని పరిశీలించారని అదే సమయంలో నివేదిక అందజేశామన్నారు. త్వరలో పునఃప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# కొనసాగనున్న రైళ్ల కుదింపు, దారిమళ్లింపు

**నేటి నుంచి రాయపూర్ పాసింజర్ రాకపోకలు**



రైల్వే స్టేషన్, న్యూస్‌టుడే: టిట్లాగఢ్-రాయగడ సెక్షన్‌లో కల్యాణ సింగుపురం-తెరుబలి స్టేషన్ మధ్య రైల్వే వంతెన కూలిపోవడంతో రైళ్ల రాకపోకలకు ఏర్పడిన ఇబ్బందులు మరికొద్ది రోజులు కొనసాగనున్నట్లు తూర్పు కోస్తా రైల్వే అధికారులు వెల్లడించారు. మిగిలిన ఒక వంతెనపై పరిమిత వేగంతో మూడు రైళ్లకు దారి కల్పించిన అధికారులు ఈ నెల 11 నుంచి విశాఖపట్నం-రాయపూర్ పాసింజర్ (58528/58527) రాకపోకలకు సాగించనున్నట్లు తెలిపారు. మిగిలిన రైళ్లు మరి కొద్దిరోజులు రద్దు, దారిమళ్లింపు మార్గంలో సాగనున్నట్లు తెలిపారు.

**✦ రద్దయిన రైళ్లు...**

దుర్గ్-విశాఖ పాసింజర్ (58529/58530), సంబల్‌పూర్-కొరాపుట్ పాసింజర్ (58301/58302), రూర్కెలా-కొరాపుట్ (18107/18108) ఎక్స్‌ప్రెస్, దుర్గ్-జగదల్‌పూర్ (18211/18212) ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆగస్టు 31 వరకూ రద్దు చేశారు.

**✦ దారిమళ్లించిన రైళ్లు**

- ★ హటియా-ఎర్నాకులం (12835/12836), అసాన్‌సోల్-చెన్నై (12376/12375), టాటా-యశ్వంత్‌పూర్ (12889/12890), హటియా-యశ్వంత్‌పూర్ (18637/18638), హటియా-ఎర్నాకులం-హటియా (22837/22838), టాటా-యశ్వంత్‌పూర్ (18111/18112), బిలాస్‌పూర్-తిరుపతి (17481/17482) ఎక్స్‌ప్రెస్‌లు ఆగస్టు 31వ తేదీ వరకూ రాయపూర్, గొండియా, బల్లార్షా, విజయవాడ మీదుగా రాకపోకలు సాగిస్తాయి.
- ★ తాత్కాలికంగా కుదించిన రైళ్లు
- ★ హౌవ్‌డా-జగదల్‌పూర్ సామలేశ్వరి ఎక్స్‌ప్రెస్ (18005)ను టిట్లాగఢ్ వరకు కుదించారు.
- ★ జగదల్‌పూర్-హౌవ్‌డా సామలేశ్వరి ఎక్స్‌ప్రెస్ (18006)ను టిట్లాఘర్-హౌవ్‌డా మధ్య నడిచేలా ఆగస్టు 31వ తేదీ వరకూ కుదించారు.
- ★ సంబల్‌పూర్-రాయగడ (18301-18302) ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ సంబల్‌పూర్-మునిగడ మధ్య రాకపోకలు సాగించనుంది.

## వ్యాపార సంస్థలపై ఆదాయపన్ను శాఖ దాడులు

అడివివరం, న్యూస్‌టుడే: అడివివరంలోని రెండు టోకు వ్యాపార సంస్థలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సింహాచలం గోశాల సమీపంలోని శ్రీరమణాజీ ఎంటర్‌ప్రైజెస్, శ్రీసూర్య రైస్ అండ్ ఆయిల్ ట్రేడర్స్ హోల్‌సేల్ వ్యాపార సంస్థలపై ఐటీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఆదాయ పన్నుల శాఖ సంయుక్త కమిషనర్ ఎంకే సేథీ ఆధ్వర్యంలో అధికారులు గురువారం మధ్యాహ్నం నుంచి వ్యాపార సంస్థలకు సంబంధించిన వివిధ దస్త్రాలను పరిశీలించారు. వివరాలు వెల్లడించేందుకు అధికారులు నిరాకరించారు. విచారణ అనంతరం లోపాలుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## వాయుసేనలో ఎయిర్‌మెన్, కమాండర్ నియామకాలు

**సెప్టెంబరు 8 నుంచి 13 వరకూ విజయవాడలో ఎంపికలు**

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: భారత వాయుసేనలో ఎయిర్‌మెన్, కమాండర్ ఉద్యోగాల నియామకానికి సెప్టెంబరు 8 నుంచి 13 వరకూ విజయవాడలో నిర్వహించే రిక్రూట్‌మెంటు ర్యాలీకి (ఎంపికల కార్యక్రమానికి) అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టరు బి.లక్ష్మీకాంతం సంబంధిత అధికారులను ఆదేశించారు. వీటి ఏర్పాట్ల విషయమై విజయవాడ నగరంలోని తమ విడిది కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో కలెక్టరు మాట్లాడారు. విశాఖపట్నం, విజయనగరం, నెల్లూరు జిల్లాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతం యానం ప్రాంతాల వారికి సెప్టెంబరు 9వ తేదీన ఎంపికలు ఉంటాయన్నారు. కృష్ణా, ఉభయ గోదావరి, గుంటూరు జిల్లాలకు సెప్టెంబరు 11న ఎంపికలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో దేహదారుఢ్య పరీక్షలు, దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలో రాత పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈక్రమంలో ఎంపికలకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎయిర్ ఫోర్సు వింగ్ కమాండర్ యశ్వంత్ సింగ్ పంగాల్ మాట్లాడుతూ ఎంపికలకు హాజరయ్యే అభ్యర్థులు 1998 జనవరి 13వ తేదీ, 2001 జూన్ 27వ తేదీల మధ్య (మొదటి, చివర రెండు రోజులు కలుపుకుని) జన్మించిన వారై ఉండాలన్నారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణతతో పాటు, 50 శాతం ఆంగ్ల సబ్జెక్టులో మార్కులు వచ్చి ఉండాలన్నారు. డిప్లొమా చేసిన వారు అర్హులు కారని తెలిపారు. 1.6 కి.మీ. పరుగును 5 నిమిషాల 40 సెకండ్లలో పూర్తి చేయాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు రాత పరీక్ష, బృంద చర్చ ఉంటాయన్నారు. సమావేశంలో డీఆర్వో ఎం.వేణుగోపాలరెడ్డి, డీసీపీ క్రాంతి రాణా టాటా, ఆర్డీఓ ఎస్.హరీష్, డీటీసీ ఇ.మీరాప్రసాద్, డీఆర్డీఏ పీడీ చంద్రశేఖరరాజు, బీసీ సంక్షేమ శాఖ అధికారి యుగంధర్, సార్జెంట్ అధికారి ఎన్.కె.ఖర్, కార్పరల్ అభిలాష్, ఆర్ అండ్ బి ఈఈ మాధవ స్వరూప్, తహసీల్దారు ఆర్.శివరావు తదితరులు పాల్గొన్నారు.

# 279 జీవోపై హైకోర్టు స్టే

కార్పొరేషన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య పనులను ప్రయివేటు ఏజెన్సీలకు అప్పగిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, మహా విశాఖ నగరపాలక సంస్థకు చెందిన సంఘాలు హైకోర్టును ఆశ్రయించాయి. గురువారం కోర్టులో కేసుపై వాదోపవాదాలు జరగ్గా, 279 జీవో అమలు చేస్తూ ఇచ్చిన టెండర్లపై కోర్టు స్టే విధించింది. మహా విశాఖ నగరపాలక సంస్థ గుర్తింపు సంఘం (ఏఐటీయూసీ) వేసిన కేసు శుక్రవారం విచారణకు రానున్నది.

**'సీఐటీయూ వసూళ్లతోనే 279 జీఓ'...**

రాష్ట్రంలో పారిశుద్ధ్య పనులను ప్రయివేటు ఏజెన్సీలకు అప్పగించడానికి ప్రధాన కారణం సీఐటీయూ నాయకులేనని గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ (ఏఐటీయూసీ) గౌరవ అధ్యక్షుడు ఎం.ఆనందరావు ఆరోపించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం తరపున 279 జీవోపై వాదించిన న్యాయవాదులు ఇదే విషయాన్ని ప్రస్తావించారని పేర్కొన్నారు. వసూలు చేసిన వివరాలు బయటపెట్టాలని సంబంధిత న్యాయవాదిని కూడా తమ సంఘం ఆధ్వర్యంలో కోరినట్లు తెలిపారు. 279 జీవో అమలు నిలిపివేయాలని కనీసం కోర్టును ఆశ్రయించడం కాని, సమ్మె నోటీసు ఇవ్వడం కానీ చేయకుండా కార్మికులను దోచుకోవడమే లక్ష్యంగా సీఐటీయూ నాయకులు పనిచేస్తున్నారన్నారు.

**22న సామూహిక సెలవు..**

279 జీవోకు వ్యతిరేకంగా ఈ నెల 22న నగరంలో పారిశుద్ధ్య పనులు పూర్తిస్థాయిలో నిలిచిపోనున్నాయని ఆనందరావు వెల్లడించారు. 22న జీవీఎంసీ పొరుగు, ఒప్పంద, శాశ్వత ఉద్యోగులంతా సామూహిక సెలవు పెడుతున్నారన్నారు. వారితో పాటు, ఇతర విభాగాల్లో పనిచేస్తున్న పొరుగు సిబ్బంది సంఘీభావం తెలుపుతారన్నారు. 279 జీవోకు వ్యతిరేకంగా విజయవాడలో జరుగుతున్న నిరాహార దీక్ష కార్యక్రమంలో జీవీఎంసీకి చెందిన 25 మంది కార్మికులు పాల్గొంటున్నారని ఆయన వివరించారు.

## రూ. 3 కోట్లతో యారాడ తీరం అభివృద్ధి

ఈనాడు, విశాఖపట్నం: యారాడ సాగరతీరం అభివృద్ధి పనులకు రూ. 3 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 1.50 కోట్లు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నిధులతో తీరం అభివృద్ధితోపాటు బీచ్ రెస్టారెంటు, సముద్రస్నానాలకు వచ్చిన పర్యాటకుల దుస్తులు మార్చుకునే గదులు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు.

## రోమన్ ఐలాండ్ షోరూమ్ ప్రారంభం

కార్పొరేషన్, న్యూస్‌టుడే: బ్రాండెడ్ వస్త్రాల దుకాణం రోమన్ ఐలాండ్ షోరూమ్‌ను ద్వారకానగర్ రెండో వరుసలో ప్రారంభించారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి లాలం భాస్కరరావు, విశాఖ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చోడే పట్టాభిరామ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. షోరూం ప్రతినిధులు దినేష్‌బాబు, సుదర్శన్ మాట్లాడుతూ దుస్తులతో పాటు, పాదరక్షలు, ఇతర వస్తువులు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో వీరారెడ్డి, అంజిబాబు, మంగపతి తదితరులు పాల్గొన్నారు.

## ఫిలిం సెన్సార్‌బోర్డు సభ్యునిగా గరికిన



పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యునిగా గంగవరానికి చెందిన భాజపా నాయకుడు గరికిన పైడిరాజు నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార శాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు పైడిరాజు తెలిపారు. సినిమా రంగంలో తన సేవలను గుర్తించి తనకు ఈ పదవి ఇచ్చిన ఎంపీ హరిబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆన్‌లైన్‌లో రూ.85 వేలు మోసం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే : బ్యాంకు ఎగ్జిక్యూటివ్‌ను మాట్లాడుతున్నానంటూ మూడు బ్యాంకుల వివరాలు, అకౌంట్ నెంబర్లు, పిన్‌కోడ్లు సేకరించి సుమారు రూ.85 వేలు కాజేశాడో ఘనుడు. మూడో పట్టణ పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. చినవాల్తేరు ప్రాంతానికి చెందిన ఎం.జయచంద్రసాయికి గత నెల 29న ఓ వ్యక్తి బ్యాంకు ఎగ్జిక్యూటివ్‌ను మాట్లాడుతున్నానని చెప్ప అకౌంట్ నెంబర్లు, పిన్‌కోడ్‌లు అడిగాడు. దీంతో జయచంద్రసాయి బ్యాంకునుంచే అనుకొని వివరాలు తెలిపాడు. ఆ తర్వాత గురువారం బ్యాంకుకు వెళ్లి చూడగా రూ. 85 వేలు తన ఖాతా నుంచి డ్రా అయినట్లు ఉంది. బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. సి.ఐ బెండి వెంకటరావు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు.

# పెందుర్తి

## అప్పన్న సన్నిధిలో వాణిజ్యపన్నుల శాఖ కార్యదర్శి

సింహాచలం, న్యూస్‌టుడే: రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ కార్యదర్శి సి.నాగరాణి గురువారం అప్పన్నస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు కార్యదర్శికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అంతరాలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మైనర్లే.... ద్విచక్ర వాహన చోరులు

మల్కాపురం: నగరంతో పాటు గాజువాక, పారిశ్రామిక ప్రాంతంలో ఇటీవల ద్విచక్ర వాహనాలను మాయం చేస్తున్న వారు మైనర్లేనని మల్కాపురం సీఐ కేశవరావు అన్నారు. గురువారం స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జరుగుతున్న వరుస ద్విచక్ర వాహనాల దొంగతనాల్లో ప్రధాన నిందితులను గుర్తించామన్నారు. వారి నుంచి మొత్తం 12 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు.

## విద్యార్థుల నిరసన

పరవాడ, న్యూస్‌టుడే: విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం పరవాడ కళాశాల కూడలిలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. రాష్ట్ర ఎస్ఎఫ్ఐ నాయకుల పిలుపుమేరకు పరవాడ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు తరగతులు బహిష్కరించి బంద్‌లో పాల్గొన్నారు. కళాశాల కూడలిలో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎస్.వరహాలు మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలు, వసతిగృహాల్లో కనీసం మౌలిక వసతులు కల్పించాలని, జీవో 14ను రద్దు చేయాలని, ఉపకార వేతనాలను, ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘ నాయకులు సి.హెచ్.శివాజీ, కె.భవాని, రమ, సంజు, శ్రీనివాస్, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.




పరవాడ కళాశాల కూడలిలో విద్యార్థులు ఆందోళన చేస్తున్న దృశ్యం

## అరకొర పనులతో అవస్థలు


**జీవీఎంసీ 56వ వార్డు పరిధి లంకెలపాలెం వేగంగా అభివృద్ధి చెందుతున్న గ్రామం. జాతీయ రహదారిని కలుపుతూ గ్రామం ఉండడంతో నివాస, వ్యాపార, రవాణా పరంగా అభివృద్ధి చెందుతోంది. సమీపంలో జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీ ఉండడంతో ఉపాధి వెతుక్కుంటూ ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వలస వచ్చేవారి సంఖ్య పెరిగింది. ఇక్కడ సుమారు 2వేలకు పైగా కుటుంబాలవారు నివసిస్తున్నారు. దశలవారీగా అధికారులు పలు అభివృద్ధి పనులు చేపడతున్నా కొన్నేళ్లుగా సమస్యలు వెంటాడుతుండడంతో ఇక్కట్లు తప్పడం లేదని స్థానికులు వాపోతున్నారు.**

–న్యూస్‌టుడే, లంకెలపాలెం(పరవాడ)



శిథిలావస్థలో ప్రమాదకరంగా అంగన్‌వాడీ భవనం

### వేధిస్తున్న సమస్యలివే..



అసంపూర్తి పనులతో నిలిచిపోయిన మంచినీటి పథకం

★ లంకెలపాలెం పైవంతెనపై వీధిదీపాలు లేవు. రాత్రయితే వంతెనపై అంధకారం రాజ్యమేలడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

★ గ్రామంలో కొన్నేళ్ల క్రితం నిర్మించిన కాలువలు శిథిలమయ్యాయి. మురుగు ఎక్కడికక్కడ స్తంభించడంతో దుర్గంధం, దోమలబెడద తప్పట్లేదు.

★ ఇక్కడ జెఎన్‌ఎన్‌యూఆర్‌ఎం పథకంలో భాగంగా నిర్మించిన మంచినీటి పథకం పనులు అయిదేళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోయాయి. జీవీఎంసీ ట్యాంకర్లు, పాతమంచినీటి ట్యాంకుల నుంచి సరఫరా అయ్యే నీరు సరిపోక ఇక్కట్లు పడుతున్నారు.

★ ఆరోగ్య ఉపకేంద్రం, పీఏసీఎస్, అంగన్‌వాడీ, బీసీ బాలుర వసతిగృహ భవనాలు శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారాయి. భవనం లోపలకు వెళ్లాలంటేనే హడలిపోతున్నారు.

★ రైల్వేగేటు మూసివేతతో జాతీయ రహదారి కూడలికి వెళ్లి రావాలంటే పైవంతెన చుట్టూ 2 కిలోమీటర్లు అదనంగా తిరిగి వ్యయప్రయాసలకు గురై రాకపోకలు సాగిస్తున్నారు.

★ కూడలిలో బస్‌షెల్టర్లు లేవు. ఎండకు, వానకు ప్రయాణికులకు అవస్థలు తప్పడం లేదు.

**★ వీటిపై ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి వద్ద ప్రస్తావించగా.. ఇక్కడ దశలవారీగా కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని మిగతా పెండింగ్ సమస్యలను జీవీఎంసీ అధికారులతో చర్చించి త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు.**



శిథిలమైన మురుగు కాలువ

## ఫార్మాసిటీలో మత్స్యకారులకు ఉపాధి కల్పించాలి

పరవాడ, న్యూస్‌టుడే: ఫార్మాసిటీలో ముత్యాలమ్మపాలెం మత్స్యకారులకు 2012లో జరిగిన ఒప్పందం ప్రకారం తక్షణమే ఉద్యోగాలు కల్పించాలని ఏపీ మత్స్యకార్మిక సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి కె.అప్పలరాజు డిమాండ్ చేశారు. గురువారం పరవాడ మండల పరిషత్తు కార్యాలయం వద్ద ఆయన విలేకర్లతో మాట్లాడారు. మత్స్యకారుల ఉపాధి నిమిత్తం రాంకీఫార్మా ప్రధాన ద్వారం వద్ద ఈనెల 9న ధర్నా చేస్తామని ముత్యాలమ్మ పాలెం తెదేపా నేతలు ప్రకటించి విరమించుకోవడం అన్యాయమన్నారు. అధికారంలోకి వచ్చిన 3నెలల్లోగా ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినా ఇప్పటివరకు అమలు కాలేదన్నారు. మత్స్యకార యూత్ నాయకులు అర్జిల్లి అప్పలరాజు, కొవిరి ప్రసాద్, బొంది ముత్యాలు, అర్జిల్లి ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

**ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు చలపతి స్కూలులో గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. ప్రిన్సిపల్ కుమార స్వామి శ్రీకృష్ణుని జననం, జీవిత చరిత్రను వివరించారు. విద్యార్థులు ఉత్సాహంగా ఉట్టికొట్టారు. వేణుగానంతో బాలకృష్ణుడు గోపికలను అలరించిన దృశ్యం చూపరులకు కనువిందు చేసింది.** –న్యూస్‌టుడే, సబ్బవరం



## డ్రైనేజీ వ్యవస్థ మెరుగుకు కృషి

సబ్బవరం, న్యూస్‌టుడే: మండలంలోని పైడివాడ అగ్రహారంలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరచటానికి రూ.20లక్షలతో ప్రతిపాదిస్తామని మండల ప్రత్యేకాధికారి కె.ఎస్.శాస్త్రి అన్నారు. గురువారం ఈ గ్రామంలో నిర్వహించిన మన ఊరు మన విశాఖ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మురుగు కాలువలను పరిశీలించారు. పాఠశాలను సందర్శించి వివిధ అంశాలపై విద్యార్థులను ప్రశ్నించారు. పూడిక తీసిన చెరువు గట్లపై కొబ్బరి మొక్కలు నాటించేందుకు ఉపాధిహామీ పథకం అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సర్పంచి దాసరి వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యురాలు అక్కిరెడ్డి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తుల వితరణ

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 174 మంది విద్యార్థినులకు గురువారం ఉక్కునగరం విస్టీల్ మహిళా సేవాసమితి యాజమాన్యం ఏకరూప దుస్తులను వితరణగా ఇచ్చింది. వీటిని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఐ.ఈశ్వరరావు చేతులమీదుగా విద్యార్థినులకు అందజేశారు. కళాశాల అభివృద్ధికి విస్టీల్ యాజమాన్యం అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. అధ్యాపక సిబ్బంది నాయుడు, వెంకటేశ్వరరావు, మిల్కా అబ్రహాం, శోభ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు ఏకరూప దుస్తులు అందజేస్తున్న దృశ్యం

## రాయితీ రుణాలతో స్వయంఉపాధి

పరవాడ, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న రాయితీ రుణాలతో అర్హులంతా స్వయంఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా రాణించాలని పరవాడ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు అన్నారు. స్వయంఉపాధిలో భాగంగా బీసీ, ఎస్సీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ రుణాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం మండల పరిషత్తు కార్యాలయ మందిరంలో నిర్వహించిన ఇంటర్వ్యూలను ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు ప్రారంభించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా ఎస్టీలకు 29, బీసీ 130, కాపు 28, ముస్లిం మైనార్టీ 4, క్రిస్టియన్ 5 యూనిట్లు మంజూరు కాగా వీటి కోసం దరఖాస్తు చేసుకున్న సుమారు 300 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వీరికి పరవాడ ఏపీజీవీబీ, సిండికేట్, లంకెలపాలెం ఏపీజీవీబీ, వాడచీపురుపల్లి, ముత్యాలమ్మపాలెం ఎస్‌బిఐ బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. యూనిట్లకు ఎంపికైన అర్హుల జాబితాను త్వరలో ప్రకటిస్తామని వెల్లడించారు. ఎంపీడీవో కరుణకుమారి, ఈవోఆర్డీ హేమసుందర్రావు, సర్పంచులు బొండా తాతారావు, మడకరాజునాయుడు, ఎంపీటీసీ సభ్యుడు సిరిపురపు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మాసవరపు

## వికసించిన బ్రహ్మకమలాలు

జీవీఎంసీ 70వ వార్డు పురుషోత్తపురం గోకుల్‌ధామ్ కాలనీ సెక్టార్-2లో నివాసం ఉంటున్న రామకృష్ణ ఇంట్లో బుధవారం రాత్రి బ్రహ్మకమలాలు వికసించాయి. రామకృష్ణ భార్య రాధిక కొన్నాళ్ల నుంచి ఈ మొక్కను ఎంతో జాగ్రత్తగా పెంచుతున్నారు. ఒకేసారి నాలుగు పుష్పాలు వికసించడంతో స్థానికులు ఆసక్తిగా తిలకించారు.



–న్యూస్‌టుడే, చినముషిడివాడ (పెందుర్తి)

# పెందుర్తి

## చంద్రన్న బీమా అందజేత

పొర్లుపాలెం (వేపగుంట), న్యూస్‌టుడే : జీవీఎంసీ 70వ వార్డు పొర్లుపాలెంలో ఉగ్గిన లక్ష్మికి చంద్రన్న బీమా పరిహారాన్ని అందజేశామని వార్డు తెదేపా అధ్యక్షులు గళ్లా రమణ గురువారం తెలిపారు. లక్ష్మి భర్త ఉగ్గిన నూకరాజు (50) అనారోగ్యంతో మరణించడంతో ప్రభుత్వం నుంచి పరిహారం మంజూరైందన్నారు. కార్యక్రమంలో బీమామిత్ర అరుణకుమారి పాల్గొన్నారు.

### పెందుర్తి సినిమాలు

లక్ష్మీకాంత్ స్క్రీన్ 1:
లై (మార్నింగ్ షో, ఫస్ట్ షో),
జయ జానకి నాయక (మ్యాట్నీ, సెకండ్ షో)
స్క్రీన్ 2 : ఫిదా



**జీవీఎంసీ శివారు కాలనీల్లో చీమలాపల్లి ఒకటి. ఈ కాలనీ పంచాయతీ హయాంలోనూ, ఆ తర్వాత జీవీఎంసీలో విలీనమయ్యాక ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమ సమస్యలను అధికారులకు విన్నవించినా... పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**



ప్రారంభానికి నోచుకోని కల్యాణ మండపం

# సమస్యలకు పరిష్కారమెప్పుడో...?

న్యూస్‌టుడే, వేపగుంట

### ఇబ్బందుల్లో చీమలాపల్లి నివాసితులు

### ఇవీ ప్రధాన సమస్యలు

★ గ్రామంలోని ప్రధాన రహదారి గోతులమయంగా మారింది. దీంతో వాహనచోదకులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. రాత్రి సమయంలో రాకపోకలు సాగించేందుకు ఆందోళన చెందుతున్నారు.



గెడ్డలను ఇలా డెబ్రీస్ వేసి ఆక్రమించేస్తున్నారు

★ కాలనీలో పార్కులకు కేటాయించిన స్థలాలు ఆక్రమణలకు గురవడంతో ఆహ్లాదం పూర్తిగా కరవైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

★ మురుగు కాలువల్లో పూడికలు పేరుకుపోవడం, ఇరుకుగా ఉన్న కాలువల్లో నీరు ముందుకు ప్రవహించకపోవడంతో దోమలు పెరిగి.... అంటువ్యాధులు ప్రబలుతున్నాయని నివాసితులు ఆరోపిస్తున్నారు.

★ 2014లో స్థానికుల సౌకర్యార్థం నిర్మించిన కల్యాణ మండపం నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో ఆ నిర్మాణం నిరుపయోగంగా మారింది.

★ కాలనీలోని ప్రాథమిక పాఠశాల ఆవరణకు ప్రహరీ లేకపోవడంతో ఆక్రమణలు పెరిగిపోయాయి. ఆ ఆక్రమణలను నేటికీ తొలగించ లేదు. మిగిలిన స్థలాన్ని కూడా ఆక్రమించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని గ్రామస్థుల వాదన.

★ చీమలాపల్లిలోని ప్రధాన గెడ్డ ఆధునికీకరణకు నోచుకోకపోవడంతో ఆక్రమణలకు గురైంది. దీంతో వర్షాలు వస్తున్నప్పుడు పల్లపు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు.

### సమస్యల పరిష్కారానికి కృషి



చీమాలపల్లిలో ఇటీవలే కొన్ని రోడ్లు నిర్మించాం. ఇంకా చేయాల్సి పెండింగ్ పనులు చాలా ఉన్నాయి. నిధుల మంజూరులో ఆలస్యం అవడంతో పనులు పూర్తి కావడం లేదు. ఉన్నతాధికారులతో చర్చించి... సమస్యలను పరిష్కరిస్తాం. స్థానికంగా నిర్మించిన కల్యాణ మండపం ప్రారంభం విషయమై ఎమ్మెల్యేతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.

– ఎన్.శివాజీ, జోన్–6 జెడ్సీ

## కరాటే విజేతలకు అభినందన

పెందుర్తి, న్యూస్‌టుడే : దిల్లీలో గత నెలలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ చూపిన స్థానిక యూనిక్ పాఠశాల విద్యార్థులను అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ గురువారం అభినందించారు. పోటీల్లో మొదటి, ద్వితీయ స్థానాలు సాధించిన శానపతి దీప్తి, కె.గ్రీష్మతో పాటు విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కె.ఆదినారాయణ, ఇంఛార్జి శాంతకుమారి, కె.లక్ష్మి, పీపీసీఎస్ డైరెక్టర్ పి.గణేశ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే పీలా గోవింద్

## కూరగాయల ధరలు

పెందుర్తి, న్యూస్‌టుడే : పెందుర్తి రైతుబజార్‌లో గురువారం నాటి కూరగాయల ధరలు కింది విధంగా ఉన్నాయి.

అల్లం - కిలో రూ.52, ఆనపకాయ - కిలో రూ. 12, ఆగాకర (హైబ్రిడ్) - కిలో రూ.38, బీన్స్ - కిలో రూ. 48, గ్రీన్‌పీస్ - కిలో రూ. 64, అరటికాయలు (చిన్నవి) ఒకటి రూ. 5, (పెద్దవి) రూ.7, బీట్‌రూట్ - కిలో రూ.24, బెండ - కిలో రూ. 22, బరబాటి- కిలో రూ. 34, బీరకాయ - కిలో రూ. 26, వంగ - కిలో రూ. 24 (నలుపు) రూ.30 (తెలుపు), క్యారెట్ - కిలో రూ. 24, క్యాబేజీ - కిలో రూ. 16, క్యాలీఫ్లవర్ - కిలో రూ.26, చామ - కిలో రూ. 26, క్యాప్సికం - కిలో రూ.42, దేవుడుచిక్కుడు - కిలో రూ.64, గోరుచిక్కుడు - కిలో రూ.26, దొండకాయలు - కిలో రూ.26, దోసకాయలు - కిలో రూ. 22, మిర్చి - కిలో (తెల్లవి) రూ. 36, (నల్లవి) 40, బజ్జీ మిర్చి - కిలో రూ. 52, కాకర - కిలో రూ. 26, కీరదోస - కిలో రూ. 18, ఉల్లిపాయలు - కిలో రూ. 30, టమోటా - కిలో రూ. 38, బంగాళదుంపలు - కిలో రూ. 11, పొటాల్స్ - కిలో రూ. 37, కర్రపెండలం - కిలో రూ. 20, ములక్కాడలు - కిలో రూ. 46, చిలగడ దుంపలు - కిలో రూ. 22, వెల్లుల్లి - కిలో రూ. 50 (చిన్నవి), 60 (పెద్దవి), కంద - కిలో రూ. 26, నిమ్మకాయలు - కిలో రూ. 30, కరివేపాకు - కిలో రూ. 35, ముల్లంగి - కిలో రూ. 14.

## రుణమేళాకు విశేష స్పందన

వేపగుంట, న్యూస్‌టుడే : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు జీవీఎంసీ, ఆయా కార్పొరేషన్ల ఆధ్వర్యంలో నిర్వహించిన రుణమేళాకు విశేష స్పందన వచ్చిందని నిర్వాహకులు తెలిపారు. గురువారం నాయుడుతోట తులసీ కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో యూసీడీ ఏపీడీ ప్రసాదరావు మాట్లాడుతూ... రుణాలు పొందే వారంతా వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సుమారు 150 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారని... పరిశీలన పూర్తి చేసిన తర్వాత అర్హులకు రుణాలు మంజూరు చేస్తామని ఆయన తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న యూసీడీ ఏపీడీ ప్రసాదరావు

## నేడు సామూహిక కుంకుమార్చన

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: చినముషిడివాడ సప్తగిరినగర్‌లోని అలిమేలు మంగాదేవి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి సామూహిక కుంకుమార్చన నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి జరిగే పూజల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. సాయంత్రం 6 గంటలకు అమ్మవారికి సారెను ఊరేగిస్తామన్నారు.



అలంకరణలో అలిమేలు మంగాదేవి అమ్మవారు

## చిన్నారులకు ఎమ్మార్ టీకాలు

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే : ప్రజారోగ్యంపై తెలుగుదేశం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని తెదేపా అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు గంతకోరు మాధవరావు అన్నారు. నరవ ఎన్టీఆర్ ఆరోగ్య కేంద్రంలో నరవ పరిసర ప్రాంత పది గ్రామాల పిల్లలకు ఏర్పాటు చేసిన ఎమ్మార్ టీకాల కార్యక్రమాన్ని ఆయన గురువారం ప్రారంభించి మాట్లాడారు. చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ కేంద్రంలో నరవ, కోటనరవ, సత్తివానిపాలెం, గవరజగ్గయ్యపాలెం, నందవరపువానిపాలెం, చింతగట్ల, కంపరపాలెం పరిసర ప్రాంత పిల్లలకు టీకాలు వేస్తామని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆయా ప్రాంత పాఠశాలల ఉపాధ్యాయులు, జన్మభూమి కమిటీ సభ్యులు జెర్రిపోతుల శ్రీను, హైస్కూలు కమిటీ ఛైర్మన్ జి.వెంకటరమణ, వార్డు తెలుగు యువత ఉపాధ్యక్షులు గంతకోరు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

## పోటీ పరీక్షలపై విద్యార్థులకు అవగాహన

పెందుర్తి, న్యూస్‌టుడే : పినగాడిలోని విస్టం ఇంజినీరింగ్ కళాశాలలో ఐఈఎస్, గేట్, ఓఎన్‌జీసీ, ఎన్‌టీపీసీ, బీహెచ్‌ఈఎల్ తదితర సంస్థల్లోని పోటీ పరీక్షలకు సంబంధించి విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రపంచ కఠిన నిఘంటువు అవార్డు గ్రహీత జితేందర్ తివారీ విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సదస్సులో విస్టం కళాశాల ప్రిన్సిపల్ జేమ్స్ స్టీఫెన్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

## రాంపురంలో 'మన గ్రామం - మన విశాఖ'

పెందుర్తి, న్యూస్‌టుడే : 'మన గ్రామం - మన విశాఖ' కార్యక్రమంలో భాగంగా గురువారం ఎంపీపీ రెడ్డి వరలక్ష్మీనారాయణరావు, మండల అధికారులు రాంపురం గ్రామంలో పర్యటించారు. తొలుత పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ఉపాధి హామీ పథకంలో రైతులకు అందచేసిన మామిడి మొక్కలను పొలాల్లో నాటారు. గత 8 నెలలుగా ఏడుగురు లబ్ధిదారులు వేలిముద్రలు సక్రమంగా పడకపోవడంతో సరకులు అందడం లేదని, ఆ సమస్యను పరిష్కరించాలని రేషన్ డీలర్‌ను ఆదేశించారు. ఇంటింటి కుళాయి కనెక్షన్లను త్వరలోనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచి రెడ్డి నారాయణరావు, ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, ఎంఈవో సాంబశివరావు, ఈవోపీఆర్డీ షేక్ రఫీ, వ్యవసాయ అధికారిణి ఎం.లీలావతి తదితరులు పాల్గొన్నారు.



రాంపురంలో మొక్కలు నాటుతున్న దృశ్యం

# CLASSIFIEDS

## REAL ESTATE

### FLAT FOR SALE

Flat for sale 3 BHK 1800 Sft Apartment Flats in Yendada E/W 0.8 of KMs from Highway 61.3 Lakhs. Call 9121411737.

### PLOT FOR SALE

**ఆనందపురం హైవేకి** 1/2 KMలో ఇండివిడ్యువల్ హౌస్ మరియు గేటెడ్ కమ్యూనిటీ ఉడా Approved ప్లాట్స్ బ్యాంక్ లోన్ సౌకర్యం. Ph: 9640300089.

**పరవాడ వద్ద** అచ్యుతాపురం జం॥ వద్ద, దువ్వాడ రైల్వేస్టేషన్ దగ్గరలో తగరపువలస వద్ద ఉడా ప్లాట్స్ కలవు. స్పాట్ రిజి॥ రెడీ to Const. ✆ 8374162983, 7995585300.

## TO-LET

**అనకాపల్లి మెయిన్‌రోడ్‌లో** గ్రౌండ్‌ఫ్లోర్ 3000 అడుగులు మొదటి ఫ్లోర్ 3000 అడుగులు రెండవ ఫ్లోర్ 3000 అడుగులు ఈ 3 ఫ్లోర్లు మొత్తంగాగాని విడిగాగాని అద్దెకి ఇవ్వబడును. Ph: 9848186835, 9848160667, 9885385995.

### COMMERCIAL

**శ్రీకాకుళం చిన్నబజార్** రోడ్డులో కళానికేతన్ పక్కన G+1, 1000 Sft గల కమర్షియల్ బిల్డింగ్ ఆఫీస్/ షోరూమ్స్/ షాప్స్‌కు అనువైనది అద్దెకు/ లీజుకు ఇవ్వబడును. ✆ 9642518569, 8328088043.

## BUSINESS SERVICES

### BUSINESS OFFER

**Jubilee Inst.** of Fashion Design Offering: District wise Franchisee. Start u r own Institute. Low Invest. Ph: 8897375861.

**థర్మాకోల్ & పేపర్** ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, వైజాగ్, ✆ 77940 62711.

**తక్కువ పెట్టుబడితో** ఇంట్లో ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) చేయండి. తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్, సాయి విగ్నేష్ ఏజెన్సీస్. ✆ 90302 68788, (నో ఛార్జెస్).

**సత్యదేవ - ప్లాస్టిక్** వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. నెలకు 20 వేలు పైగా ఆ॥, ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. ✆ 77995 01966.

**హోమ్‌బేస్డ్ బిజినెస్** గృహిణి విద్యార్థులు మరియు రిటైర్డు పర్సన్స్, బీదవారికి మంచి అవకాశం. సంప్రదించండి విశాఖపట్నం. ✆ 7287998105, 8328412106.

**తక్కువ పెట్టుబడితో** ఇంట్లోనే పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 77310 89570, (నో ఛార్జెస్).

**తక్కువ పెట్టుబడితో** ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్‌మేడ్ హైడ్రాలిక్ మిషన్స్ కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. శ్రీ లలిత కుటీర పరిశ్రమ, అనకాపల్లి, ✆ 99853 82950, 99517 03469, (నో ఛార్జెస్).

**ఆర్గానిక్ కంపెనీ** కొరకు మండలం/ తాలూకా స్థాయిలో Stock పాయింట్ కావలెను. Rent + జీతం + కమీషన్ (4000/- + 12,000 + 5%) కలదు. పెట్టుబడి 3 లక్షలు. ✆ 97058 99295.

### FOR SALE

**Institute Highly** reputed & Running Successfully for 20+ yrs. A/C Class rooms, Com. lab, with all infra-structure Old Gajuwaka ✆ 8015816044, 9886433122.

## EDUCATION

**పారా మెడికల్** డైరెక్ట్ అడ్మిషన్లు 3 yrs. B.Sc. (MLT), GNM, *2 yrs. MLT MPHW Ophthalmictech, Qlf: Inter/ 10th KGHలో ప్రాక్టికల్స్ SC/ST/BCలకు స్కాలర్‌షిప్ AP Govt. నర్సింగ్ కౌన్సిల్ ఇంటర్ బోర్డు Rec. ✆ 0891-2535337, 9000049949.

**ఆంధ్రాలోనే డాక్టర్** (B.A.M.S.) చదివేందుకు సీటు గ్యారంటీ Guideline in Management అతి తక్కువ ఖర్చుతో ఫోన్: ✆ 9247898264.

### HOME TUTIONS

**"ACHIEVERS" HOME** Tuitions (Exp 15 Yrs) 1st-10th, Inter, +1, +2, EAMCET, NEET, IIT, Engg., * Exp Fac* * Weekly Tests* (Spl. Care for "Average" Students) Ph : 9581919451.

**GNR Home** Tuitions / Institute IIT / BITSAT / NEET, LKG - XII, New batches start cmng 1st & 2nd Year & NEET Longterm, A/C Classes 9989399329, 9441716866.

## HEALTH CARE

**సెక్స్ సమస్యా?** సెక్స్‌పవర్ పెంచుకొనుటకు, సెక్స్, మానసిక - జీవిత సమస్యలకు అద్భుత పరిష్కారం. త్రాగే వ్యక్తికి తెలియకుండా మందు (ఆల్కహాల్, డ్రగ్స్) మాన్పించబడును. Mind Power. జగదాంబ జం॥, లేపాక్షి ప్రక్కన. ✆ 8885555513.



### PHYSIOTHERAPY

**పక్షవాతం, పార్కిన్** సన్స్, Knee Replacement, Neck & Back Pain, L4, L5 Disc problem, Joint Pains మీ ఇంటివద్దకే అడ్వాన్స్‌డ్ ఫిజియోథెరపీ ట్రీట్‌మెంట్ చేయబడును. లలిత ఫిజియోథెరపీ, బీచ్‌రోడ్, VSP. Ph: 9246622299.

### WEIGHT LOSS CENTERS

**వెయిట్‌లాస్‌లో భాస్కరశర్మగారికే** సాధ్యమవుతున్న రిజల్ట్స్. 3 నెలల్లో 30 Kgs తగ్గిన వారు కూడా ఉన్నారు. నీరసం లేకుండా ఫిట్‌నెస్ & మోడల్ షేప్‌తో. 3 డేస్ ఆఫర్ 50% డిస్కౌంట్. Ph: 9666684295.

## HOME NEEDS

### PEST CONTROL

**Hari Pestcontrol:** White Ants, Cockroaches, Rats, Lizards, Spider for Old & New Buildgs, Aptmt Services ✆ 9000253382, 9010001239.

**No Smell,** No Polution Genuine & Safe. Govt. Licenced Spl. in Termite & Cockroach Coastal Pest Control. Ph: 0891-6532121, 8121219307.

**Pest Masters** India (Bayer Network Partner & ISI Certified) Call: 9866544868 for Pest Control Services (Termite, Cockroach etc.).

## PEOPLE CARE

### OLD AGE HOME

**మదర్ & ఫాదర్** ఓల్డేజ్‌హోం & హోంనర్సింగ్ సర్వీసెస్ గురుద్వార జంక్షన్ వద్దవున్న మా ఓల్డేజ్‌హోంలో డాక్టర్ల పర్యవేక్షణలో వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు ఆశ్రమసేవలు & మీ ఇంటివద్దకే నర్సింగ్ సేవలు. ✆ 7794948777.

**మన గాజువాకలో** సిటీ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీసెస్. మా హోంనందు వృద్ధులకు, బెడ్‌పేషంట్స్‌కు, కోమాలో ఉన్న వారికి, అంతిమ స్థితిలో ఉన్నవారికి మంచి వాతావరణంలో రుచికరమైన భోజనం, 24 గం॥ డా॥ నర్సింగ్, ఆయా సేవలు అందించబడును. 7000/- మొదలు. ✆ 9100817761/ 62

**రామకృష్ణ ఓల్డేజ్** హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులకు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవంగల ఆయాలు/ అటెండర్లను మీ ఇంటికి పంపగలం. ✆ 9553731122/ 9640751122.

## REAL ESTATE

### FLAT FOR SALE

**3 BHK** Flat 1463 Sft. South Facing at Plot No.67, Doctors Colony, Seethammadhara. Ready to Occupy. Ph: 9866611179, 9640755318.

**3 BHK** Superdeluxe Flats Under Construction Beside Cricket Stadium Walkble from Highway P.M.Palem. ✆ 9440459293.

**1350 Sft** 3 BH E/W facing 1650 Sft 3 BHK South facing. Ready to occupy Flats at Yendada. Ph: 7893126804.

**A.P. నూతన** రాజధాని అమరావతిని ఆనుకొని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు అతి తక్కువ ధరకే కలవు. రూ. 16,00,000/- మాత్రమే. ✆ 0863 2261313, 94904 51313.

### HOUSE FOR SALE

**అనకాపల్లి ఆనందినిహోమ్స్‌లో** ఉడా అప్రూవ్డ్ లేఅవుట్‌నందు విల్లాస్ ఫర్ సేల్. 26 లక్షలు నుండి. Cont: 9502839924, 9848039898.

**70 గ॥లో** 3 ఫ్లోర్స్ గల ఇండివిడ్యువల్ హౌస్ దాని ఆనుకొని 50 గ॥ ఖాళీస్థలం అమ్మకమునకు కలదు. కంచరపాలెం. VSKP 7702089701, 9494193696.

### PLOT FOR SALE

**Etcherla, Kesava** Reddy School Backside, Very Nr. to NH-5 New Venture Vuda approved plots for Sale. 75% Bank Loans ✆ 9492114229, 9866072663.

**Commercial Space** available with VUDA LP No. 81/2007 Attached to well Developed Gated Residential Layout Facing 6 Lanes NH-5 on Pendurthi to Sabbavaram Road. ✆ 7331167845.

**VUDA Plots** @ ఆనందపురం Nr. to హైవే దువ్వాడ Near రైల్వేస్టేషన్, బ్యాంక్ లోన్స్ కలవు. ఇండివిడ్యువల్ హౌసెస్ / విల్లా ప్లాట్స్. 7997210999, 7013748872.

**100% Bank** Loan 15 Years Instalments avl Ready for Construction, VUDA Plots, Gated Community @ Acththapuram Jn., 200 Feet Main Road, LP No. 7/2015 & Simhachalam to Sontyam Jn., 360 Feet Road Facing L.P. No. 61/2016 & 18/2017 Kavuri Hill Developers & Mega Sree Construction Ltd., Director. ✆ 7995881655.

**100% Bank** Loan 15 Years Instalment Avl Ready to move in Houses Construction at VUDA Layout spot Reg. L.P. No. 81/2007 Gated Community Plots at 6 Lines Road, NH-5 Facing Pendurthy in Terracon Royal-1 Layout 140, 267, 507 Sq.Yds. Venugopal. Ph: 7995106813.

**23 Lac** Indp. Houses Villas & Open plots with LP 102/16 Gtd. comm layout @ R. Tallavalasa Nr. Anandapuram 9000015167, 7995554239.

**Vuda Approved** with Gated Community Plots at Sabbavaram Opp. Law University & Tagarapuvalasa, Opp. Oakridge School ✆ 9505893333.

**267 SqYds** S/F Plot for sale. Sai Ram Meadows Gated Community @ Denkada Main Road, VZM. ✆ 7993863745, 7997633456.

**Vuda Approved** @ 1.5 KM Rajula Tallavalasa NH-5, & 1 KM Polipalli NH5 Spot Registration. Fully developed. ✆ 9133695599.

**Vuda Plots** for Sale @ Nidigattu(V), Dorathota to INS Kalinga Rd, Bangarajupet (Nr. Polipalli) Spot Registration. ✆ 9059966451.

**విజయవాడ, బెంజిసర్కిల్‌కి** కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సంప్ర: 95051 83218.

**శ్రావణమాసం శుభఆరంభము** మీ పెట్టుబడికి సరైన ప్రదేశం కొత్తవలస పతంజలి వారి నూతన ప్రాంగణం దగ్గర ఉడా అప్రూవుడ్ ప్లాట్స్ ✆ 7207145999.

**ప్రశాంతమైన వాతావరణంలో** ఇల్లు కట్టుకొనుటకు & భావితరాల వారికి బహుమానముగా ఉడా అప్రూవుడ్ ప్లాట్స్ కొత్తవలస దగ్గరలో తక్కువ పెట్టుబడితో ✆ 9393717131.

**సిరివెంకటేశ్వరవారి VUDA** ప్లాట్లు @ ఆనందపురం, భీమిలి, తగరపువలస, భోగాపురం, దాకమర్రి, అచ్యుతాపురం స్పాట్ రిజి॥ ✆ 9246667272, 9246267272.

**గుంటూరు విజయవాడ** మధ్య మంగళగిరి సమీపంలో గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, ప్లాట్లు, S.R.M. యూనివర్శిటీ 4km HCL IT Park 6 km , AP CRDA, RERA నిబంధనలతో. ✆ 99661 49858

**కొత్తవలస రైల్వేస్టేషన్‌కి** అత్యంత సమీపంలో ఇల్లు కట్టుటకు వీలుగా ఉడాప్లాట్లు 5,20,000/- మాత్రమే స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్స్ సంప్ర॥ ✆ 7036322810.

**VUDA Plots** @ ఆనందపురం, తగరపువలస "Y" జం॥, హైవే దగ్గరలో & అచ్చుతాపురం, దువ్వాడ 70% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 9394293035, 8520959916.

**దువ్వాడ రైల్వేస్టేషన్** నుండి సబ్బవరం వెళ్లే 100 అ॥ రోడ్డుని ఆనుకొని గొల్లలపాలెం వద్ద గేటెడ్ కమ్యూనిటి లేఅవుట్‌లో VUDA ప్లాట్స్ కలవు. 9154146234, 8498813456.

**అందరికీ అందుబాటులో** "భూ"యోగం. అలుపెరగని ప్రగతి ప్రయాణంలో 46 వెంచర్లు పూర్తిచేసుకున్న సంస్థ VUDA & DTCP అప్రూవ్ ప్లాట్లపై 50 పైసలు వడ్డీకే 100% ఋణ సదుపాయం. ✆ 9347268543.

**విశాఖ చుట్టుప్రక్కల** ఇండ్ల స్థలాలను కొనండి. ముందు తరాలకు మార్గం చూపండి. మీ భవిష్యత్‌కి స్థిరనిధి ఏర్పరుచుకొనండి. ✆ 9963590723, 9010563978.

**VZM బైపాస్‌రోడ్డుకు** 1 KM చేరువలో విలేజ్‌ను ఆనుకుని చ॥గ॥ కేవలం 2,500/- మాత్రమే రోడ్లు, డ్రైనేజ్, ఫెన్సింగ్, కరెంటు సదుపాయాలతో సంప్ర: ✆ 8008436129.

**వసుంధర ఎస్టేట్** VZM గొట్లాంలో ప్రపోజ్డ్ సెంచూరియన్ యూనివర్శిటీకి ఆనుకొని ఉన్న లేఅవుట్‌లో 100 గజాలు ఇంటిస్థలం 2.5Lకే EMI సదు॥ ✆ 9494518797.

**చందన్‌వ్యాలీ వైజాగ్‌లో** 100 ఎకరాల్లో 2 సం॥ చందనపు మొక్కలతో కాంపౌండ్‌వాల్, పవర్, సోలార్, రెస్టారెంట్, క్లబ్ హౌస్, గన్‌మెన్, హంటింగ్ డాగ్స్, సెక్యూరిటీ స్పాట్ రిజిస్ట్రేషన్‌తో గజం 2100/- అధిక ఆదాయం. Ph: 8500344065.

**సబ్బవరం మరియు** అనకాపల్లిలో అతి తక్కువ ధరలో ఇళ్ళ స్థలాలు కలవు. ✆ 8143172737.

**దువ్వాడ రైల్వేస్టేషన్‌కి** కొద్ది దూరంలో 100, 200గ॥లు బిట్లు కలవు. రేటు గ॥ 2500/- స్పాట్ రిజి॥ నో బ్రోకర్స్ ✆ 8978975398, 7981857251.

**తగరపువలస –** విజయనగరం NH-43 హైవే ఫేసింగ్, లెండి కాలేజ్ దగ్గరలో ఉడా లే-అవుట్ L.P. No: 18/2016 ఓపెన్ ప్లాట్లు అమ్మకం. చ॥గ॥ 8,900/- ✆ 7396535079, 7386035164.

**విశాఖ పరిధిలో** NADకి 25KMలో విలేజ్‌ని ఆనుకొని చ॥గ॥ కేవలం 1099/-కే DTCP ప్లాట్స్ చ॥గ॥ 1599/-కే, ఫామ్‌ల్యాండ్ ప్లాట్స్ చ॥గ॥ 999/-కే ✆ 9618885533.

**భూమాత వారి** అద్భుత డెవలప్‌మెంట్స్‌తో ఎయిర్‌పోర్టు దగ్గర భోగాపురం, సవరవల్లి & శొంఠ్యాం హైవే ఆనుకొని ఉడా గేటెడ్ కమ్యూనిటిలో ప్లాట్స్ లోన్స్‌తో కలవు. ✆ 8008109102.

**కొత్తవలసలో అతి** తక్కువ రేటుకే పంచాయతీ (ఓపెన్ ప్లాట్లు). కొత్తవలస రైల్వేస్టేషన్, బస్ స్టేషన్ మరియు విద్యా సంస్థలకు దగ్గరలో సంప్ర॥ ✆ 8500898014.

**అందరికీ అందుబాటు** ధరలలో ఇండ్ల స్థలాలు. కొత్తవలస రైల్వే స్టేషన్ దగ్గరలో ఎలక్ట్రిసిటీ, డ్రైనేజి, ప్లాంటేషన్ (ఎర్రచందనం & టేకు మొక్కలతో) ✆ 9676407689.

### WANTED

**200 to** 500 Sq.yd. Road 10 to 40 Ft. for Group house only - Development @ Vizag, Madhurawada Vizianagaram Cont: 9246624248.

## REPAIRS

**శ్రీసోనోవిజన్ ఎలక్ట్రానిక్స్** మీ ఇంటి వద్దనే TV, LCD, LED మైక్రోఒవెన్, వాషింగ్‌మిషన్ A/C, ఫ్రిజ్, 1 Yr వారంటీతో రిపేరు చేయబడును. ✆ 9640857599.

### TV REPAIR

**మీ కలర్** TV రిపేరా? అదే రోజు అన్ని కంపెనీల TV, LCD, LED, మైక్రోఒవెన్స్, వాషింగ్‌మిషన్స్, AC, ఫ్రిజ్స్ రిపేరు. 1 Yr సర్వీసు వారంటీ. DK ఎలక్ట్రానిక్స్. ✆ 9640625140.

**9989962939 TV రిపేరా?** 1 ఫోన్ కాల్‌తో మీ ఇంటి వద్దనే Ex-Enggచే TV, LED, LCD, A/C, ఫ్రిజ్స్, వాషింగ్‌మెషిన్స్ స్పాట్ రిపేరు. (25 సం॥లు సంస్థ) 5 Yrs వారంటీ. చార్జీ 49/-. SS ఎలక్ట్రానిక్స్.

## TO-LET

**Two-bed** Room Independent House With Bore Water East Point Colony China Waltair Ph: 7729988549.

### COMMERCIAL

**1000 SFt**, 1st Floor Commercial Space Office for Rent 60 Ft main Road Near Krishna College Maddilapalem, Vizag. Ph: 9440122678.

**Clinic & Medical** Shop for Rent with AC Cabin & Fully Furnished Ready to occupy at Asilmetta. ✆ 7993489389, 9052460409.

## JOBS

**Wanted Delivery** executives for Blue Dart, Gajuwaka Qul: 10+, Dri+ Licence, Sal: 10,000+ Inc+ Pet+ ESI+ PF ✆ 9160178348, 9676447833, 9391788118.

**Medical Coding** Medlines Provides Training with 100% Placement Guidance in just 45 days. ✆ 9866444667, 6646606. www.medlines.in

**Wanted Female** Telecallers for Idea Postpaid Sales Salary 6000 & Incentives Earn upto 13000/- ✆ 9000162577.

**Great Job** opportunity India most Trusted Bank based Company is looking for Retd/VRS/ Ex. Defence/ Business persons & Housewifes Age Limits 25-70 Yrs Earn 50K (PM) Foreign Trips Fixed Salary PF/ MB (ESI). ✆ 7032652615/ 9502086007.

**Wanted Sales** Executives for LAP & Mortgage Loans in Capital First (Ltd.) Sal 15K+ Incentives ✆ 7702742424, 8121994344.

**Wanted Experienced** Maths Teacher (Part / Full Time) for IX-X (EM) Sal. Neg'ble Mother School, Sabbavaram, VSP. Ph: 9341415285.

**Wanted Office** Staff Kumar's School Gopalapatnam. Contact Cell: 8121996061.

**Wanted Receptionists** Speaking Hindi, English & Telugu for our Reputed Hotels in Vizag experienced given priority ✆ 8885189666.

**Wanted 1)** Mechanical Engineers. Qlf: B.Tech 2M + 1F Diploma - 2M + 1F. 2) Accountant (F) 2 Yrs exp. must. Vignesh Roofing Systems Beside Pentecoastal Church, Karasa, NAD. Walk in: 13-08-17. 10 AM - 12 PM. www.vigneshroofingsystems.com

**Wanted Hardware** & Net working Technicians with 2 yrs. experience. CCTV Technician with 1 yr. experience. ✆ 9010098073.

**Business Rep.** good contacts with Corporate Co/Banks to Book accommodation for Service Apartments ✆ 9849304889.

**Wanted House** keeping Ladies, Front Office, Room Service Boys contact: Hotel Seacity, Isukathota Contact: 08916669666.

**Wanted Tele** Callers (F), Technicians, Delivery Boys. Vehicle Must. Salary+ Incentives. R&B, NH-5, Vizag. Ph: 7799593939.

**Wanted Sales** Executives & Front Office Executives for JIO Telecom. Ph: 9959888306.

**Grow సంస్థవారు** దివ్యాంగులకు జాబ్స్ స్కిల్స్ నందు శిక్షణ ఇచ్చి గౌరవ వేతనంతో కూడిన జాబ్స్ కల్పిస్తాం అని భరోసా ఇస్తున్నాం. Muralinagar, వైజాగ్ Ph: 9177758751.

**మీ జిల్లాలోని,** ప్రముఖ కంపెనీలకు సూపర్ వైజర్స్, ఇన్‌చార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 16000/- + O.T లు, భోజనం+రూమ్ ✆ 8142900853/ 8297786201

**Part/Full Time** Job works available for details Contact: 7995824166.

**Apollo Med** skills (ఆరిలోవ) ద్వారా ఇంటర్, డిగ్రీ చదివిన విద్యార్థులకు Dialysis Cardiac Care, OT కోర్సులకు శిక్షణ ఇచ్చి 100% ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది. ✆ 9030355699 / 9030355799.

**ఇంటివద్దనే ఉండి** ఇంటిపనిచేయుటకు ఆడపనిమనుషులు కావలెను. (పాస్‌పోర్ట్ కలిగినవారు) జీతం : 18K - 25K (ఫుడ్+వసతి) ✆ 9182341350, 7780677917.

**ప్రముఖ రియల్‌ఎస్టేట్** సంస్థలో మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన (M/F) కావలెను. జీతం/ కమీషన్, గృహిణులు మరియు రిటైర్డ్ ఉద్యోగులకు అవకాశం. Ph: 9912540004, 8096189189.

**నూతనంగా ప్రారంభించిన** లేడీస్ బ్యూటీపార్లర్‌లో పనిచేయుటకు అనుభవంగల లేడీ బ్యూటిషియన్స్ కావలెను. హెయిర్ కట్స్, స్కిన్, ఫేషియల్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. ✆ 9966513494.

**Better Skills** & Better Jobs: Tired of wasting your time and money to find the right Job? Join grow program and get assured jobs in reputed companies with in short time call 9948775553 or Rigister at www.grow.org.in

**ప్రముఖ రెస్టారెంట్‌లో** పనిచేయుటకు చెఫ్స్-4, తందూరి మాస్టర్స్-2, వెయిటర్స్-4, దోసె మాస్టర్స్-2, హోటల్ అనుభవం గలవారు కావలెను. ✆ 9966889379, 9063549133, 9393102982.

**ప్రముఖ సంస్థలో** "కస్టమర్ కేర్ ఆఫీసర్"గా పనిచేయుటకు 30 సం॥ పైబడిన స్త్రీ/ పు॥, డిగ్రీ కలిగిన వారు & రిటైర్డు/ VRS ఉద్యోగులు, హౌస్‌వైవ్స్ అర్హులు. ఫుల్/ పార్ట్ టైమ్. శిక్షణ ఇవ్వబడును. నో ఫీల్డ్‌వర్క్. ఆదాయం వారి వారి అర్హతలను బట్టి ఇంటర్వ్యూలో (ఈ రోజు & రేపు) నిర్ణయించబడును. ✆ 8019408238.

**ప్రముఖ సంస్థలో** పనిచేయుటకు 30సం॥ పైబడిన M/F, డిగ్రీ/ B.Tech/ Diploma & రిటైర్డ్/ VRS కావలెను. ✆ 9440511407, 7780199595.

**ప్రముఖ రియల్‌ఎస్టేట్** కంపెనీ Hyderabadలో మార్కెటింగ్ చేయుటకు M/F Manager & ఏజెంట్లు కావలెను. మంచిజీతం+ కమీషన్. ఉచిత వసతి కలదు. ✆ 9652603300, 9581380134.

**ప్రముఖ హోటల్** NAD జంక్షన్‌లో క్రొత్తగా రాబోచున్న హోటల్‌కు స్టాఫ్: వెయిటర్స్, హెల్పర్స్, కెప్టెన్స్, చెఫ్స్, క్యాషియర్, మేనేజర్, అక్కౌంటెంట్: 9666686066, 9866332923.

Continued on Page No 10

# వారి రూటే సెప'రేటు'!

(మొదటి పేజీ తరువాయి) మొదలైన దాడులు.. గురువారం తెల్లవారే వరకూ కొనసాగాయి. కీలక సూత్రధారి సంయుక్త సబ్‌రిజిస్ట్రార్-1 ఎం.వి.రత్నకుమార్ సహా అతని శిష్యుడు నారాయణరావు, మరో తొమ్మిది మంది దస్తావేజు లేఖరులను అనిశా అధికారులు గురువారం ఉదయమే తమ కార్యాలయానికి పిలిపించి విచారించారు. వారి వివరణలు నమోదు చేశారు. విచారణ జరుగుతున్నంతసేపూ లోపల ఏం జరుగుతుందోనని మిగిలినవారిలో ఉత్కంఠ. విచారణ సమయంలో జిల్లా రిజిస్ట్రార్ ఆనందరావు కూడా అనిశా కార్యాలయానికి వచ్చారు. ఈయనతో అనిశా డీఎస్పీ రామకృష్ణప్రసాద్ పలు అంశాలపై మాట్లాడి వివరాలు సేకరించారు.

## పాత్రధారులు ఎవరు..?

భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో బలవంతపు వసూళ్ల కింద వస్తున్న మొత్తంలో కింది నుంచి పైస్థాయి అధికారుల వరకు ఎవరికి ఎంత వెళ్తోందన్నదానిపై అనిశా అధికారులు ఆరా తీసినట్లు సమాచారం. దస్తావేజు లేఖర్లను ప్రశ్నించిన తర్వాత.. అధికారులనూ విచారించేందుకు సన్నద్ధమవుతున్నారు. అనిశా కార్యాలయం బయట జిల్లా రిజిస్ట్రార్ ఆనందరావుతో సబ్‌రిజిస్ట్రార్ రత్నకుమార్ పావుగంటసేపు మంతనాలు జరపడం చర్చనీయాంశమయ్యింది. అనంతరం ఆనందరావు కారులో వెళ్లిపోగా రత్నకుమార్ అనిశా కార్యాలయంలోకి వెళ్లిపోయారు. బుధవారం రిజిస్ట్రేషన్లకు వచ్చిన వారితోపాటు.. దాడుల సమయంలో ఉన్న లేఖర్లు, అధికారులను విచారించాక తదుపరి చర్యలకు సన్నద్ధమవుతామని అనిశా అధికారులు చెబుతున్నారు.

**లోతుగా..:** అనిశా అధికారులు దాడులు చేసినపుడు రిజిస్ట్రేషన్‌కు వచ్చిన దస్త్రాల ఆధారంగా తీస్తే పలు ఆసక్తికర అంశాలు వెలుగులోకొచ్చాయి. ఓ వ్యక్తి డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ కోసం 5 శాతం కమిషన్ మొత్తం రూ. 19 వేలను తీసుకొచ్చిన విషయాన్ని అనిశా అధికారులు గుర్తించారు. మరో వ్యక్తి దగ్గర రిజిస్ట్రేషన్ కోసం తొలుత రూ. 40 వేలు తీసుకుని.. రిజిస్ట్రేషన్ సమయంలో మరింత డిమాండ్ చేశారన్న విషయంపైనా లోతుగా ఆరా తీస్తున్నారు.

### అన్ని కోణాల్లో విచారణ



రిజిస్ట్రేషన్‌కు ఇంత అని సబ్ రిజిస్ట్రార్ డిమాండు చేయడం.. డాక్యుమెంటు రైటర్లు వసూలు చేసి పనులు చక్కబెడుతున్నారంటూ అందిన సమచారం మేరకు ఈ సోదాలు చేశాం. దస్తావేజు లేఖరులను విచారిస్తున్నాం. దొరికిన దస్త్రాలన్నిటినీ స్క్రూటినీ చేస్తున్నాం. డాక్యుమెంట్లు ఎవరు అమ్మారు..? ఎవరెవరు కొన్నారు..? రిజిస్ట్రేషన్‌లో ఎవరు ఎంత డిమాండు చేశారు..? ఎవరి పాత్ర ఎంత..? అన్నదానిపై విచారణ జరుపుతున్నాం. బాధితులతో కూడా మాట్లాడుతున్నాం. రిజిస్ట్రేషన్ ప్రక్రియల్లో లంచం అడిగిన వారిని ఒకటో సంఖ్యగా.. తీసుకున్నవారిని రెండో సంఖ్యగా.. తీసుకున్న నగదుని భద్రపరిచే వ్యక్తులను మూడో సంఖ్యగా పరిగణిస్తాం. రిజిస్ట్రేషన్ సమయంలో ఎవరికీ ఎలాంటి సొమ్మూ ఇవ్వాల్సిన అవసరం లేదు. ఎవరైనా అడిగితే అనిశాకు సమాచారం ఇవ్వండి.

– కె.రామకృష్ణప్రసాద్, డీఎస్పీ, అనిశా

# తెల్లారినా చల్లారలేదు

ఉదయం 5.30 గంటల వరకూ కొనసాగిన సోదాలు



ఉదయం 10.50 గంటల సమయంలో తలుపులు మూసి ఉన్న జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

సూపర్‌బజార్ వద్ద ఉన్న సంయుక్త సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బుధవారం మొదలైన అవినీతి నిరోధక శాఖ తనిఖీలు గురువారం ఉదయం వరకూ కొనసాగాయి. కీలక సమాచారం అందడంతో బుధవారం అర్ధరాత్రి ఒంటిగంట దాటాక కూడా అనిశా అధికారులు రిజిస్ట్రేషన్ కార్యాలయంలోని ఖాతా పుస్తకాలను, రశీదులను తనిఖీ చేశారు. సిబ్బంది స్టాంప్‌లు, బాండ్ పేపర్లు విక్రయించే కౌంటర్‌లను సైతం పరిశీలించారు. తనిఖీలన్నీ ముగిసేసరికి గురువారం ఉదయం 5.30 గంటలయ్యింది. రిజిస్ట్రేషన్ కార్యకలాపాలకు ఆటంకం ఎదురవుతుందని గ్రహించిన అనిశా అధికారులు తాము స్వాధీనం చేసుకున్న ధ్రువపత్రాలు, ఇతర ఆధారాలను తీసుకుని సీతమ్మధారలో గల అనిశా కార్యాలయానికి వెళ్లిపోయారు.

### కంటిమీద కునుకు లేకుండా....

సోదాల సమయంలో దస్తావేజు లేఖరులు, వారి సహాయకులు, జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌లు ఎంవీ రత్నకుమార్, బసవేశ్వరరావులను అనిశా అధికారులు బుధవారం రాత్రంతా కార్యాలయంలోనే ఉంచేశారు. వారికి భోజనాలను కూడా అక్కడే ఏర్పాటు చేశారు. రాత్రంతా ప్రతీ విభాగాన్ని క్షుణ్నంగా పరిశీలించారు. దీంతో దస్తావేజు లేఖరులు, వారి సహాయకులు, సబ్ రిజిస్ట్రార్‌లకు కంటిమీద కునుకు లేదు. విశ్రాంతి తీసుకోవడానికి అనిశా అధికారులు అవకాశమిచ్చినా వారు మెలకువగానే ఉండిపోయారు. గురువారం ఉదయం 6 గంటల సమయంలో కార్యాలయానికి తాళాలను వేసిన సిబ్బంది నిద్ర కరవైన కళ్లతో ఇళ్లకు చేరుకున్నారు.

### ఉదయం 11 గంటలకు తెరచి...

సిబ్బంది రాత్రంతా కార్యాలయంలోనే ఉండిపోవటంతో గురువారం ఆలస్యంగా విధులకు వచ్చారు. ఉదయం 10.50 గంటలైనా కార్యాలయాన్ని తెరవకపోడంతో ఓ దస్తావేజు లేఖరి సహాయకుడు వెళ్లి అక్కడి సిబ్బందికి సాయం చేసి షట్టర్‌ను తెరిచారు. అధికారులు ఆలస్యంగా రావడంతో రిజిస్ట్రేషన్ల కోసం వచ్చినవారు అంతసేపూ నిరీక్షించారు. బుధవారం జరిగిన లావాదేవీల్లో చురుకుగా వ్యవహరించిన ఏడుగురు దస్తావేజు లేఖర్లు అనిశా కార్యాలయానికి 10.30 గంటల సమయంలో చేరుకోవాలని అధికారులు ఆదేశించారు. రాత్రంతా నిద్రలేకపోవడంతో వారు ఉదయం 11.30 నుంచి 12 గంటల సమయంలో వెళ్లారు.





# అందరూ బాధ్యులే!

✦ సూపర్‌బజార్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సోదాలపై అనిశా నివేదిక

✦ ఎప్పటికప్పుడు అక్రమాలు వెలుగు చూస్తున్నా మారని వైనం

నగరంలో అత్యధిక ఆదాయం సమకూర్చేదిగా పేరొందిన సూపర్‌బజార్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి మరకలు ఎప్పటికప్పుడు బయటపడుతున్నా అక్కడ పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. ఇదే కార్యాలయంలో ఏడాది క్రితం ఒకసారి అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనధికారికంగా పెద్దఎత్తున వసూలు చేసిన నగదును అప్పట్లో అనిశా అధికారులు స్వాధీనం చేసుకుని కొంతమంది సిబ్బందిపై శాఖా పరమైన చర్యలకు సిఫార్సులు చేశారు. కొన్ని నెలలకే మామూళ్లు తీసుకుంటూ జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ పోతురాజు పట్టుబడ్డారు. మళ్లీ బుధవారం అనిశా అధికారులు దాడులు చేశారు. ఈసారి దాడుల్లో అనధికారిక వసూళ్లకు సంబంధించిన రూ. 2.21 లక్షల మేర నగదు పట్టుబడింది. తన ఆస్తి రిజిస్ట్రేషన్ కోసం రిజిస్ట్రేషన్ అధికారులు రూ. 80 వేలు డిమాండ్ చేశారని, నగదును లేఖరి ద్వారా పంపాలని చెప్పారని అనిశాకు ఒక వ్యక్తి ఫిర్యాదు చేసిన నేపథ్యంలోనే బుధవారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు.

## ఒక్క రోజులో రూ. 2.21 లక్షలా?

అనిశా సోదాల్లో కీలక సమాచారం లభించినట్లు తెలిసింది. అనధికారిక వ్యక్తుల వద్ద పట్టుబడ్డ రూ. 2.21 లక్షలు ముడుపుల ద్వారా లభించినదేనని అనిశా వర్గాలు గుర్తించాయి. ఒక్క రోజులో ముడుపుల వసూళ్లు అంత భారీ స్థాయిలో ఉన్నాయా అని అనిశా అధికారులే ఆశ్చర్యపోతున్నారు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ ఇక్కడ ముడుపుల వ్యవహారానికి కార్యాలయంలో పనిచేస్తోన్న జాయింట్ సబ్‌రిజిస్ట్రార్లు, ఇతర సిబ్బంది యావత్తూ బాధ్యులేనని అనిశా వర్గాలు పేర్కొన్నట్లు సమాచారం. ఈ మేరకు ప్రాథమిక నివేదిక రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు వెళ్లింది. సోదాల సమయంలో జిల్లా రిజిస్ట్రార్ కె.ఆనందరావును అనిశా అధికారులు పిలిపించి పరిస్థితిని వివరించారు. తాజా దాడులు రిజిస్ట్రేషన్ శాఖవర్గాల్లో గుబులు రేపుతోంది.

**డీఐజీ సమీక్ష:** తాజా ఘటన నేపథ్యంలో రిజిస్ట్రేషన్ శాఖ విశాఖ జిల్లా డీఐజీ సరోజ గురువారం ఉదయం తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. జిల్లా రిజిస్ట్రార్ ఆనందరావుతో పాటు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులను పిలిచారు. తనకు అందిన నివేదిక ఆధారంగా స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ కార్యాలయానికి నివేదిక పంపుతానన్నారు. దాని ఆధారంగా తదుపరి చర్యలను తీసుకుంటానని డీఐజీ చెప్పారు. తాజా ఘటన నేపథ్యంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం గురువారం వెలవెలబోయింది. పెద్దగా రిజిస్ట్రేషన్లు జరగలేదు.

### ఇక్కడ పోస్టుకు అత్యధిక డిమాండ్

విశాఖ నగరంలో 8 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. మిగతా ఏడింటికంటే సూపర్‌బజార్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి ఎక్కువ. ఏటా ఈ కార్యాలయం ద్వారా ప్రభుత్వానికి రూ. 150 కోట్ల వరకూ ఆదాయం వస్తోంది. రిజిస్ట్రేషన్ సమయంలో ప్రభుత్వానికి 1 శాతం పన్నుగా చెల్లిస్తారు. అంతే మొత్తంలో తమకు కూడా ముట్టచెప్పాలని సిబ్బంది డిమాండ్ చేస్తుంటారు. వసూళ్ల పర్వం యావత్తూ దస్తావేజు లేఖర్ల ద్వారానే సాగుతుంటుంది. ఈ కార్యాలయంలో పోస్టింగ్ కోసం అధికారులు ఉన్నత స్థాయిలో పైరవీలు చేస్తుంటారు. గతంలో పోస్టు కోసం ఒక సబ్‌రిజిస్ట్రార్ రూ. 25 లక్షల వరకూ ఖర్చు చేయడానికి సిద్ధపడ్డట్టు వార్తలొచ్చాయి.



# 'కడుపు మంట'పై వేటు పడింది

✦ రైల్వేస్టేషన్‌లో జన్ ఆహార్ లీజు రద్దు ✦ నోటీసులు అంటించిన ఉన్నతాధికారులు

✦ వాట్సాప్ వీడియోతో పాటు 'ఈనాడు' కథనాలకు స్పందన

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: ప్రయాణికుడి ఆకలి తీర్చాల్సిన విధిని పక్కన పెట్టేసి, వ్యాపార ధోరణిని అణువణువునా ఒంటబట్టించుకుని దోపిడీకి పాల్పడుతున్న భోజనశాలలకు కళ్లెం పడింది. రైల్వే స్టేషన్లలో విక్రయిస్తున్న ఆహార పదార్థాల తీరుపై కాగ్ మండిపడింది. విశాఖ రైల్వే స్టేషన్‌లో ఆహార పదార్థాల నాణ్యతపై 'కడుపు మంట' శీర్షికతో 'ఈనాడు' ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. దీంతో మల్లగుల్లాలు పడిన అధికారులకు ఏమి చేయాలో తోచని పరిస్థితి ఎదురైంది. దీని నుంచి ఎలా బయట పడాలా? అని ఆలోచన చేసేలోపే.. స్టేషన్‌లో ఒక ప్లాట్‌ఫాంపై నేలపాలైన ఆహార పదార్థాలను తిరిగి అదే ప్యాకెట్లలో సర్దుతున్న ఓ భోజనశాల సిబ్బందిని ఒక ప్రయాణికుడికి సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశాడు. దీంతో ఉన్నతాధికారులు దిగివచ్చి, స్టేషన్‌లో జన్ ఆహార్(మహదేవ్ ఏజెన్సీ) లీజును రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. రైల్వే రక్షక దళ సెక్యూరిటీ అదనపు కమిషనర్ అమిత్‌దాస్ గురువారం రాత్రి విశాఖపట్నం రైల్వేస్టేషన్‌కు చేరుకొని జన్ ఆహార్ భోజనశాలను మూసివేయాల్సిందిగా నోటీసులు జారీచేశారు. స్టేషన్ డైరెక్టర్ దివాకర్ పండా ఆధ్వర్యంలో ఆ నోటీసులు అతికించారు. ఒకటో నెంబర్ ప్లాట్‌ఫాం ఉన్న జన్ ఆహార్ నాణ్యత, పరిశుభ్రత పాటించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు అనేక లోపాలను గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు. రాత్రి 12 గంటల తర్వాత మూసి వేసి ఖాళీ చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. ఇప్పటికే రైల్వే రక్షక దళంతో పాటు ఇతర శాఖల అధికారుల నుంచి దాదాపు 223 కేసులు జన్ ఆహార్‌పై ఉన్నట్లు సమాచారం.



నోటీసులు జారీ చేయడానికి వచ్చిన అధికారులు



ఏడాదైనా నిండని చిన్నారి తన తండ్రి ఫోన్‌ను తీసుకుని ఆడుతుంటే తెగ మెచ్చుకుంటారు. తన నునులేత మునివేళ్లతో యాప్‌లను తెరిచేసి.. తనకు నచ్చిన పాటలో.. వీడియోలో చూస్తుంటే 'అమ్మో మా అమ్మాయి ఎంతో స్మార్టో' పొగిడేస్తుంటారు. అదే చిన్నారి ఎదుగుతున్న కొద్దీ స్మార్ట్‌ఫోన్‌కు బానిసగా మారుతుంటే కుమిలిపోవడం ఆ తల్లిదండ్రుల వంతవుతోంది. విశాఖ నగరంలో గత పదేళ్లలో ఇలాంటి పరిస్థితి ప్రతీ ఇంటికీ పాకింది. నేటి తరంలో వస్తోన్న ఇలాంటి అవాంఛనీయ మార్పు అటు తల్లిదండ్రుల్నే కాదు.. నిపుణుల్ని కూడా ఆందోళనకు గురిచేస్తోంది.



ఈనాడు, విశాఖపట్నం

# చేతిలో స్మార్ట్... చదువులో లాస్ట్...

స్మార్ట్‌ఫోన్ మాయతో విద్యార్థుల్లో ఏకాగ్రత గల్లంతు

ఏడాదైనా నిండకుండానే అలవాటు చేసేస్తున్నారు

అప్రమత్తంగా ఉండాలంటున్న నిపుణులు

10 శాతం మందిలో ఈ తరహా వెనకంజ

వీటి వాడకంతో భాష కూడా పక్కదారి

విశాఖ నగరంలో కార్పొరేట్ విద్య ప్రభావం బాగా ఎక్కువే. అలాగే ప్రపంచ మార్పులకు అనుగుణంగా దూసుకుపోయే పిల్లలూ ఉన్నారు. స్మార్ట్‌ఫోన్ వాడకం ఇందుకు చక్కటి ఉదాహరణ. ఇది మంచా చెడా.. అంటే, "సాంకేతిక మంచిదే.. కానీ వాడే విధానంలోనే చాలా లోపాలు కనిపిస్తున్నాయి." అని నిపుణులు చెబుతున్నారు. ఈ విధానాలపై నగరంలోని మానసిక నిపుణులు ప్రత్యేక పరిశీలనలు కూడా చేశారు. ఇందులో ఆందోళన కలిగించే విషయాలు చాలానే బయటపడ్డాయి. విద్యార్థి భవిష్యత్తును ఈ లోపాలు దెబ్బతీసేలా పరిణమిస్తున్నాయని నిపుణుల అభిప్రాయం.



## మళ్లీ మళ్లీ చెప్పాల్సి వస్తోంది..

పసి వయసు నుంచే స్మార్ట్‌ఫోన్‌లు, ట్యాబ్‌ల వాడకం పాఠశాలల్లో కనిపిస్తోంది. పాఠాలను కూడా వాటిలోనే నిక్షిప్తం చేస్తున్నారు. పుస్తకంతో విద్యార్థికి ఉండే అనుబంధాన్ని తెంచేస్తున్నారు. దీంతో అవసరం ఉన్నా లేకున్నా అస్తమానం స్మార్ట్‌ఫోన్/ట్యాబ్‌లను తెరవాలనే ధ్యాసలోనే విద్యార్థులు ఉంటున్నారు. దీంతో చదువుమీద ఏకాగ్రత సన్నగిల్లిపోతోందని ఉపాధ్యాయుల చెబుతున్నారు. ఒక తరగతిలో కనీసం నాలుగు నుంచి ఆరుగురు విద్యార్థులపై ఈ ప్రభావం చాలా తీవ్రంగా ఉంటోందని చెబుతున్నారు. వీరు చదువుపై శ్రద్ధపెట్టకపోగా.. మిగతా వారిని కూడా తమ దారిలోకి లాగే పరిస్థితి కనిపిస్తోందని అంటున్నారు. దీనివల్ల ఒక తరగతిలో 10 నుంచి 15 మంది విద్యార్థుల తమ ఏకాగ్రతను కోల్పోతున్నట్లు అంచనాలున్నాయి. పిల్లల ఏకాగ్రతలో 60 శాతం కేవలం స్మార్ట్‌ఫోన్‌ల ప్రభావం వల్లే సడలుతోందని, ప్రత్యేకించి 6, ఆపై తరగతుల విద్యార్థుల్లో ఈ పరిస్థితి ప్రస్ఫుటంగా ఉందని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

## బానిసలను చేసే కానుకలు..

అమ్మాయిలు, అబ్బాయిల మధ్య ఆకర్షణలు, ప్రేమలు పదో తరగతిలోనే పుడుతున్నాయి. ఇంటర్‌లోనూ అవి కొనసాగుతున్నాయి. చివరికి అవి మానసిక రుగ్మతల వరకూ వెళ్తున్నాయి. ఇటీవలే నగరంలోని ఓ మనోవైజ్ఞానిక నిపుణుడి వద్దకు వచ్చిన ఒక కేసును చూస్తే..

ఓ అబ్బాయి తన తోటి విద్యార్థినితో ప్రేమలో పడ్డాడు. నిత్యం మాట్లాడుకోవడం కోసం రహస్యంగా ఓ స్మార్ట్‌ఫోన్ కొనిచ్చాడు. ఆ ఫోన్ నెంబర్లు కూడా ఎవరికీ తెలియకుండా జాగ్రత్తపడ్డారు. ఈ విషయం వారి తల్లిదండ్రులకు కూడా తెలియదు. కొన్నాళ్లకు వీరు స్మార్ట్‌ఫోన్‌కు పూర్తిగా బానిసలైపోయినట్లు తేలింది. వాట్సాప్‌లో చాటింగ్‌లు మితిమీరి ఉన్నట్టుగా తేలింది. చదువులో బాగా వెనకబడిపోవడం, ఇంట్లో తల్లిదండ్రులు చెప్పే విషయాలేవీ గుర్తు పెట్టుకోకపోవడం.. ఇలా చాలా కారణాల నేపథ్యంలో తల్లిదండ్రులు నిపుణుల్ని కలిశారు. పిల్లల్ని ప్రశ్నించడంతో ఈ విషయాలు బయటపడ్డాయి. ఈ తరహా కేసులు ఈ ఏడాది 6 వరకూ బయటపడ్డాయని చెబుతున్నారు.

## పాఠశాలలకూ తెచ్చేస్తున్నారు..



నగరంలోని ఉపాధ్యాయులు, నిపుణులు చెబుతున్నదాన్ని బట్టి పలు పాఠశాలల్లో విద్యార్థులు స్మార్ట్‌ఫోన్‌లను తరగతి గదులకు తెచ్చేస్తున్నారు. ఇందులో అమ్మాయిలు, అబ్బాయిలు అన్న తేడాల్లేవు. 9, 10వ తరగతి విద్యార్థుల్లో ఇది బాగా కనిపిస్తోంది. ఏ తరగతి గదికి వెళ్లినా 5-10శాతం విద్యార్థుల బ్యాగుల్లో ఫోన్లు ఉంటున్నాయి. కొన్ని పాఠశాలల్లో వీటిని నిరోధించే ప్రయత్నం చేసినా పూర్తిస్థాయిలో అమలు కావడంలేదు.

★ ఇంట్లో కూడా పిల్లల ప్రవర్తన విచిత్రంగానే ఉంటోందని నిపుణులు చెబుతున్నారు. స్మార్ట్‌ఫోన్‌ను దూరంగా పెట్టాలని తల్లిదండ్రులు హెచ్చరిస్తుంటే మితిమీరిన కోపాన్ని ప్రదర్శించడం కనిపిస్తోంది. తమ స్వేచ్ఛను ఇంట్లోవారు లాగేసుకుంటున్నట్టుగా భావించి నానా అల్లరి చేస్తున్నారు.

## వచ్చిందా.. మెసేజ్ వెళ్లిందా..



నిపుణుల అంచనాల ప్రకారం 9, 10, ఇంటర్, డిగ్రీ విద్యార్థుల్లో.. చాటింగ్ విపరీతంగా పెరిగిపోయింది. పంపిన మెసేజ్ డెలివరీ అయ్యిందా లేదా.. అలాగే తనకు ఏవైనా మెసేజ్‌లు వచ్చాయా అంటూ తరచూ స్మార్ట్ ఫోన్ చూసుకోవడం పరిపాటిగా మారుతోంది. ఇది తీవ్రమైతే పలు మానసిక సమస్యల తలెత్తే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.

## వీడియోగేమ్‌లపై విపరీతంగా..

స్మార్ట్‌ఫోన్లలో వీడియోగేమ్‌లు ఆడటమనేది ప్రాథమిక విద్యస్థాయి నుంచే బాగా ప్రభావం చూపుతోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గెలుపు, ఓటమి ఆడేవాడిదే కాబట్టి.. మునుపటికన్నా మరింత బాగా ఆడాలనే ఉత్సుకత పిల్లల్లో బాగా పెరుగుతోంది. వయసు పెరిగేకొద్దీ ఇది బాగా ఎక్కువవుతోంది. 2, 3 తరగతుల్లోనే ఈ తరహా అలవాట్లు కనిపిస్తున్నాయని అంటున్నారు. అయితే వీడియోగేమ్‌లు, కార్టూన్‌లో హింస కూడా బాగా పెరుగుతోందని, అలాంటివాటికే విద్యార్థులు ఆకర్షితులవుతున్నారని చెబుతున్నారు.



### పిల్లల్లో స్మార్ట్‌ఫోన్‌లు వాడకం వల్ల జరిగే అనర్థాలు

| | |
|---|---|
| 59% | తరగతి గదిలో తరచూ ఫోన్ వాడాలన్న విద్యార్థుల సంఖ్య |
| 38% | స్మార్ట్ ఫోన్ వాడకం వల్ల ఒత్తిడిలోకి వెళ్తున్న విద్యార్థులు |
| 44% | స్మార్ట్ ఫోన్ అతి వాడకం వల్ల కలిగే ప్రమాదాలు |
| 22% | స్మార్ట్‌ఫోన్ వాడుతున్న విద్యార్థుల్లో ఊబకాయ బాధితులు |
| 57% | నిద్ర సరిగా పట్టకపోవడం |

ఓ సంస్థ వెల్లడించిన పరిశోధన అంశాలివి)

## మాటలూ తడబడుతున్నాయి..

ప్రాథమికోన్నత పాఠశాల స్థాయి నుంచి స్మార్ట్‌ఫోన్‌లకు అలవాటుపడిన విద్యార్థుల్ని గమనిస్తే.. వారు ఒంటరిగా ఉండటానికి ఇష్టపడుతున్నారని నిపుణులు అంటున్నారు. స్మార్ట్‌ఫోన్‌లు కొనివ్వకపోతే తల్లిదండ్రులతో వారు గొడవలు పడిన సందర్భాలూ నగరంలో ఉన్నాయని అంటున్నారు. 'మా ఫ్రెండ్ వాళ్ల అమ్మానాన్న కొనిచ్చారు. మీరు కూడా కొనివ్వండి' అంటూ మారాం చేయడం.. ఎలాగోలా కొని తెచ్చుకోవడం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల ప్రభావం, అలాగే తరగతులు పెరిగే కొద్దీ మెసేజింగ్ యాప్‌లకు ఆకర్షితులవడం కనిపిస్తోంది. మెసేజ్‌ల్లో ఏ మాటలైతే పొట్టిపొట్టిగా పంపిస్తున్నారో.. నిజజీవితంలోనూ అలాగే చేయడం అలవాటుగా మారుతోందని అంటున్నారు నిపుణులు. దీనివల్ల వారి భాష కూడా పక్కదారి పడుతోందని చెబుతున్నారు. చదువులో, తమ పుస్తకాల్లో పొట్టి పదాలే రాసుకోవడం అలవాటుగా మార్చుకుంటున్నారని అంటున్నారు. ఈ పరిస్థితి వారి భవిష్యత్తుకే ప్రమాదమని హెచ్చరిస్తున్నారు. వారు మాట్లాడే, రాసే భాష కూడా తెలుగు, ఆంగ్లం కలిసి ఉంటోందని చెబుతున్నారు.

## తప్పు ఎక్కడ జరుగుతోంది?

తొలి తప్పు తల్లిదండ్రుల సమక్షంలోనే జరుగుతోందని అంటున్నారు నిపుణులు. ఇప్పుడు తల్లిదండ్రులిద్దరూ తమతమ కార్యకలాపాల్లో తలమునకలైపోయి ఉంటున్నారు. ఆ పనికి పిల్లలెక్కడ అడ్డొస్తారోననే భయంతో చేతిలో స్మార్ట్‌ఫోన్ పెట్టడమో, ఇంట్లో కంప్యూటర్ ముందు కూర్చోబెట్టి రైమ్స్ వినిపించడం, కార్టూన్‌లు చూపించడం లాంటివి చేస్తున్నారు. ఇదే అలవాటుగా చాలా ఇళ్లలో మారుతోంది. అన్నం తినమని మారాం చేసినా, ఎప్పుడైనా ఏడ్చినా ఇదే పనిచేస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు.

## పదినెలల నుంచే..

ఇళ్లలో 10 నెలల బిడ్డ నుంచే స్మార్ట్‌ఫోన్‌లను పట్టుకోవడం బాగా అలవాటు చేస్తున్నారని నిపుణులు తమ పరిశీలనలో తేలింది. అందులో యూట్యూబ్ పెట్టి రైమ్స్ వినిపించడం, వారు ఎగిరి గంతేస్తే తల్లిదండ్రులు ఆనందపడటం చేస్తున్నారు. ఆ తర్వాత అదే పిల్లలకు ఒక ధ్యాసగా మారుతోందని గమనించడంలేదని నిపుణులు విశ్లేషిస్తున్నారు. నగరంలో సుమారు 50 నుంచి 60 శాతం పిల్లలకు ఇలాగే స్మార్ట్‌ఫోన్‌లు అలవాటవుతున్నాయి. ఈ క్రమంలో పిల్లలు మొబైల్‌లో వైఫై ఎలా ఆన్‌చేసుకోవాలో, నెట్ ఎలా వాడాలో కూడా నేర్చేసుకుంటున్నట్లు వివరిస్తున్నారు.

### అలవాటును ఎలా మాన్పించాలి..

స్మార్ట్‌ఫోన్ వాడే సమయాన్ని నెమ్మదిగా కుదిస్తూ.. దాన్ని కనిష్ఠ స్థాయికి తీసుకొచ్చేలా ప్రణాళిక వేసుకోవాలి.

2ఏళ్ల లోపు పిల్లలకు అసలు స్మార్ట్‌ఫోనే అలవాటు చేయకూడదు.

పడకగదిలోకి స్మార్ట్‌ఫోన్ అనుమతించడాన్ని పూర్తిగా నిరాకరించాలి.

పిల్లల కోసం స్మార్ట్‌ఫోన్లు, ఇతర గాడ్జెట్‌లు కొనడం మానేయాలి.



శారీరక వ్యాయామాలకు పెద్దపీట వేసేలా దినచర్య ఉండాలి

### వెన్ను తట్టండి..

★★ ఇంటర్నెట్ పిల్లలు ఏమేం చూస్తున్నారో తల్లిదండ్రులు నిశితంగా పరిశీలించాలి. ఎక్కడ తప్పు జరిగినా దాని పర్యావసానాలు ఎలా ఉంటాయో అర్థమయ్యేలా చెప్పాలి.

★★ ఎక్కువ సమయాన్ని పిల్లలతో గడిపేలా తల్లిదండ్రులు ప్రణాళికలు వేసుకోవాలి.

★★ పిల్లల్లో సామాజిక కార్యక్రమాలపై ఆసక్తి ఉంటే కచ్చితంగా వారిని ప్రోత్సహించాల్సిన అవసరముంది. క్షేత్రస్థాయికి తీసుకెళ్లి ఆ కార్యక్రమాల్ని వారిచేతే చేయించాలి.

★★ బయట ఆడే ఆటల్ని ప్రోత్సహించాలి. వారికి ఇష్టమైన ఆటల్ని పరిచయం చేయాలి.

### తల్లిదండ్రులదే ప్రాథమిక బాధ్యత..



విద్యార్థి స్మార్ట్‌ఫోన్ వాడుతున్నాడంటే.. అది పాఠశాలలో వచ్చిన అలవాటు మాత్రం కాదు. చిన్న వయసులోనే పిల్లలకు స్మార్ట్‌ఫోన్లను కొనివ్వడం తల్లిదండ్రులు మానుకోవాలి. వీటిని బ్యాగుల్లో పెట్టి తీసుకొస్తున్నా.. కొన్ని పాఠశాలల్లో వాటిని తీసేసుకుని.. తర్వాత తల్లిదండ్రులకు అప్పగిస్తున్నారు. నిబంధనలు కఠినతరం చేస్తున్నారు. అన్ని పాఠశాలల్లోనూ ఇది అమలుకావాలి.

– ఎం.వి.రావు, జిల్లా అధ్యక్షులు, ఏపీ ప్రైవేటు అన్‌ఎయిడెడ్ విద్యాసంస్థల సంఘం

### అవగాహన కోసం తరగతులుండాలి..



పాఠశాలల్లో ప్రాజెక్ట్ వర్క్‌లు చేయిస్తున్నారు. వీటినెలా చేయాలనేది ప్రాక్టికల్‌గా ఉపాధ్యాయులే నేర్పాలి. అలా కాకుండా మీరే నెట్‌లో వెదుక్కోండని వదిలేస్తున్నారు. ఇది చాలా తప్పు. పాఠశాలల్లో మొబైల్ వాడకం ఎంతవరకు ఉండాలి.. వాటివల్ల అనర్థాలు, మంచి విషయాలేంటనే దానిపై అవగాహన పెంచే తరగతులూ ఉండాలి. పిల్లలకు చదువంటే పుస్తకాలే కానీ స్మార్ట్‌ఫోన్‌లు, ట్యాబ్‌లు కాదని గుర్తించాలి. **- డాక్టర్ ఎస్.రాధారాణి, మానసిక వైద్య నిపుణురాలు**

### వయసు పెరిగేకొద్దీ ఆసక్తులు మారుతున్నాయిలా..

| వయసు | ఆసక్తులు |
|---|---|
| 10 నెలలు- 2ఏళ్లు | స్మార్ట్‌ఫోన్ అంటే ఏమిటో తెలియకపోయినా.. అదేదో ఆటవస్తువుగా పరిగణిస్తున్నారు |
| 2-3ఏళ్లు | ప్రత్యేకించి టచ్‌స్క్రీన్‌ను స్పృశించడం బాగా నేర్చుకుంటున్నారు. తమకేది కావాలో ఆ యాప్ దగ్గరికెళ్లడం. రైమ్స్ వినడం, కార్టూన్ చూడటం వంటివి చేస్తున్నారు. |
| 4-10 ఏళ్లు | వీడియోగేమ్‌లపై ఎక్కువ ఆసక్తి చూపడం. ఆటలో విపరీతమైన ధ్యాస పెంచుకోవడం. |
| 10-14 ఏళ్లు | స్మార్ట్‌ఫోన్ ద్వారా తమకేం కావాలో సెర్చ్ చేసుకోవడం, ఇంటర్నెట్ బ్రౌజింగ్.. తదితరాలు. |
| 15-20 ఏళ్లు | వాట్సాప్, ఫేస్‌బుక్, ఎక్కువగా మెసేజింగ్ యాప్‌ల మీద దృష్టి. |



న్యూస్‌టుడే, ఏయూ ప్రాంగణం



యుద్ధ విమానం వెనుక భాగాన్ని అమర్చేందుకు ప్రయత్నిస్తూ...

# విజ్ఞానపు రెక్క... విచ్చుకునేలా



విమాన భాగాలను మోసుకెళ్తున్న సిబ్బంది

టీయూ 142 యుద్ధ విమాన పనులు బీచ్‌రోడ్‌లో శరవేగంగా సాగుతున్నాయి. విమానాశ్రయం నుంచి విమానానికి సంబంధించిన మొత్తం సామగ్రిని మ్యూజియం ఏర్పాటు చేయనున్న ప్రాంతానికి ఇప్పటికే తరలించారు. అమరిక పనులు చేపట్టారు. దాదాపు సగం వరకు అమరిక పనులు పూర్తయ్యాయి. విమాన ప్రధాన భాగంతోపాటు రెక్కలు, చక్రాలు, ఇతర విడిభాగాలు, ఇంజిన్లు ఇలా చాలా విభాగాలను ఇప్పటికే అమర్చారు.





ప్రొఫెల్లర్‌ను ట్రాలీపై తరలిస్తూ...

# రాజీపడొద్దు...

# రాటు దేలుస్తాం

న్యూస్‌టుడే, ఎంవీపీకాలనీ

డిగ్రీ చదువుతో సమాంతరంగా నైపుణ్య శిక్షణ

జిల్లాలో 33 కళాశాలలు ఎంపిక

ఏటా వేల మంది విద్యార్థులు డిగ్రీ పట్టాలు పట్టుకొని బయటకు వస్తున్నారు. కాని వారిలో ఉద్యోగాలు పొందే వారు మాత్రం ఏ కొద్దిమందో ఉంటున్నారు. ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులైన వారు సైతం కొలువుల వద్దకొచ్చేసరికి డీలాపడిపోతున్నారు. చిన్న ఉద్యోగాలతో రాజీపడిపోతున్నారు.

చదువొక్కటే ఉద్యోగాలకు అర్హత కాదు.. నైపుణ్యంతో కూడిన విద్యను సంస్థలు కోరుకుంటున్నాయి. నేడు డిగ్రీలు పట్టుకొని బయటకు వస్తున్న వారు చాలామందిలో ఇది కొరవడంతోనే ఉద్యోగాలు పొందలేకపోతున్నారు. చిన్న చిన్న ఉద్యోగాలతో సర్దుకుపోవడానికి ఇదే కారణం..

విద్యార్థుల్లో ఈ లోపాలను అధిగమించి ప్రతి విద్యార్థి కొలువులకు అర్హులయ్యేలా వారికి చదువుతో సమాంతరంగా నైపుణ్యం పెంపొందించుకునేలా తీర్చిదిద్దాలని భావిస్తోంది. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో చదువుకునే కళాశాలల్లోనే శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. ఇప్పటికే దీనికి శ్రీకారం చుట్టింది.



ఆన్‌లైన్ ద్వారా పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వెబ్‌సైట్: www.jobskills.apssdc.in

టోల్ ఫ్రీ నెంబరు: 18004252422

13,127 — 33 కళాశాలల్లో నైపుణ్య శిక్షణకు నమోదైన విద్యార్థుల సంఖ్య

33 — జిల్లావ్యాప్తంగా నైపుణ్య శిక్షణకు ఎంపిక చేసిన కళాశాలు

కళాశాలల స్థితి : ప్రభుత్వం -4, ఏయూ-3, ప్రైవేటు-23, ఎయిడెడ్ - 2, అటానమస్-1

## జిల్లా వ్యాప్తంగా 33 కళాశాలలు ఎంపిక

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 33 డిగ్రీ, పీజీ కళాశాలలను ఎంపిక చేశారు. ముందుగా రాష్ట్ర నైపుణ్య శిక్షణా సంస్థకు చెందిన వెబ్‌సైట్‌లో కొన్ని కళాశాలలు శిక్షణ అందించేందుకు నమోదు చేసుకున్నాయి. ఈ కేంద్రాల ఏర్పాటుకు కళాశాలలు మూడు గదులను సమకూర్చాల్సి ఉంది. వీటిలో రెండు గదులు ల్యాబ్‌ల కోసం, ఒకటి ఈ-తరగతులు(ఎలక్ట్రానిక్ క్లాస్‌రూమ్) నిర్వహించేందుకు వీలుగా ఉండాలి. 33 కళాశాలల్లో మొదటి దశగా 11 కళాశాలల్లో నైపుణ్య శిక్షణా కేంద్రాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశారు. మరో ఆరు కళాశాలలకు ట్యాబ్‌లు, ల్యాప్‌టాప్‌లు పంపించగా, మిగిలిన కళాశాలల్లో రెండో దశలో శిక్షణా కేంద్రానికి అవసరమైన సామగ్రిని సమకూర్చనున్నారు. ఈ 33 కళాశాలల ద్వారా మొత్తం 13,127 మంది విద్యార్థులకు త్వరలో బహుళ జాతి కంపెనీలకు అవసరమైన పరిజ్ఞానంపై శిక్షణ ఇచ్చే ప్రక్రియకు సన్నాహాలు ప్రారంభించనున్నారు. శిక్షణ నేపథ్యంలో ఒక్కో కళాశాలకు 30 ట్యాబ్‌లు, 30 ల్యాప్‌టాప్‌లు, హైఫ్రీక్వెన్సీ డిస్‌ప్లే (2 ఎల్ఈడీ తెరలు), ప్రింటర్, 11కెవి సోలార్ యుపీఎస్ (సోలార్ ఇన్వెర్టర్), స్కానర్, ఫైబర్ గ్రిడ్ ద్వారా అంతర్జాల సదుపాయం తదితర వాటిని సమకూర్చనున్నారు.

## తొలి సంవత్సరం నుంచే శిక్షణ...

డిగ్రీలో మొదటి సంవత్సరం నుంచి మూడో సంవత్సరం వరకు శిక్షణా తరగతులు నిర్వహించటానికి నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. మొదటి సంవత్సరం నుంచే శిక్షణ ఇవ్వటం ద్వారా చదువు పూర్తికాగానే ఎక్కువ మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికవ అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. బీకాం విద్యార్థులకు ట్యాలీ, డిజిటల్ మార్కెటింగ్, ఎస్ఏపీ, బీఎస్సీ విద్యార్థులకు డాట్‌నెట్, జావా, సీ, సీ++, ఎంబీఏ విద్యార్థులకు సప్లైచైన్ మేనేజ్‌మెంట్ తదితర కోర్సుల్లో నిపుణులతో తరగతులు నిర్వహిస్తున్నారు. డిగ్రీ ఆఖరి సంవత్సరంలో ఐసెట్‌కు అవసరమయ్యేలా తీర్చిదిద్దుతారు. ఇక ప్రాంగణ ఎంపికలకు, బహుళ జాతి సంస్థలు నిర్వహించే ఎంపికలకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన సాఫ్ట్‌స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్‌పై కూడా శిక్షణ ఇస్తారు.



ప్రాంగణ ఎంపికలకు సిద్ధం చేస్తూ..

## ఫౌండేషన్ కోర్సులు

ముందుగా ప్రాథమిక అంశాలపై(బేసిక్స్) శిక్షణ ఇవ్వాలని భావిస్తున్నారు. డిగ్రీలోని మొదటి, రెండో సంవత్సరం విద్యార్థులకు ఫౌండేషన్ కోర్సులు నిర్వహణకు శ్రీకారం చుట్టారు. ఈ ఫౌండేషన్ కోర్సుల్లో అర్థమెటిక్, రీజనింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్ అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ రెండు సంవత్సరాల్లో వీటిపై పట్టు సాధించటం ద్వారా ఆఖరి సంవత్సరంలో నేర్చుకున్న ఈ మెళకువలు ఉపాధికి ఉపయోగపడతాయని భావిస్తున్నారు. కళాశాల విద్యకు ఇబ్బంది లేకుండా రోజుకు రెండు గంటల పాటు శిక్షణా తరగతులు నిర్వహించనున్నారు. మన టీవీ ద్వారా నైపుణ్యాలపై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు.



# CLASSIFIEDS

## JOBS

**కేంద్ర ప్రభుత్వంవారి** ఆధ్వర్యంలో కంప్యూటర్ కోర్సు ట్రైనింగ్ ఇచ్చుటకు జిల్లాలోని అన్ని మండలాల నుండి ఆసక్తిగలవారు సంప్రదించండి. మంచి ఆదాయం కలదు. ✆ 99598 29898, 79978 10444.

**పారిశుధ్యంపై** CB/IB చేయుటకు విశాఖ 8 జోన్‌లలో & యలమంచిలి నర్సీపట్నం మున్సిపాలిటీలో పనిచేయుటకు 10 మంది డెడికేటెడ్ కోఆర్డినేటర్స్ కావలెను. విద్యార్హత డిగ్రీ / P.G., కమ్యూనికేషన్, కంప్యూటర్ స్కిల్స్, రాత పరీక్ష, మౌఖిక పరీక్ష 16-8-2017 SVDS తుమ్మపాల గ్రామం, AKP. ✆ 9963975243.

**హోటల్ మేనేజ్‌మెంట్** పూర్తిచేసి 1 లేదా 2సం॥లు అనుభవం వున్న హెల్పర్స్ గాజువాకలో మరియు బీచ్ రోడ్డులో పనిచేయుటకు కావలెను. సంప్ర: 9885156848, 9160850909.

**ప్రముఖ డెంటల్** హాస్పటల్‌లో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, కంప్యూటర్ ఆపరేటర్, టెలీకాలర్స్, ఆఫీస్‌బాయ్స్, డ్రైవర్స్ & ఫీల్డ్ బాయ్స్ కావలెను. ✆ 9502211622.

**పెద్దాయన పనులు** చేసేందుకు మనిషి కావలెను జీ॥ 7000/- ఉ॥ 7.30 నుండి సాయంత్రం వరకు. అక్కయ్యపాలెం హైవే IOC పెట్రోల్ బంక్ దరి. ✆ 8978281174, 9550484499.

**అర్జెంటుగా కావలెను.** పోర్ట్, డాక్‌యార్డ్ కాంట్రాక్టర్లవద్ద పనిచేయుటకు ITI, డిప్లమో, బి.టెక్ (ఆల్ బ్రాంచ్), సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, ఫైర్ & సేఫ్టీ (ఫుడ్ + వసతి) జీతం: 12,000 to 30,000 ✆ 8885494368, 7032226195.

**"కస్టమర్ కేర్** ఆఫీసర్"గా పనిచేయుటకు వయస్సు:- 30 సం॥ పైబడి డిగ్రీ కలిగిన స్త్రీ/పు కావలెను. రిటైర్డ్/ VRS/ గృహిణులు కూడా అర్హులే. నో ఫీల్డ్ వర్క్. ఫుల్/ పార్ట్‌టైమ్ శిక్షణ ఇవ్వబడును. ఆదాయం:- 8-10 లక్షలు PA ఇంటర్వ్యూలు: ఈ రోజు & రేపు. ✆ 9492455254.

**అగ్రగామి రియల్** ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు అనుభవం కలిగిన మార్కెటింగ్ సిబ్బంది M/F కావలెను. ఇన్సూరెన్స్/ రిటైర్డ్ & గృహిణులకు ప్రాధాన్యత. ✆ 8309589059.

**మంచి ఆదాయము** సంపాదిస్తూ జీవితంలో ఆర్థికంగా స్థిరపడాలనుకొనేవారికి ఆహ్వానం (స్త్రీ/పు/ ఇన్సూరెన్స్/ రిటైర్డ్). వార్షిక ఆదాయము: 6-12 లక్షలు. ✆ 9000249248.

**SBI లైఫ్‌లో** ఎడ్వైజర్స్/ సేల్స్‌ఆఫీసర్స్ M/F & టెలికాలర్స్ (F) కావలెను. Q: ఇంటర్ వ: 25 సం॥ & Govt. Pvt. Rtd ఎంప్లాయిస్ బిజినెస్ పర్సన్స్ H.వైఫ్స్ Ex. సర్వీస్‌మెన్స్ పాన్‌కార్డుతో సంప్ర: 15-30K PM ✆ 9573500100.

**స్పాట్ జాయినింగ్** జీతం: 10,000/- ప్రముఖ కంపెనీకి Apartments Sale చేయుటకు M/F Full Time కావలెను. Age: 25-35 yrs. ✆ 9703400047.

**Airtel పోస్ట్‌పెయిడ్** కోసం పనిచేయుటకు టెలికాలర్స్ (F) కావలెను. అర్హత: ఇంటర్ & above మంచి జీతం ఇన్సెంటీవ్ రైల్వేన్యూకాలనీ. ✆ 7671841468, 8978832668.

**సెక్యూరిటీ గార్డు:** 8 పాస్, ఎత్తు 45 సం॥లోపు వారు తగరపువలసలో పనిచేయుటకు కావలెను. ✆ 9052091872.

## FACULTY / TEACHERS

**Wanted Teachers** for all subjects to teach 6th to 10th Classes. Kumar's School, Gopalapatnam. Contact: 9494410163.

## ACCOUNTING

**టాక్స్ పనులను** (Business Accounts, GST, TDS, ESI, PF) విశాఖపట్నంలో జరుగు 4 ఆదివారాల క్లాసులలో నేర్చుకోండి. 9392959527.

## SECURITY GUARDS

**సెక్యూరిటీగార్డ్సు, సూపర్‌వైజర్స్** కావలెను. RTC కాంప్లెక్స్, జగదాంబ ఏరియాలకు. వయస్సు:- 25-45. జీతం:- 8,000-10,000/- ✆ 0891-6581582/ 9849959220/ 8919438353.

**సెక్యూరిటి గార్డ్సు** కావలెను: విశాఖ సిటి & ఆటోనగర్ ఏరియాల్లో పనిచేయుటకు. జీతము: 7,000/- - 10,000/-. సంప్ర: 8919438353, 9849959220.

## TOURS & TRAVELS

**13 రో॥** రాజస్థాన్ యాత్ర: జైపూర్, అజ్మీర్, పుష్కర్, జోధ్‌పూర్, జైసల్మీర్, బిక్నీర్, అంబాజీ, ఉదయ్‌పూర్, మౌంటఅబు:- రైల్లో యాత్ర తేది 16-11-2017, మనిషి ఒక్కరికి 17499/- Sreeman Travels, VSP. 9949386768, 9963186928.

**కావేరి పుష్కరాలు** మొదటిరోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే గోవా & కర్ణాటక 20 క్షేత్రాల AC యాత్ర SEP 4న & తమిళనాడు శ్రీరంగంలో పుష్కర స్నానమాచరించే రామేశ్వరం 30 క్షే॥త్రాలు AC యాత్ర SEP 15న. ✆ 98662 46466.

**దసరా సెలవుల్లో** రైలు యాత్రలు: 19/9/17, 8 రోజులు సంపూర్ణ కేరళ, కన్యాకుమారి, 8800/-, 10/10/17: 10 రోజులు: ఢిల్లీ, ఆగ్రా, ఋషికేష్. సి"ట్రావెల్స్ వైజాగ్: 9032393835.

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

---

స్థానిక సంస్థలు ఆర్థిక పరిపుష్టితో ఉంటేనే దాని పరిధిలోని పౌరులందరికీ నాణ్యమైన సేవలు అందుతాయి. ఓ వైపు 'ఆకర్షణీయ' నగరంలో అభివృద్ధిలో కొత్త బాటలు పరుచుకుంటున్న మహావిశాఖ నగర పాలక సంస్థను మరింత ప్రోత్సహించాల్సింది పోయి ఇక్కట్ల పాలు చేసేలా పురపాలక శాఖ చర్యలు ఉంటున్నాయి. ఆర్థిక వనరుల విషయంలో ఈ పరిస్థితి తలెత్తడంతో ఇక తాము ఎవరిని ఆశ్రయించాలో తెలియక జీవీఎంసీ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. –న్యూస్‌టుడే, కార్పొరేషన్



# కష్టంలో ఆదుకోరు.. నష్టాన్ని పంచుకోరు...

➡ ముందు ఖర్చుపెట్టించేసి.. ఆపై మొండిచేయి

➡ పురపాలక శాఖ తీరుతో ఇక్కట్లు

## హుద్‌హుద్ గాయాలు మానకుండానే...



★ 2014 సంవత్సరంలో హుద్‌హుద్ తుపానులో 'మహా విశాఖ' పరిధిలో దెబ్బతిన్న పలు నిర్మాణాలను బాగు చేసేందుకు జీవీఎంసీ రూ. 20 కోట్లు వరకూ తన సాధారణ నిధులనే వెచ్చించింది. ఆ నష్టాన్ని పూడ్చి ఆదుకోవాల్సిందిగా అప్పటి అదనపు కమిషనర్ జానకి రాష్ట్ర ప్రభుత్వానికి నాలుగుసార్లు లేఖలు రాశారు. ఎట్టకేలకు స్పందించిన ప్రభుత్వం రూ. 7 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులిపేసుకుంది.

★ 2016 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో నియోజకవర్గ అభివృద్ధికి రూ. 7 కోట్ల చొప్పున కేటాయిస్తున్నట్టు ప్రకటించింది. అనకాపల్లి సహా జీవీఎంసీ పరిధిలోకి వచ్చే ఎనిమిది నియోజకవర్గాలకు రూ. 56 కోట్లు ప్రభుత్వం ఇస్తుందన్న నమ్మకంతో ఇంజినీరింగ్ అధికారులు నగరంలోని అన్ని నియోజకవర్గాలకు అభివృద్ధి పనులు చేపట్టడానికి టెండర్లు ఆహ్వానించారు. గుత్తేదారులు కూడా ఆయా పనులను దక్కించుకుని ఉత్సాహంగా వాటిని పూర్తి చేశారు. 'ఎమ్మెల్యే నిధుల'ను వెంటనే మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు జీవీఎంసీ లేఖలు రాయగా ఇప్పటివరకూ రూ. 7 కోట్లు మాత్రమే విడుదల చేసింది. మిగతా నిధులు ఇవ్వలేమని తాజాగా మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ నుంచి జీవీఎంసీకి సమాచారం వచ్చింది. ఆయా పనులకు వెచ్చించిన రూ. 49 కోట్ల భారం కూడా జీవీఎంసీపైనే పడింది.

★ మరోవైపు భవన క్రమబద్ధీకరణ పథకం (బీపీఎస్) నిధులు సీడీఎంఏ నియంత్రణలోకి వెళ్లిపోవడంతో రూ. 85 కోట్లు జీవీఎంసీకి రావాల్సి ఉండగా, రూ. 65 కోట్లు మాత్రమే దక్కినట్లు తెలుస్తోంది. పట్టణ ప్రణాళికకు సంబంధించి ఆన్‌లైన్ చెల్లింపులు కావడంతో, ఆయా నిధులు ముందుగా సీడీఎంఏకు వెళ్లి అక్కణ్నుంచి తిరిగి వచ్చేసరికి తప్పకుండా కోత పడే అవకాశం ఉంది.

★ జీవీఎంసీ కూడా నీటి బోర్డు పరిధిలోకి... నగరంలోని పరిశ్రమలు, తాగునీటి అవసరాలకు నీటిని మహా విశాఖ నగరపాలక సంస్థ వివిధ వనరుల నుంచి సేకరిస్తోంది. నీటిని పరిశ్రమలకు విక్రయించడంతోపాటు, సాధారణ కనెక్షన్ల నుంచి రూ. 85 కోట్ల వరకు వసూలు చేస్తోంది. ఇటీవల పంచాయతీరాజ్‌శాఖ విడుదల చేసిన జీవోలో పంచాయతీల్లో, గ్రామాల్లో నీటి బోర్డులను ఏర్పాటు చేస్తామని తెలియజేయడంతోపాటు, పట్టణ స్థానిక సంస్థలు కూడా ఆ పరిధిలోకి వస్తాయని స్పష్టంగా పేర్కొన్నారు. దీంతో జీవీఎంసీలో సమర్థంగా నడుస్తోన్న నీటి సరఫరా విభాగాన్ని బోర్డు పరిధిలోకి తీసుకువచ్చి, ఆదాయాన్ని కూడా వారే వసూలు చేసి జీవీఎంసీకి ఇవ్వనున్నారు. ప్రభుత్వం అధికారాన్ని స్థానిక సంస్థల నుంచి లాక్కోవడానికి చేస్తోన్న ప్రయత్నాలపై విమర్శలు వెల్లువెత్తుతున్నా ప్రభుత్వం మాత్రం తన ధోరణిని వీడటం లేదు. దీనివల్ల స్థానిక సంస్థల ఆదాయంపై ప్రభావం పడుతోంది.

## ఆదాయమంతా ప్రభుత్వ చేతుల్లోకే...



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన కొన్ని పద్ధతుల వల్ల జీవీఎంసీ వంటి స్థానిక సంస్థల ఆర్థిక స్వేచ్ఛకు బంధనాలు పడుతున్నాయి. జీవీఎంసీకి ముఖ్య ఆదాయం పన్నుల రూపేణా ఏటా రూ. 210 కోట్లు లభిస్తోంది. నీటి సరఫరా విభాగం ద్వారా రూ. 85 కోట్లు, పట్టణ ప్రణాళిక విభాగం నుంచి మరో రూ. 80 కోట్లు సమకూరుతాయి. పన్నుల వసూలు ప్రక్రియ, మదింపు, కొత్త పన్నుల విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈఆర్‌పీ పద్ధతిలోకి తీసుకెళ్లింది. దీని ద్వారా కమిషనర్ డైరెక్టర్ మున్సిపల్ పరిపాలన (సీడీఎంఏ) ప్రధాన సర్వర్‌లో వివరాలు నమోదు కావడంతోపాటు, చెల్లించిన పన్నుల మొత్తం కూడా ఆ ఖాతాల్లోకే చేరుతుంది. అక్కణ్నుంచి నిధులు తిరిగి జీవీఎంసీకి చేరాలంటే సమయం పడుతోంది. సొమ్ము జీవీఎంసీదైనా అది ప్రభుత్వం విడుదల చేస్తేనే కానీ అవసరానికి ఖర్చు పెట్టలేని పరిస్థితి తలెత్తుతోంది. ప్రస్తుతానికి అలాంటి పరిస్థితి లేకపోయినా.. భవిష్యత్తు ఇలాగే ఉంటుందని చెప్పలేం.

---

# కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలి

**వన్‌టౌన్, న్యూస్‌టుడే:** కౌలు రైతులకు, రుణ అర్హతకార్డులున్న వారికి తప్పనిసరిగా రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో వ్యవసాయశాఖ, బ్యాంకర్లతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగంపై ప్రభుత్వం దృష్టి సారించిందని, ఎక్కడా ఇబ్బందుల్లేకుండా రుణాలను రైతులకు అందించాలని ఆదేశించారు. సర్టిఫికేట్ ఆఫ్ కల్టివేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఎరువుల పంపిణీ వేగవంతం చేయాలని ఆదేశించారు. డీలర్ల సంఖ్యకు తగ్గట్టుగా ఈపాస్ యంత్రాలు సరఫరా చేయాలన్నారు. ఎరువుల వాడకంపై డీఆర్‌డీఏ, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కలెక్టర్ ఈ పోసు యంత్రాన్ని పరిశీలించారు. లీడ్‌బ్యాంకు మేనేజరు శరత్ బాబు మాట్లాడుతూ జిల్లాలో ఇంతవరకూ 3,412 రుణ అర్హత కార్డులు జారీ చేశామని, 812 మందికి రుణాలిచ్చామన్నారు. వ్యవసాయ శాఖ జేడీ శివప్రసాద్ మాట్లాడుతూ 5,384 మందికి సాగు కార్డులు ఇచ్చామన్నారు. జిల్లాకు 47,125 టన్నుల ఎరువులు అవసరముందని, ఇంతవరకూ 1,480 టన్నుల మేర వచ్చాయన్నారు. సమీక్షలో డీఆర్వో చంద్రశేఖర్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



బ్యాంకర్లు, వ్యవసాయ శాఖాధికారులతో జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

---



గోపాలకృష్ణ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న వీసీ ఆచార్య నాగేశ్వరరావు

# ఏయూకు వెయ్యిముద్రిత గ్రంథాలు అందజేత

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం రంగస్థల విభాగం పూర్వ ఆచార్యులు ఆచార్య అబ్బూరి గోపాలకృష్ణ, ఆయన తండ్రి అబ్బూరి రామకృష్ణారావుకు వర్సిటీతో ఉన్న అనుబంధం విడదీయరానిదని వీసీ ఆచార్య నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆచార్య అబ్బూరి గోపాలకృష్ణకు చెందిన సుమారు వేయి ముద్రిత గ్రంథాలను మానవ వనరుల అభివృద్ధి కేంద్రానికి గురువారం అందజేశారు. ఆచార్య గోపాలకృష్ణ సతీమణి అబ్బూరి ప్రమీలాదేవి స్వయంగా ఏయూకు విచ్చేసి ఈ గ్రంథాలను వీసీ చేతుల మీదుగా అందజేశారు. హెచ్‌ఆర్‌డిసి సంచాలకులు ఆచార్య కె.శ్రీరాములు, ఆచార్య ఎన్.ఎ.డి.పాల్, విశ్రాంత ఆచార్యులు తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోలు విభాగం

✦ గట్టి నిఘా కోసం 5 వేల చదరపు అడుగుల స్థలంలో ఏర్పాటు
✦ ప్రతీ నెలా పర్యాటక ఉత్సవాలు ✦ కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ వెల్లడి



వన్‌టౌన్, న్యూస్‌టుడే: నగరంతో పాటు శివారు ప్రాంతాలు, ముఖ్య కూడళ్లలో ఏర్పాటు చేయనున్న నిఘా నేత్రాల (సర్వేలెన్స్ కెమెరాల) సమన్వయం కోసం కలెక్టరేట్ కేంద్రంగా కమాండ్ కంట్రోలు రూం ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ వెల్లడించారు. 5 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇది రానున్నట్లు తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

**నిఘా కోసం పక్కాగా..:** కలెక్టరేట్ వెనుక భాగంలో ఉన్న రెండెకరాల స్థలంలో రూ. 3 కోట్ల వ్యయంతో అత్యాధునిక వసతులతో భవన సముదాయ నిర్మాణానికి సీసీఎల్‌ఏ అనుమతించారు. ఇందులోనే కమాండ్ కంట్రోలు రూమ్‌కు 5 వేల చదరపు అడుగల విస్తీర్ణంలో భవంతిని నిర్మిస్తాం. నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో నిఘా కెమెరాలను ఏర్పాటు చేస్తాం. ఇదంతా ఆరు నెలల వ్యవధిలో కొలిక్కి వస్తుంది.

**'ఉపాధి'కి ఊపు..:** ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులకు సంబంధించి నిధుల లభ్యతను దృష్టిలో ఉంచుకొని ముందుకెళుతున్నాం. ఉపాధి నిధులతో అంగన్‌వాడీ కేంద్రాలు, పంచాయతీ భవనాలు, సీసీ రోడ్లు వంటి పనులను చేపట్టనున్నాం. ఈసారి సీసీ రహదారుల నిడివి తక్కువగా ఉండనుంది. ఇతరత్రా పనులు చేపడుతున్నందున సీసీ రోడ్లు వేయడానికి నిధులు సరిపోవడం లేదు. గృహనిర్మాణ పథకాలకే దాదాపు రూ. 100 కోట్ల వరకూ ఉపాధి నిధులను ఖర్చు చేయాల్సి వస్తోంది. ఉపాధి హామీ కింద రూ. 20 కోట్ల వరకూ బకాయిలు చెల్లించాల్సి ఉంది. నిధులు దారి మళ్లితే వాటిని వెనక్కి రప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

## కలెక్టరేట్‌లో ఆధునిక సదుపాయాలు..

కలెక్టరేట్‌లో సందర్శకులతో పాటు ఉద్యోగులకు అవసరమైన వసతులను కల్పించేందుకు చర్యలను చేపట్టాం. సనా అనే సేవా సంస్థ సహాయంతో 20 సీటర్లతో కూడిన బయో టాయిలెట్లను ఏర్పాటు చేశాం. నీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. వీటిని శుక్రవారం ప్రారంభించనున్నాం. జీవీఎంసీ, వుడా సహాయంతో అంతర్గత రహదారులు, ఆహ్లాదాన్ని పంచే పార్కును అభివృద్ధి చేస్తున్నాం.

✦ **కలెక్టరేట్ భవన సముదాయంలో వినియోగించే విద్యుత్తు అవసరాల కోసం 8 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన సౌర విద్యుత్తు ఫలకాల ఏర్పాటు పనులను త్వరలో ప్రారంభిస్తాం.**

✦ **సాంస్కృతిక వారసత్వ కట్టడంగా పేరొందిన కలెక్టరేట్ భవన ఆకృతి దెబ్బతినకుండా దివ్యాంగుల కోసం రెండు లిఫ్టులను ఏర్పాటు చేస్తున్నాం. నెలన్నర రోజుల్లో ఇవి అందుబాటులోకి రానున్నాయి.**

✦ **హుద్‌హుద్‌కు దెబ్బతిన్న కలెక్టరేట్ భవన సముదాయంలో ఆర్డీవో కార్యాలయం సహా మరో రెండు విభాగాల పునరుద్ధరణను రూ. 1.50 కోట్లతో చేపట్టనున్నాం.**

**త్వరలో పల్లె నిద్ర..:** ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో త్వరలో పల్లె నిద్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నాం. ఇప్పటికే గ్రామసందర్శన పేరుతో ప్రతీ గురువారం అధికారులు పల్లెలకు వెళుతున్నారు. ఇక నుంచి రాత్రిళ్లు కూడా గ్రామాల్లో గడిపి ప్రభుత్వ పథకాల అమలును క్షేత్ర స్థాయిలో మరింత లోతుగా పరిశీలించేలా అవసరమైన చర్యలను తీసుకోనున్నాం.

### ప్రతీనెల పర్యాటక ఉత్సవాలు

సెప్టెంబరు నుంచి ప్రతీ నెలా పర్యాటక ఉత్సవాలను నిర్వహించేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం. ఉత్సవాల తేదీలను రాష్ట్ర పర్యాటక శాఖ ప్రకటించింది. నిర్వహణకు ఈవెంటు మేనేజర్లను రాష్ట్ర స్థాయిలో నియమించారు. వారి సహాయంతో సెప్టెంబరు నుంచి ప్రతీ నెలా ఏదో ఒక చోట పర్యాటక ఉత్సవాలు జరగనున్నాయి. వారంరోజుల వ్యవధిలో దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించనున్నాం.

★ **అరకులో పర్యాటక సర్క్యూట్ కింద రూ. 110 కోట్ల కేంద్ర నిధులతో కార్యక్రమాలను చేపట్టనున్నాం. దీని కోసం ఐఎల్ఎఫ్ఎస్ అనే సంస్థ ప్రణాళికను సిద్ధం చేస్తోంది. అరకు చుట్టుపక్కల ఉన్న పర్యాటక స్థలాలను తిరిగి వచ్చే విధంగా టూర్లు ఏర్పాటు చేయనున్నారు.**

# 300 ఎకరాలు వెనక్కి వచ్చే అవకాశం

✦ తప్పుచేసిన వారిపై చర్యలు తప్పవు
✦ కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ వెల్లడి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: భూ వివాదాల్లో అక్రమాలకు పాల్పడిన అధికారులు, సిబ్బందిపై శాఖా పరమైన చర్యలను తీసుకుంటామని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)కు అందిన ఫిర్యాదుల్లో కొన్నింటిని తమకు పంపారని, వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తున్నామన్నారు. తమకు వచ్చిన ఫిర్యాదుల్లో 90 శాతం వరకూ సివిల్ వివాదాలకు సంబంధించినవి ఉన్నాయన్నారు. ఇద్దరు ప్రైవేటు వ్యక్తుల మధ్య నడిచే వివాదాలను సివిల్ కోర్టులో తేల్చుకోవాల్సి ఉంటుందని, అవే వివరాలను రాతపూర్వకంగా ఫిర్యాదుదారులకు అందజేస్తామన్నారు. సిట్ కొన్ని సిఫార్సులను చేసిందని, వాటి ఆధారంగా ఆయా అంశాలకు ఎవరెవరు బాధ్యులనే దానిపై విచారణ సాగుతోందని చెప్పారు. విచారణ నివేదికల ఆధారంగా తదుపరి చర్యలను తీసుకుంటామన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్నవారిపై చర్యలను తీసుకోవడమే కాకుండా వాటిని వెనక్కి తీసుకుంటామని చెప్పారు. సిట్ విచారణ నేపథ్యంలో ఆక్రమణలకు గురైన దాదాపు 300 ఎకరాల వరకు వెనక్కి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ భూములు అత్యంత విలువైనవని చెప్పారు.

# ఎల్ఐసీలో క్రీడా పోటీలు ప్రారంభం


క్యారమ్స్‌లో తలపడుతున్న క్రీడాకారులు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: భారత జీవిత బీమా సంస్థ దక్షిణ, మధ్య జోన్ల ఉద్యోగులకు చదరంగం, క్యారమ్ పోటీలు స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో గురువారం ప్రారంభమయ్యాయి. కలెక్టరు ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా పోటీలను ప్రారంభించారు. అనంతరం క్యారమ్స్‌లో రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన ఎస్. అపూర్వ, అంతర్జాతీయ క్రీడాకారిణి పి. నిర్మల తదితరులను సత్కరించారు. కార్యక్రమంలో ఎల్ఐసీ సీనియర్ డివిజనల్ మేనేజరు పి. రమేష్‌బాబు, జోనల్ మేనేజరు కె. విద్యానాథ్, పి అండ్ ఐఆర్ మేనేజరు ఎ. నాగేంద్రకుమార్, టోర్నీ నిర్వాహక కార్యదర్శి డి. వి. ఎస్. వై. శర్మ, ఎం. వి. ఎన్. కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన శాప్ అకాడమీల ఎంపికలు


విల్లులు ఎక్కుపెట్టిన విలువిద్య క్రీడాకారులు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: శాప్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తోన్న వివిధ అకాడమీలకు ఎంపిక కార్యక్రమం గురువారం ముగిసింది. ఎంపికల్లో పాల్గొనేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి 120 మంది క్రీడాకారులు విచ్చేశారు. వీరికి తొలిరోజు బుధవారం ఫిజికల్ టెస్టులు ముగియగా గురువారం క్రీడా కౌశలాల్లో పరీక్షలు నిర్వహించారు. స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో బాక్సింగ్, వై. ఎం. సి. ఎ. వద్ద జూడో, సంస్కృతి పాఠశాల మైదానంలో ఆర్చరీ ఎంపికలు జరిగాయి. ఆయా క్రీడల్లో క్రీడాకారులు ఉత్సాహంతో పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ఉద్యోగుల క్రీడలు


ఏయూ హాస్టల్ ఉద్యోగుల జట్ల మధ్య కబడ్డీ పోటీలు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వ విద్యాలయం హాస్టల్ ఉద్యోగుల క్రీడా పోటీల్లో భాగంగా ఏయూలో గురువారం ఉదయం కబడ్డీ ఫైనల్ పోటీలు నిర్వహించారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల జట్టు, ఆర్ట్సు కళాశాలల మధ్య జరిగిన వాలీబాల్ ఫైనల్స్‌లో ఆర్ట్సు కళాశాల జట్టు విజయం సాధించింది. టగ్ ఆఫ్ వార్, క్యారమ్స్, మ్యూజికల్ ఛైర్స్, సంగీత పోటీలను నిర్వహించారు. ఏయూ హాస్టల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఒమ్మి అప్పారావు, గౌరవాధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, సుభాన్, వై. కృష్ణ పాల్గొన్నారు.

**జిల్లాలోని రేషన్‌కార్డులు : 10.42 లక్షలు**
**నగర పరిధిలోనివి : 5.60 లక్షలు**
**నగరంలోని చౌకధరల దుకాణాలు: 491**

# ముఖం చూసి.. సరకులిస్తారు!

➡ వేలిముద్రలు, ఐరిస్ నమోదు ఇక్కట్లకు తెర
➡ త్వరలో ఫొటోల ఆధారంగా సరకులిచ్చే విధానం



***వేలిముద్రలు అరిగిపోయాయనో.. ఐరిస్ నమోదు కావడంలేదనో.. ప్రతీ నెలా రేషన్ సరకులను తీసుకోలేనివారెందరో. అన్ని అర్హతలూ ఉన్నా.. ఆధారాలున్నా.. పరిచయస్తులే అయినా.. చేసేది లేక సరకులు ఇవ్వలేమని చౌక దుకాణాల డీలర్లు చేతులెత్తేస్తున్నారు. దీంతో లబ్ధిదారులు కాళ్లీడ్చుకుంటూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది.. ఇకపై ఈ ఇక్కట్లకు తెరదించేందుకు సర్కారు కసరత్తు చేస్తోంది. కొత్త విధానాన్ని తెరపైకి తెచ్చేందుకు చర్యలు చేపట్టింది.***

**ఈనాడు - విశాఖపట్నం**

తెల్ల కార్డులున్న కుటుంబంలో ఒక్కొక్కరికి రూ. 5 కిలోల చొప్పున. . ఏఏవై కార్డుకు 35 కిలోలు, అన్నపూర్ణ కార్డుకు 10 కిలోల చొప్పున ప్రభుత్వం బియ్యం ఇస్తోంది. తెల్ల, ఏఏవై కార్డులకు కిలో బియ్యం ధర రూపాయే. అన్నపూర్ణ కార్డులకైతే ఉచితం. లబ్ధిదారుల్లో వృద్ధులు, కాయకష్టం చేసుకునేవారు ప్రతినెలా సరకులను తీసుకోవటంలో ఇబ్బంది పడుతున్నారు. చేతి వేలిముద్రలు అరిగిపోయి ఈ-పోస్ విధానంలో సరిపోల్చక కొన్నాళ్లు ఇబ్బంది పడ్డారు. ప్రభుత్వం ఐరిస్ విధానాన్ని తెచ్చినా.. కొందరు వృద్ధుల్లో వేలిముద్రలు, ఐరిస్ రెండూ తిరస్కరిస్తున్నాయి. ఎలాంటి ఆధారమూ లేని వీరంతా నెలవారీ సరకులు చౌక దుకాణాల నుంచి పొందడానికి ఆపసోపాలు పడాల్సి వస్తోంది.

## పడకపోతే.. చిక్కులే..

వేలిముద్రలు, ఐరిస్‌లను ఈ-పోస్ తిరస్కరిస్తే బయోమెట్రిక్ ఫెయిల్యూర్ కేసులంటారు. ఈ తరహా కేసులు ఎదురైతే.. సంబంధిత చెకింగ్ ఇన్‌స్పెక్టరు (ఆర్ఐ) వేలిముద్రతో ఆయా వివరాలను మ్యాచ్ చేసి జిల్లా లేదా నగర పౌరసరఫరాల కార్యాలయానికి పంపుతారు. డీఎస్‌వో లాగిన్ నుంచి విజయవాడలోని పౌరసరఫరాల శాఖ కమిషనర్ కార్యాలయానికి వివరాలు పంపుతారు. అక్కడ్నుంచి ఎన్ఐసీ ద్వారా ఈ-పోస్‌కు ఆమోదం తెలుపుతూ పంపుతారు. అప్పుడు సంబంధిత డీలరు.. లబ్ధిదారులకు సరకులు అందజేయాలి. ఈ ప్రక్రియ సమర్థంగా సాగితే కనీసం మూడు రోజులు పడుతుంది. ఈలోగా సరకు రాలేదని లబ్ధిదారుడు ముఖం చాటేస్తే అంతే సంగతులు. . సరకులు అందని బాధితులు జిల్లాలో చాలామంది ఉన్నా.. ఈ ప్రక్రియ సమర్థంగా సాగడం లేదనే ఆరోపణలున్నాయి. పైగా కార్డుదారుడు ఒక్కరైతేనే ఇది వర్తిస్తుంది. ఆ కార్డు పరిధిలో ఎక్కువ మంది సభ్యులుంటే.. ఇంట్లో ఎవరో ఒకరి వేలిముద్రతో సరకులు విడిపించుకునే వెసులుబాటు ఉంది.

## ఇక చిత్రమే ఆధారం!

చౌక దుకాణాల్లో ఐరిస్, చేతి వేలిముద్రలు పడకపోవడంతో ఎదురవుతున్న ఇబ్బందుల నేపథ్యంలో ప్రత్యామ్నాయం ఆలోచిస్తున్నట్లు రాష్ట్ర మంత్రి పత్తిపాటి పుల్లారావు ఇటీవల ప్రకటించారు. కార్డుదారుల ఫోటోలు తీసి సరకులు ఇచ్చే విధానం పరిశీలిస్తున్నట్లు చెప్పారు. లబ్ధిదారుడి ఫోటో తీసి ఆన్‌లైన్‌లో పొందుపరుస్తారు. ఈ ఆధారంతో సరకులు ఇచ్చే ఏర్పాట్లకు శ్రీకారం చుట్టనున్నట్లు సమాచారం. కొత్త విధానంపై మార్గదర్శకాలు ఇంకా రాలేదని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు చెబుతున్నారు.



★ స్వామి వివేకానందుడు 'అన్ని జాతుల్లో ఉన్న పేదలే నేను విశ్వసించే ఏకైక దైవం' అని పేర్కొన్నారు.

★ 1893 లో అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్యక్రమంలో స్వామి వివేకానంద హిందూ మత గొప్పతనం గురించి ప్రసంగించారు.

# 'సతి' విధానాన్ని రద్దు చేసింది ఎవరు..?

## జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

### సాంఘిక, మత సంస్కరణలు ఉద్యమాలు



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

**1.** 1828 లో బ్రహ్మసమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) దయానంద సరస్వతి
2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్
4) రాజా రామమోహన్‌రాయ్

**2.** బ్రహ్మ సమాజానికి కార్యదర్శిగా పని చేసిన వ్యక్తి ఎవరు?
1) కేశవ చంద్రసేన్ 2) రామచంద్ర విద్యావాగీష్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) తారాచంద్

**3.** రాజా రామమోహన్‌రాయ్ కృషి ఫలితంగా 1829 లో సతి విధానాన్ని రద్దు చేసింది ఎవరు?
1) విలియం జోన్స్ 2) విలియం స్లీమెన్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ డల్హౌసీ

**4.** రాయ్ జీవిత కథను రాసింది ఎవరు?
1) సోఫియా డాబ్సన్ కోలెట్ 2) విలియం డిగ్బీ
3) హెన్రీ డెరీజియో 4) తారాచంద్

**5.** బ్రహ్మధర్మం అనే గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) ద్వారకానాథ్ ఠాగూర్
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

**6.** 1872 లో స్వదేశస్తుల వివాహ చట్టం రావడానికి కృషి చేసిన భారతీయుడు ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) కేశవ చంద్రసేన్
3) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
4) రామచంద్ర విద్యావాగీష్

**7.** భారతదేశంలో తొలి కార్మిక పత్రిక 'శ్రమజీవి'ని ఎవరు స్థాపించారు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) ఆత్మారాం పాండురంగ
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

**8.** ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కృషి ఫలితంగా చేసిన చట్టం?
1) సతి రద్దు చట్టం
2) బాల్య వివాహాల నిషేధ చట్టం
3) నరబలి రద్దు చట్టం
4) వితంతు పునర్వివాహ చట్టం

**9.** భారతదేశంలో తొలి వితంతు పునర్వివాహం 1856 లో ఏ నగరంలో జరిగింది?
1) రాజమండ్రి 2) కాకినాడ 3) కలకత్తా 4) బొంబాయి

**10.** దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించింది ఎవరు?
1) ఆత్మారాం పాండురంగ 2) ఎం.జి. రనడే
3) ఆర్.జి. భండార్కర్ 4) పండిత రమాబాయి

**11.** 1873 లో సాధారణ ధర్మసభను స్థాపించింది ఎవరు?
1) ఆనందమోహన్ బోస్ 2) కేశవ చంద్రసేన్
3) బాబూ శశిపాద బెనర్జీ 4) శివనాథశాస్త్రి

**12.** సులభ్ సమాచార్ పత్రికను నడిపింది ఎవరు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

**13.** వితంతు వివేకం, బెంగాల్ చరిత్ర లాంటి గ్రంథాలను రచించింది ఎవరు?
1) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
2) రాజా రామమోహన్‌రాయ్
3) కేశవ చంద్రసేన్ 4) శశిపాద బెనర్జీ

**14.** దేవదాసీ వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసింది ఎవరు?
1) కేశవ చంద్రసేన్
2) రఘుపతి వెంకటరత్నం నాయుడు
3) కందుకూరి వీరేశలింగం 4) సత్యమూర్తి

**15.** బొంబాయిలో 'శారదాసదన్'ను స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే
2) పండిత రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) ఉన్నవ లక్ష్మీబాయమ్మ

**16.** 'లోకహితవాది'గా పేరొందిన వ్యక్తి ఎవరు?
1) రఘుపతి వెంకటరత్నం 2) రఘుపతి వెంకయ్య
3) కందుకూరి వీరేశలింగం
4) గోపాల్ హరిదేశ్‌ముఖ్

**17.** కిందివారిలో విభిన్నమైన వారిని గుర్తించండి.
1) డి.కె. కార్వే 2) ఆత్మారాం పాండురంగ
3) ఎం.జి. రనడే 4) ఆర్.జి. భండార్కర్

**18.** 'వేదాలకు మరలండి' అనే నినాదాన్ని ఇచ్చినవారు?
1) స్వామి వివేకానంద 2) స్వామి విరజానంద
3) స్వామి దయానంద 4) రాజా రామమోహన్‌రాయ్

**19.** దయానంద సరస్వతికి సంబంధించి సరికానిది ఏది?
1) సత్యార్థ ప్రకాశిక గ్రంథాన్ని రచించారు
2) సాంఘిక శుద్ధి ఉద్యమాన్ని నడిపారు
3) బోధనలు హిందీలో, రచనలు సంస్కృతంలో సాగాయి
4) అన్నీ సరైనవే

**20.** ఆర్య సమాజ గురుకులశాఖ ప్రధాన కేంద్రం ఏది?
1) కేధారినాథ్ 2) హరిద్వార్
3) లాహోర్ 4) గంగోత్రి

**21.** దయానందుడి అనంతరం ఆర్య సమాజాన్ని నడిపింది, నాయకత్వం వహించింది ఎవరు?
1) లాలా లజపతిరాయ్ 2) లాలా హంసరాజ్
3) స్వామి విరజానంద 4) స్వామి శ్రద్ధానంద

**22.** 'పురోహితులు మహా అపవిత్రులు, పండితులు పురోహితుల కన్నా భ్రష్టులు, అజ్ఞానులు' అన్నదెవరు?
1) స్వామి శ్రద్ధానంద 2) లాలా లజపతిరాయ్
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎం.జి. రనడే

**23.** దయానంద్ ఆంగ్లో వైదిక కళాశాలను ఎక్కడ స్థాపించారు?
1) హరిద్వార్ 2) లాహోర్
3) పెషావర్ 4) అడయార్

**24.** 'నదులన్నీ సముద్రంలో కలిసినట్లే, మతాలన్నీ భగవంతుడిలో విలీనమవుతాయి' అన్నదెవరు?
1) స్వామి దయానంద 2) స్వామి వివేకానంద
3) రామకృష్ణ పరమహంస 4) అనిబిసెంట్

**25.** 'ప్రబుద్ధ భారత్' అనే అంగ్ల పత్రికను నిర్వహించింది ఎవరు?
1) స్వామి వివేకానంద 2) రామకృష్ణ పరమహంస
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కేశవ చంద్రసేన్

**26.** 1878 లో సాధారణ బ్రహ్మ సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) శివనాథశాస్త్రి 2) ఆనంద్‌మోహన్ బోస్
3) 1, 2 4) ఎవరూ కాదు

**27.** 1875 లో అమెరికాలోని ఏ నగరంలో దివ్యజ్ఞాన సమాజాన్ని స్థాపించారు?
1) శాన్‌ఫ్రాన్సిస్కో 2) వాషింగ్టన్
3) న్యూయార్క్ 4) మిసిసిపి

**28.** అలీఘర్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్
2) నవాబ్ అబ్దుల్ లతీఫ్
3) ధర్మనిజామి 4) షరియతుల్లా

**29.** 'సుందర భారత వధువుకు హిందువులు, ముస్లింలు రెండు కన్నుల లాంటి వారు' అన్నదెవరు?
1) జిన్నా 2) సయ్యద్ అహ్మద్‌ఖాన్
3) మహ్మద్ ఇక్బాల్ 4) మౌలానా అబ్దుల్ కలాం

**30.** నామ్‌ధారీ ఉద్యమానికి నాయకుడు ఎవరు?
1) భాయి దయాల్‌సింగ్ 2) భాయి దర్బార్‌సింగ్
3) భాయి రాంసింగ్ 4) భాయి సుందర్‌సింగ్

**31.** ఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించిందెవరు?
1) పి. త్యాగరాయ చెట్టి 2) జ్యోతిరావు పూలే
3) రామస్వామి నాయకర్ 4) అంబేద్కర్

**32.** 'ఒకే మతం, ఒకే కులం, ఒకే దైవం' అనే విధానాన్ని ప్రచారం చేసింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) స్వామి దయానంద సరస్వతి
3) స్వామి వివేకానంద 4) ఎవరూ కాదు

**33.** 1924 లో వైకోం సత్యాగ్రహాన్ని నిర్వహించింది?
1) అంబేద్కర్ 2) జ్యోతిరావు పూలే
3) నారాయణగురు
4) పెరియార్ రామస్వామి నాయకర్

**34.** 'గులాంగిరి' గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) బి.ఆర్. అంబేద్కర్
3) భాగ్యరెడ్డి వర్మ 4) ఓంప్రకాశ్ వాల్మీకి

**35.** 1848 లో తొలి బాలికా పాఠశాలను ఎక్కడ ప్రారంభించారు?
1) రాజమండ్రి 2) ధవళేశ్వరం
3) బొంబాయి 4) పుణె

**36.** 'తహరీఖ్ ఉల్ అఖ్లాక్' అనే పత్రికను ఎవరు నిర్వహించారు?
1) నవాబ్ అబ్దుల్ లతీఫ్ 2) థియోడర్ బెక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) సయ్యద్ అహ్మద్‌ఖాన్

**37.** 'నేను సోషలిస్ట్'ని అని ప్రకటించుకున్న తొలి భారతీయుడు ఎవరు?
1) ఎం.ఎన్. రాయ్ 2) జయప్రకాశ్ నారాయణ్
3) స్వామి వివేకానంద 4) సుభాష్ చంద్రబోస్

**38.** రహస్య సిద్ధాంతం అనే గ్రంథాన్ని రచించింది?
1) అనిబిసెంట్ 2) జిడ్డు కృష్ణమూర్తి
3) జి.ఎస్. అరుండేల్ 4) మేడం బ్లావెట్‌స్కీ

**39.** వేద సమాజాన్ని దక్షిణ భారత బ్రహ్మ సమాజంగా రూపొందించింది ఎవరు?
1) మన్నవ బుచ్చయ్య పంతులు
2) కందుకూరి వీరేశలింగం
3) శ్రీధరనాయుడు 4) దేశిరాజు పెదబాపయ్య

**40.** అకాళీదళ్‌ను ఎప్పుడు స్థాపించారు?
1) 1910 2) 1920 3) 1924 4) 1930

**41.** సమాధులు, స్మశానాలను ధ్వంసం చేస్తూ, కసాయి వారిని హత్య చేసిన సిక్కు ఉద్యమం ఏది?
1) నామ్‌ధారీ 2) నిరంకారీ 3) కూకా 4) అకాళీదళ్

**42.** 1888 లో బొంబాయిలో మహాత్మ బిరుదుతో సత్కారం అందుకున్న వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) జ్యోతిరావు పూలే
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎవరూ కాదు

**43.** 'కుడి అరశు' అనే వారపత్రికను నడిపింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) రామస్వామి నాయకర్
3) నారాయణ గురు 4) అంబేద్కర్

**44.** 1901 లో కొరేగావ్ రైల్వేస్టేషన్‌లో కులవివక్ష ఎదుర్కొన్న వ్యక్తి ఎవరు?
1) అంబేద్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) భాగ్యరెడ్డి వర్మ

**45.** 'జుతాన్' అనే పేరుతో ఆత్మకథను రాసుకున్నది ఎవరు?
1) అంబేద్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) రామస్వామి నాయకర్

**46.** 1944 లో ద్రవిడ కజగం (DK) పార్టీని స్థాపించింది?
1) రామస్వామి నాయకర్ 2) అన్నాదురై
3) కరుణానిధి 4) పి. త్యాగరాయ చెట్టి

**47.** కులప్రసక్తి లేని దేవాలయాలను నిర్మించింది ఎవరు?
1) రామస్వామి నాయకర్ 2) రామానుజాచార్యులు
3) రామానందుడు 4) నారాయణ గురు

**48.** 'శ్రామిక కులాలైన శూద్రులు, అంటరాని కులాలైన అతి శూద్రులు కలిసి పోరాడితేనే కుల వివక్ష పోతుంది' అన్నదెవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేద్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) బాతుల వెంకట్రావ్

**49.** 1873 లో సత్యశోధక సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేద్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) నారాయణ గురు

**50.** 1903 లో 'నారాయణ ధర్మ పరిపాలనా యోగం' సంస్థను స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్
4) స్వామి దయానంద సరస్వతి

**51.** ఎగువ కులంలో సంస్కరణోద్యమాన్ని ప్రారంభించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్ 4) అంబేద్కర్

**52.** ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించింది ఎవరు?
1) అంబేద్కర్ 2) సుభాష్ చంద్రబోస్
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) లార్డ్ అట్లీ

**53.** రాజా రామమోహన్‌రాయ్ మరణానంతరం ఎవరి ఆర్థిక సహకారంతో బ్రహ్మ సమాజాన్ని నిర్వహించారు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) రామచంద్ర విద్యావాగీష్ 4) ద్వారకనాథ్ ఠాగూర్

**54.** 1929 నాటి శారదా చట్టం ప్రకారం బాలికలు, బాలుర వివాహ వయసెంత?
1) 12, 14 2) 14, 16 3) 18, 21 4) 10, 12

**55.** పాట్నా, కలకత్తాల్లో ముస్లిం పాఠశాలలు (మదర్సాలు) స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే 2) రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) రోకియా సఖావత్

**56.** యంగ్ బెంగాల్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) హెన్రీ డెరీజియో 2) రాజా రామమోహన్‌రాయ్
3) డేవిడ్ హేర్ 4) అలెగ్జాండర్ డఫ్

**57.** కింది అంశాలను జతపరచండి.
i) సంవాద కౌముది a) కేశవ చంద్రసేన్
ii) సులభ్ సమాచార్ b) రాజా రామమోహన్‌రాయ్
iii) తత్వబోధిని c) రఘుపతి వెంకటరత్నం
iv) బ్రహ్మ ప్రకాశిక d) దేవేంద్రనాథ్ ఠాగూర్
1) i-a, ii-b, iii-c, iv-d 2) i-b, ii-a, iii-d, iv-c
3) i-d, ii-c, iii-b, iv-a 4) i-c, ii-d, iii-a, iv-b

**58.** సంగత్‌సభ (సంగీత సభ)ను ప్రారంభించింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) దేవేంద్రనాథ ఠాగూర్ 3) కేశవ చంద్రసేన్
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1-4 | 13-1 | 25-1 | 37-3 | 49-1 |
| 2-4 | 14-2 | 26-3 | 38-4 | 50-2 |
| 3-3 | 15-2 | 27-3 | 39-3 | 51-2 |
| 4-1 | 16-4 | 28-1 | 40-2 | 52-1 |
| 5-1 | 17-1 | 29-2 | 41-3 | 53-4 |
| 6-2 | 18-3 | 30-3 | 42-2 | 54-2 |
| 7-1 | 19-2 | 31-3 | 43-2 | 55-4 |
| 8-4 | 20-2 | 32-4 | 44-1 | 56-1 |
| 9-3 | 21-4 | 33-4 | 45-2 | 57-2 |
| 10-2 | 22-3 | 34-1 | 46-2 | 58-3. |
| 11-3 | 23-2 | 35-4 | 47-4 | |
| 12-2 | 24-3 | 36-4 | 48-1 | |

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

ప్రతిభ

★ Which among the following space organizations revealed 10 new rocky, Earth-sized planets that could potentially have liquid water and support life in June 2017? *Ans: c*
a) Indian Space Research Organisation (ISRO)
b) Japan Aerospace Exploration Agency (JAXA)
c) National Aeronautics and Space Administration (NASA)
d) Russian Federal Space Agency (RFSA)

# Tiger State of India is...

## Current Affairs

**1.** Recently State-owned oil firms IOC, BPCL and HPCL signed an agreement to jointly set up the world's largest refinery and petro-chemical complex in:
a) Maharashtra b) Gujarat
c) Rajasthan d) Karnataka

**2.** Recently in an attempt to reduce the number of deaths of endangered wildlife in Thar Desert, new "rescue wards" have come up in the far-flung rural areas of Jodhpur. Thar Desert does not lie in:
a) Gujarat b) Haryana
c) Madhya Pradesh d) Punjab

**3.** Recently Reserve Bank of India has put which bank under prompt corrective action (PCA) due to a sharp increase in bad loans?
a) Union Bank of India
b) Central Bank of India
c) United Bank of India d) IDBI Bank

**4.** Recently India has decided for the first time to place a dedicated cell to promote investments of which country in India?
a) Canada b) USA
c) Australia d) Russia

**5.** The National Physical Laboratory (NPL), part of the Council of Scientific & Industrial Research and the only agency in India that is authorised to maintain Indian Standard Time (IST). It is located in:
a) Mumbai b) Allahabad
c) New Delhi d) Kolkata

**6.** Recently a team of experts at the Indian Institute of Technology - Kharagpur has fashioned a hybrid material based on silk protein called:
a) Silk Lyptonn b) Silk Fibroin
c) Silk Ranyon d) Silk Tinyton

**7.** Recently the Ministry of Health and Family Welfare has launched 'IDCF' in order to intensify efforts to reduce child deaths due to:
a) Diphtheria b) Tuberculosis
c) Diarrhoea d) Tetanus

**8.** Who has been appointed as India's ambassador to the European Union (EU) in June 2017?
a) Gaitri Issar Kumar
b) Ajit Vinayak Gupte
c) Reenat Sandhu
d) Ranjan Deepak



**9.** The government is set to roll out the 'Mission Parivar Vikas' programme to improve family planning services in how many districts of India?
a) 56 b) 78 c) 104 d) 146

**10.** Name the 1st Indian woman who has been elected as member of International Tribunal for the Law of the Sea (ITLOS)?
a) Sumedha Puri b) Anandita Razdan
c) Koel Agrahari d) Neeru Chadha

**11.** Recently Anglo American's diamond unit De Beers launched the world's largest diamond exploration vessel off the coast of:
a) South Africa b) Chile
c) Namibia d) Egypt

**12.** Recently the Asian Infrastructure Investment Bank (AIIB) approved it's first-ever equity investment, worth .......... to catalyze private capital for infrastructure projects in India.
a) $ 70 million b) $110 million
c) $150 million d) $230 million

**13.** Who was the first Indian woman driver competed in one of the highest classes of Formula racing in the country at the upcoming JK Tyre-FMSCI National racing championship?
a) Radha Menon b) Aprajita Sehgal
c) Mira Erda d) Ritu Das



**14.** According to the study by UK-based Money Super Market what is the present rank of India in survey of nations with the lowest global environmental impact?
a) 34th b) 46th c) 57th d) 75th

**15.** Who is not among the three countries that will participate in Malabar 2017, a joint mid-summer exercise aimed at addressing shared threats to maritime security in the Indo-Asia Pacific region?
a) Japan b) USA
c) Indonesia d) India

**16.** David Grossman has won the Man Booker International Prize for his novel "A Horse walks into a bar". David Grossman belongs to:
a) Uganda
b) Canada
c) Australia d) Israel



**17.** Recently the government, through a notification amending a prevention of money laundering law, has made it mandatory to provide Aadhaar to open a bank account and to conduct a transaction of ......... or more.
a) Rs.20,000 b) Rs.50,000
c) Rs.1,00,000 d) Rs.2,50,000

**18.** According to Environment Minister Dr. Harsh Vardhan, India is committed to achieve Land Degradation Neutrality by the year:
a) 2020 b) 2025 c) 2030 d) 2050

**19.** Recently which of the following country ratified automatic exchange of financial account information with India and 40 other jurisdictions to facilitate immediate sharing of details on suspected black money?
a) Belarus b) Switzerland
c) Russia d) USA

**20.** In order to boost G&J sector in the region Gem & Jewellery Training Institute, a first of its kind in Southern India is to be set up in:
a) Kochi b) Palakkad
c) Udupi d) Mangalore

**21.** In an attempt to keep India's regional navigation satellite system fully operational, ISRO is preparing to launch a back-up for IRNSS-1A, one of the seven satellites in the constellation. What is the name of its regional navigation satellite system?
a) GAGAN b) NavIC
c) Galileo d) None of the above

**22.** Recently which of the following countries's scientists have found that using blue-green algae and light to trigger photosynthesis could help treat cardiac disease, the top cause of death globally?
a) Japan b) Germany
c) USA d) China

**23.** Recently P.N.Bhagwati passed away. He was the:
a) Former Chief Election Commissioner of India
b) Former Chief Justice of India
c) Former Indian cricket test team captain
d) First Chief Information Commissioner of India

**24.** Gorkha Janmukti Morcha has been in the news, because it has been campaigns for the creation of a separate state Gorkhaland within India, out of districts in the north of which of the following states of India?
a) Tamil Nadu b) West Bengal
c) Uttar Pradesh d) Madhya Pradesh

**25.** Dr. Mahesh Sharma, Minister of State (Independent charge) for Culture & Tourism launched the implementation of the "National Mission on Cultural Mapping of India' at:
a) Mathura, Uttar Pradesh
b) Chitradurga, Karnataka
c) Tiruchirapalli, Tamil Nadu
d) Kurnool, Andhra Pradesh

**26.** How many new Post Office Passport Seva Kendras (POPSKs) has been launched by Government of India in June 2017?
a) 50 b) 149 c) 100 d) 500

**27.** Which is the country's first public transport system to reserve jobs for members of the third gender people in June 2017?
a) Kolkata Metro b) Hyderabad Metro
c) Kochi Metro d) Delhi Metro

**28.** Sardar Sarovar Dam is being built on which of the following rivers?
a) Tapi b) Krishna
c) Narmada d) Godavari

**29.** Which of the following states of India is poised to fortify its position as the "Tiger State of India" with major reserves indicating an increase in the tiger population as per the annual census completed recently?
a) Karnataka b) Assam
c) Gujarat d) Rajasthan

**30.** The Indian Space Research Organisation (ISRO) has progressed to the testing of sub-systems in the development of a semi-cryogenic engine for rockets with heavier payload capacity. The semi-cryogenic engine uses a combination of which of the following as propellants?
a) Liquid oxygen (LOX)
b) Refined kerosene (Isrosene)
c) Solid lithium (SLM)
d) Both (a) and (b)

**31.** Who among the following won the doubles title in the $60,000 ITF women's tennis tournament in June 2017?
a) Prarthana Thombare and Kotomi Takahata
b) Prarthana Thombare and Natchareе Teerachodjiranon
c) Prarthana Thombare and Yu-Yun Li
d) Prarthana Thombare and Natasha Sengphrachanh



**32.** Right to Information Act reveals that the Election Commission of India had ordered registration of FIR against the Chief Minister and others for alleged electoral malpractices during the Dr. Radhakrishnan Nagar by-election of which of the following states?
a) Tamil Nadu b) West Bengal
c) Goa d) Karnataka

**33.** A Street in Thuruthi ward of Kasaragod municipality that was recently named 'Gaza', a reference to the disputed strip of land between which of the following countries?
a) Israel and Egypt b) Israel and Syria
c) Israel and Libya d) Israel and Jordon

**34.** Which among the following Palaces has becomes first Indian building to get trademark in June 2017?
a) Mysore Palace b) Taj Mahal Palace
c) Nizam Palace
d) Raja Maharanjith Singh Palace

**35.** The 106th Session of International Labour Conference (ILC) was held from 5-16th June 2017 in:
a) USA b) South Africa
c) Switzerland d) Norway

**36.** How many member countries are there in the Asian Infrastructure Investment Bank?
a) 80 b) 10 c) 50 d) 40

**37.** Reserve Bank of India said its internal advisory committee (IAC) had identified 12 accounts, which account for .......... % of non-performing assets of the Indian banking system for immediate resolution under the Insolvency and Bankruptcy Code (IBC).
a) 30 b) 25 c) 20 d) 15

**38.** The 'Make in India' initiative unveiled by Prime Minister Narendra Modi in 2014, provided the supply side intervention(s) of which of the following?
a) FDI reforms
b) Ease of doing business
c) Scaling up physical infrastructure and competitive federalism
d) All of the above

**39.** Which among the following country's cricket team has won its maiden ICC Champion Trophy in June 2017?
a) India b) England
c) Pakistan d) South Africa

**40.** Who among the following won the Indonesia Open men's singles trophy in June 2017?
a) Sai Praneeth b) Son Wan Ho
c) Kidambi Srikanth d) Kazumasa Sakai

**Key**

| | | | | |
|---|---|---|---|---|
| 1-a | 10-d | 19-b | 28-c | 37-b |
| 2-c | 11-c | 20-c | 29-a | 38-d |
| 3-b | 12-c | 21-b | 30-d | 39-c |
| 4-d | 13-c | 22-c | 31-a | 40-c |
| 5-c | 14-d | 23-b | 32-a | |
| 6-b | 15-c | 24-b | 33-a | |
| 7-c | 16-d | 25-a | 34-b | |
| 8-a | 17-b | 26-b | 35-c | |
| 9-d | 18-c | 27-c | 36-a | |




# లంచ్‌బాక్స్‌లు చూడండి... తినడం కుదరదండి!

నీకో లక్ష్యం ఉండటమే కాదు, దాన్ని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాధించుకునేలా వ్యూహ నైపుణ్యం కూడా ఉండాలి
- అబ్దుల్ కలాం

స్కూలుకు పుస్తకాలతో పాటు తప్పకుండా తీసుకుపోయేదేంటి? ఒక్క నిమిషం ఆలోచించైనా టిఫిన్ బాక్స్ అని చెప్పేస్తాం. ఎందుకంటే అది కూడా మనం బడికి తీసుకుపోయే వాటిల్లో ముఖ్యమైంది. అందుకే ఇష్టమైన కార్టూన్‌పాత్రల బొమ్మలతో, రంగు రంగుల్లో మనకు నచ్చిన ఆకారాల్లో ఉన్న డబ్బాలను కొనుక్కుంటాం. సరేగానీ ఇదంతా ఇప్పుడెందుకు అనే సందేహం వచ్చిందా?

- రకరకాల భోజన డబ్బాలతో ఉందో ప్రదర్శనశాల. పేరు 'లంచ్‌బాక్స్ మ్యూజియం'. అతి పెద్దది కూడా. చూడాలంటే అమెరికా జార్జియాలోని కొలంబస్‌కు వెళ్లాల్సిందే.
- ఇందులో అడుగుపెట్టగానే ఒకటి కాదు రెండు కాదు వరుసల్లో పేర్చిన బోలెడు డబ్బాలు కనిపిస్తాయి. వీటి సంఖ్య దాదాపు 3,500. ప్లాస్టిక్, మెటల్ వంటి రకరకాల పదార్థాలతో చేసినవి ఇవన్నీ.
- అలెన్ ఉడాల్ అనే తాతయ్య సేకరించి పెట్టారీ డబ్బాలన్నింటినీ. 1990 నుంచి ఈ పని మొదలుపెట్టాడట. అలా ఆనాటి డబ్బాల నుంచి అంటే మన నాన్నలు బడికి తీసుకెళ్లిన వాటి నుంచి ఇప్పటి కొత్తరకం లంచ్‌బాక్స్‌ల వరకూ చూడొచ్చు.



**మీకు తెలుసా?**

- పనిచేసే దగ్గరకు డబ్బాలో భోజనం తీసుకెళ్లే పద్ధతి 200 సంవత్సరాల క్రితమే మొదలైంది.
- 1950 నుంచి 1970ల్లో టిఫిన్ - లంచ్ బాక్స్‌ల అలవాటు ఎక్కువగా పెరిగిందట. రకరకాల అలంకరణలతో మార్కెట్లోకి వచ్చాయట.

## పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Puff = ఊదుట, ఉబ్బు
- కలహం = పోట్లాట

## నవ్వుల జల్లులు!

శీను: అమ్మా! పక్కింటాంటీ ఏంటీ, కుర్చీ పట్టుకుని నీ వెనకే తిరుగుతోంది?
తల్లి: నేను కట్టుకున్నది ఆవిడ పట్టుచీరలే!

- తోట తిరుపతిరావు, విశాఖపట్నం

తల్లి: గోడను అలా భూతద్దం పెట్టి చూస్తున్నావేంటి?
బిట్టు: నువ్వే కదమ్మా గోడలకు చెవులుంటాయన్నావు. అందుకే వెతుకుతున్నా!

- మంగళపెల్లి కొమురయ్య, తొర్రూరు

## చిలిపి ప్రశ్న

పరుగులు ఎక్కడ తీస్తారు?

- ఎం. నాగభూషణం, మహబూబ్‌నగర్

## ఎటు చదివినా ఒకటే!

BUSH SAW
SUNUNU SWASH
SUB.



## ఐదు తేడాలు కనుక్కోండి





## పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Z | B | W | K | X | B | R | V | P | L | A | E | V | O | Z |
| J | P | R | A | J | V | U | O | E | Y | D | R | T | Q | T |
| P | C | A | L | E | C | N | A | D | U | O | U | B | G | Q |
| R | I | W | R | A | U | I | F | F | V | X | T | O | K | T |
| O | S | S | F | T | W | V | G | C | E | D | U | I | R | H |
| G | U | Q | D | Y | Y | E | A | D | K | A | F | K | E | P |
| R | M | A | C | N | G | R | O | C | O | L | L | E | G | E |
| A | L | Z | A | O | E | S | D | A | N | G | S | C | W | A |
| M | O | Y | R | W | S | I | O | Z | W | T | U | T | S | K |
| M | O | Q | D | K | N | T | R | B | O | N | C | X | Y | D |
| X | H | P | S | N | E | Y | H | F | G | R | C | E | S | F |
| W | C | H | E | N | O | I | T | A | R | B | E | L | E | C |
| N | S | R | K | V | A | S | G | I | F | T | S | C | U | A |
| A | B | I | B | G | D | X | C | W | W | R | S | P | K | P |
| W | A | W | A | R | D | S | S | P | E | C | I | A | L | E |

SUCCESS, FUTURE, PROUD, PARTY, GIFT, DINNER, DANCE, GOWN, MUSIC, FRIENDS, CARDS, CELEBRATION, SPECIAL, COLLEGE

## సరదా వాక్యాలు

కింది ఖాళీల్లో సరైన శరీర భాగాల పేర్లు రాస్తే వాక్యాలు అర్థవంతం అవుతాయి.

1. ☐☐ ప్రాణం తోకకు వచ్చింది.
2. ☐☐☐ వాసిలో ప్రమాదం తప్పింది.
3. ☐☐ మంచిదైతే ఊరు మంచిదవుతుంది.
4. ☐☐☐ చించుకుంటే కాళ్లమీద పడినట్లు
5. ☐☐ బంధం ఎంతో గొప్పది
6. ☐☐☐☐లో వైకుంఠం చూపించినట్లు
7. ☐☐☐కాలాక ఆకులుపట్టుకున్నా లాభం లేదు

- ఆర్. టీనా శ్రీభవిష్య, విజయనగరం

## మంచు గడ్డలు మునగవెందుకు?

**ప్రశ్న:** మంచు గడ్డలు నీటిలో ఎందుకు మునగవు?

- బి. రాజేశ్వర్, పాన్కల్

**జవాబు:** ఏయే ద్రవాల్లో ఏయే పదార్థాలు మునుగుతాయో లేదా తేలుతాయో తెలిపే ప్లవన సూత్రాలు పాఠ్యపుస్తకాల్లో ఉన్నాయి. ఒక ద్రవపు సాంద్రత కన్నా అందులో పడిన వస్తువు సాంద్రత తక్కువైతే ఆ పదార్థం తేలుతుందని ఎక్కువైతే మునుగుతుందని, సమానమైతే మునగకుండా తేలకుండా మధ్యలో వేలాడుతుందని ఆ సూత్రాలు తెలుపుతాయి. నీటి సాంద్రతకన్నా మంచు గడ్డ సాంద్రత తక్కువ. అందువల్లే మంచు గడ్డలు నీటిపై తేలుతున్నాయి. ప్రకృతిరీత్యా ఈ ధర్మం ఉండటం వల్లే చాలా తక్కువ ఉష్ణోగ్రత ఉన్న ధ్రువ ప్రాంతాలు, చలి ప్రాంతాల్లో ఉన్న సముద్రపు నీటిపై మంచుగడ్డలు ఉన్నా, కింద ఉన్న నీరు ద్రవరూపంలో ఉండటం వల్ల జలచరాలు బతుకుతున్నాయి. మరో తమాషా ఏంటంటే పైన మంచు గడ్డల బరువు వల్ల కిందున్న నీరు గడ్డకట్టే లక్షణం ఇంకా తగ్గిపోయి ద్రవ రూపంలోనే ఉంటుంది.






- ప్రొ॥ ఎ.రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

## ఒక్కటి చాలు

ఆధారాలతో తెలుగు పదాలు రాయండి

1. Mother ☐ త
2. Lid ☐ త
3. Donor ☐ త
4. Swim ☐ త
5. Grandfather ☐ త
6. Crab ☐ త
7. Pair ☐ త

జవాబులు: **చిలిపిప్రశ్న:** నేలపైన! **సరదా వాక్యాలు :** 1. తల 2. వెంట్రుక 3. నోరు 4. కడుపు 5. పేగు 6. అరచేతి 7. చేతులు **ఒక్కటి చాలు:** 1. మాత 2. మూత 3. దాత 4. ఈత 5. తాత 6. పీత 7. జత **ఐదు తేడాలు కనుక్కోండి:** ఎలుగు తోక, నోరు, పెంగ్విన్ కాలు, రెక్క, గొడుగు

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

## ఈటీవీలో ఈనాడు

**ఉదయం**

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ధనాభివృద్ధికి శ్రావణ శుక్రవారం రోజు ఏం చేయాలి? వాస్తు దోషాలను సులభంగా తొలగించుకోవడం ఎలా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: నువ్వే కావాలి (తరుణ్, రిచా).

**మధ్యాహ్నం**

12-00: అభి'రుచి': ఘుమఘులు 'కాజూ మటర్ పన్నీర్', మీచేతి వంట 'బీట్‌రూట్ కుర్మా', 'గోబీ పుదీనా రైస్', జస్ట్ ఎ మినిట్ 'కొబ్బరి నువ్వుల బర్ఫీ' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

**సాయంత్రం**

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: వీర (రిపీట్), 05-30: ఆడాళ్ళా మజాకా! (హైదరాబాద్ - సఫిల్‌గూడ అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో...), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

**రాత్రి**

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: కంప్లీట్ కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం..

## ఈటీవీ ప్లస్

ఉదయం
11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం
12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 గీత...సుబ్రమణ్యం రిపీట్
01:15 ఎవడి గోల వాడిదే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పటాస్ పంచెస్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్ రిపీట్
09:00 పటాస్ రిపీట్
09:30 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
09:45 టాప్స్
10:00 గీత...సుబ్రమణ్యం
10:15 ఎవడి గోల వాడిదే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

## ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 5:00 రా. 11:00)
★ ఆయుష్ (ఉ. 6:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 5:30, రా. 10:30,11:30)
★ హెల్దీ & టేస్టీ – హెల్దీ డయాబెటిక్ (ఉ. 7:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ - (ఉ. 8:30, మ. 1:00, సా. 6:00, రా. 8:30)
★ డా. ఈటీవీ – (ఉ. 9:00, 11.00, మ. 3:30, రా. 7:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 9:30)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (ఉ. 10:00)
★ ఆరోగ్యమస్తు - (ఉ. 10:30, మ. 1:30, 3:00, రా. 9:00)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హోమియో - (మ. 2:00, రా. 7:00)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ. 2:30, సా. 4:00, రా. 9:30).

## ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగగారి దొంగ పెళ్ళాం (కృష్ణ, విజయశాంతి), 10-00: మార్నింగ్ షో: అమరజీవి(ఏఎన్నార్,జయప్రద), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అమ్మో ! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: చట్టం (రాంకీ, విజయశాంతి), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తపోతన (నాగయ్య), 10-00: సెకండ్ షో: అల్లుడుగారూ జిందాబాద్ (శోభన్‌బాబు).

## ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – రాగి నువ్వుల కజ్జికాయలు & వామాకు నువ్వుల బజ్జీ, ఉ.9.30: పిండివంటలు, ప్రసాదాలు – నవరతన్ లడ్డు & గుమ్మడిపండు చలిమిడి, ఉ.10.00, రా.7:00: అతిథి – మీ ఇంటింటి నేస్తం, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హోమ్ మేడ్ సెరిలాక్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పీనట్ బట్టర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - గోధుమ ప్రసాదం & పూర్ణం బూరెలు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - నువ్వుల పప్పు చెక్కలు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – చంద్రకాంత గవ్వలు, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బంగాళదుంప పర్వల్ కూరగాయల వేపుడు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ గోబీ గార్లిక్, మ.1.00: వావ్ ఏమి రుచి (జర్మన్ క్యూసైన్) – కోకోనట్ కర్రీ ఫ్రైడ్ చికెన్ & స్టిర్ ఫ్రైడ్ వెజిటబుల్స్ ఇన్ కోకోనట్ మిల్క్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) మొక్కజొన్న పొట్లాలు, మ.1.45, రా.7.30: రోడ్ సైడ్ రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – చికెన్ స్ట్రిప్స్ (ఒవెన్ స్పెషల్), మ.2.30: చోటా షెఫ్ – శెనగపప్పు పాయసం, సా.5.15: స్నాక్స్ – గుమ్మడి బిల్లలు.

## ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360º, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360º, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, కొల్హాపూర్, మహారాష్ట్ర, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360º, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

## ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ(రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360º, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360º, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ మహాంకాళి దేవాలయం, తూప్రాన్, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360º, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

## ఏ ఛానల్లో ఏముంది.. 11-08-2017

**SVBC** — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - మహాలక్ష్మి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 00-00 లలితాసహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 మహాలక్ష్మి వైభవం - ప్రవచనం - చక్రవర్తి రంగనాథ్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుచూర్, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కల్యాణోత్సవం, 08-00 భక్తుల అనుభవాలు, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - పెద్దింట్లమ్మవారు - కొల్లేటికొండ, 09-30 శ్రీ దేవీ సప్తశతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం

**భక్తి TV** — **ఉదయం:** 06-00 శ్రీలక్ష్మీ అభిషేకం (లైవ్), 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రావణ శుక్రవార వైభవం (లైవ్), 09-00 లక్ష్మీ కటాక్షం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 శ్రీ లలితాసహస్రం, 06-00 శ్రీపురం గోపూజ (లైవ్), **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

**Zee తెలుగు** — **ఉదయం:** 07-30 అభిషేకం, 08-00 సినిమా: బ్రదర్స్, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: సౌఖ్యం.

**maa** — **ఉదయం:** 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: చంద్రముఖి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 03-30 సినిమా: మనమంతా, **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

**GEMINI** — **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శ్వేతనాగు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: దిల్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: దృశ్యం.

**HBO** — **ఉదయం:** 06-00 న్యూ ఇయర్స్ ఈవ్, 08-18 లైట్స్ అవుట్, 09-42 ఫుల్ మెటల్ జాకెట్, 11-27 టీనేజ్ మూటెంట్ నింజా టర్టెల్స్, **మధ్యాహ్నం:** 01-22 స్టార్ ట్రెక్ ఇంటూ డార్క్‌నెస్, 03-46 స్టెప్ అప్, **సాయంత్రం:** 05-27 షావోలిన్ సాకర్, 07-08 విస్కీ టాంగో ఫాక్స్‌ట్రాట్, **రాత్రి:** 09-00 కుంగ్ ఫూ పాండా 2.

# క్రైస్తవులపై దాడులు తగవు

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే: మత స్వేచ్ఛ ఉన్న భారతదేశంలో మత మార్పిడిలు జరుగుతున్నాయనే కారణంతో క్రైస్తవులపై దాడులు చేయడం తగదని క్రిస్టియన్ కౌన్సిల్ నేషనల్ అధ్యక్షుడు పాస్టర్ గెరా హనోక్ అన్నారు. గురువారం అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రిటీ క్రిస్టియన్ కౌన్సిల్ (ఇండియా) ఆధ్వర్యంలో బుచ్చిరాజుపాలెం యెరుషలేము ప్రార్థనామందిరంలో సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... రాజ్యాంగాన్ని ఉల్లంఘించి పలువురు దాడులు చేస్తున్నా... ప్రభుత్వాలు స్పందించడం లేదన్నారు. క్రైస్తవులను రెచ్చగొడితే దేశవ్యాప్తంగా నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో 13 జిల్లాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షుడు పాస్టర్ గెరా హనోక్

## తిరుమలదర్శిని

**వసతి:** రూ. 500: అక్టోబరు 8 నుంచి డిసెంబరు 9 వరకు, రూ. 100: అక్టోబరు 8 నుంచి డిసెంబరు 9 వరకు, రూ. 50: ఖాళీలు లేవు, శ్రీనివాసం (రూ. 200): అక్టోబరు 8 నుంచి డిసెంబరు 9 వరకు, దర్శనం: రూ. 50: ఖాళీలు లేవు, రూ. 300 (శీఘ్రదర్శనం): ఆగస్టు 28 నుంచి నవంబరు 30 వరకు (సెప్టెంబరు 5, 19, 23, 27, 30, అక్టోబరు 7న తప్ప) ఖాళీలున్నాయి.

**నోట్: దర్శన, వసతి వివరాలు :** . ఆగస్టు 13 నుంచి డిసెంబరు 9 వరకు గల సమాచారం మాత్రమే

**కల్యాణ మండపం:** తితిదే కల్యాణ మండపం ఆగస్టు 20 నుంచి 30 వరకు ఖాళీలున్నాయి.

ప్రతీ మంగళవారం సెలవు

**ఫోన్ నంబర్:** తి.తి.దే. కల్యాణ మండపం: 2550265

**వెబ్‌సైట్:** ttdsevaonline.com

## తెరపై ఈనాడు

**నేనే రాజు నేనే మంత్రి:** శారద, జోతి, విమాక్స్-2, శ్రీకన్య, ఊర్వశి, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-1 6.50, 9.50
**జయ జానకి నాయక:** శ్రీవెంకటేశ్వర, రమాదేవి 11.00, 6.30, శరత్, కామేశ్వరి 11.00, 2.30, విమాక్స్-1, శ్రీలక్ష్మినరసింహ స్క్రీన్-1
**లై:** వెంకటేశ్వర, సంగం, కామేశ్వరి 6.15, 9.45; మెలోడి 11.00, లీలామహల్, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-2, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-3
**TOILET EK PREM KATHA** : 2.30, 10.00 : రమాదేవి
**నక్షత్రం:** శ్రీరామా
**ఫిదా :** జగదాంబ, కిన్నెర, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-2,
**గుంటూరోడు:** శ్రీకాంతి
**గౌతమ్‌నంద:** మెలోడి 2.30, 6.30, 9.45
**నిన్నుకోరి :** పరమేశ్వరి పిక్చర్ పేలస్
**ఇదేం దెయ్యం :** విమాక్స్-3

## చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 90; డ్రెస్డ్: 150; స్కిన్‌లెస్: 160.
వెన్‌కాబ్: ఫారం గేటు ధర: 78; లైవ్: 92; డ్రెస్డ్: 129; స్కిన్‌లెస్: 152.
(కిలోకి – రూపాయలలో)

## నగరంలో ఈనాడు

★ **ఉదయం 8 గంటలకు** ఇందిరాప్రియదర్శిని స్టేడియంలో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఆధ్వర్యంలో కార్యక్రమం
★ **ఉదయం 10 గంటలకు** కన్యకాపరమేశ్వరి ఆలయంలో ముత్యాల చీరతో అమ్మవారి దర్శనం
★ కేంద్రీయ సాహితి ఆధ్వర్యంలో కంచరపాలెం, నవశక్తి పార్కువద్ద పద్యపోటీలు ★ ఏయూ స్మార్ట్ సెమినార్ హాల్లో కథానందం పుస్తకావిష్కరణ
★ **10.15 గంటలకు** ఊర్వశి కూడలి వద్ద డీవైఎఫ్ఐ ర్యాలీ
★ **10.30 గంటలకు** సమస్యలు పరిష్కరించాలని వీఎస్ కృష్ణా కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన
★ రామ్‌నగర్ లయన్స్ క్లబ్‌లో హస్తకళా ప్రదర్శన
★ **మధ్యాహ్నం 12.30 గంటలకు** పోర్టు ప్రధాన కార్యాలయం (ఏవోబీ)మేజర్ పోర్టు అథారిటీ బిల్లును వ్యతిరేకిస్తూ అఖిల పక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా.

# 13 నుంచి ఇస్కాన్‌లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ ఇస్కాన్ మందిరంలో ఈ నెల 13 నుంచి 16 వరకూ శ్రీ కృష్ణజన్మాష్టమి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు విశాఖ నగర శాఖ అధ్యక్షుడు సాంబదాస్, మాతాజీ నితాయిసేవిని తెలిపారు. గురువారం ఓ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో వేడుకల గోడపత్రికను విడుదల చేశారు. ఉత్సవాల వివరాలను వెల్లడించారు.

★ 13న సాయంత్రం 4 గంటలకు శ్రీ కృష్ణనృత్యభారతి (సింహాచలం) శ్రీ కృష్ణ జన్మలీలలు నృత్యరూపకం

★ 14న సాయంత్రం 4 గంటలకు సాయినాథ్ కళా సమితి శ్రీ కృష్ణదామోదరం నృత్యరూపకాలు

★ 15న శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా తెల్లవారుజామున 4.30 గంటలకు మంగళహారతి, 9 గంటలకు దర్శనహారతి, అఖండహరినామ సంకీర్తన, ఊయలసేవ, ఉదయం 10 గంటలకు రంగోళీ, పుష్పాలంకరణ పోటీలు, సాయంత్రం 4.30 గంటలకు ఉట్టి కొట్టే కార్యక్రమం ఉంటాయి. విచిత్ర వేషధారణ, సోలో, గ్రూప్ డ్యాన్స్ పోటీలు నిర్వహిస్తారు. రాత్రి 10 గంటలకు శ్రీ కృష్ణ జన్మాష్టమిపై సందేహాల నివృత్తి, రాత్రి 11.30 గంటలకు లడ్డూ గోపాలునికి పుష్పాభిషేకం, అర్ధరాత్రి 12 గంటలకు వివిధ ద్రవ్యాలతో బాలకృష్ణుని ఉత్సవమూర్తికి అభిషేకం, 108 దీపాలతో దివ్య మంగళహారతి

★ 16న ఉదయం 10 గంటలకు ఇస్కాన్ సంస్థాపక ఆచార్య ప్రభుపాదుల వారి జయంతి వేడుకలు




గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఇస్కాన్ అధ్యక్షుడు సాంబదాస్, మాతాజీ నితాయసేవిని

# హ్యాక్‌థాన్ నమోదుకు ఈనెల 12 వరకు అవకాశం

న్యూస్‌టుడే, ఏయూ ప్రాంగణం: ఏయూలో ఈ నెల 19, 20 తేదీల్లో స్మార్ట్ టీ హ్యాక్‌థాన్ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన మహిళలు ఈనెల 12 వరకు తమ పేర్లు నమోదు చేసుకొనేందుకు అవకాశం కల్పించినట్లు బాలికల ఇన్‌టెక్ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.

# ఉపాధ్యాయుడూ నిత్య విద్యార్థే

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే: విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని ఆంధ్రప్రదేశ్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.కృష్ణారెడ్డి అన్నారు. ఎన్ఏడీ కొత్తరోడ్డు రామకృష్ణ పాఠశాలలో గురువారం నిర్వహించిన టీచర్స్ ఎన్‌రిచ్‌మెంట్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు నిత్యవిద్యార్థిలా ఉండాలని సూచించారు. విద్యావిధానంలో ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎంవీరావు, కార్యదర్శి డి.శ్రీనివాసరావు, కోశాధికారి సత్యనారాయణ, కృష్ణకిశోర్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న వి.కృష్ణారెడ్డి




# ఒక దేశం.. ఒక్క రూపాయి!

- న్యూస్‌టుడే, కరాస

**శత్రువు ఆట కట్టించాలంటే.. రక్షణ వ్యవస్థ బలంగా ఉండాలి. అలా ఉండాలంటే.. ఆర్థికంగా అండదండ అందించాలి. ప్రపంచంలో మన సైనిక శక్తిది 4వ స్థానం. దీన్ని మొదటిస్థానంలోకి తీసుకెళ్లాలన్నా అవసరమైన నిధులుండాలి.**

**మన రక్షణ కోసం నిరంతరం పాటుపడుతున్న సైనికుల సంక్షేమం కోసం.. దేశ భద్రత కోసం బాధ్యత గల పౌరులుగా మనం రోజుకో రూపాయిని కేటాయించలేమా?**

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో బ్యాంకు ఖాతా

జవాన్ల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

పౌరులంతా స్పందించాల్సిన సమయమిదే

## నిధుల కేటాయింపులు ఇలా...

ప్రపంచంలో చాలా దేశాల వార్షిక బడ్జెట్ కేటాయింపుల్లో రక్షణశాఖకే సింహభాగం ఇస్తున్నాయి. వాటితో ఎప్పటికపుడు అత్యాధునిక ఆయుధాలను సమకూర్చుకుంటూ రక్షణ దళాన్ని బలోపేతం చేసుకుంటున్నాయి. అమెరికా, రష్యా, చైనా, జపాన్ తదితర దేశాలు ఆర్థికంగా బలంగా ఉండడంతో మనదేశం కంటే ఎక్కువ నిధులనే కేటాయిస్తూ... ముందు వరుసలో ఉంటున్నాయి. వాటితో పోలిస్తే... కేటాయింపుల్లో మనం వెనకబడే ఉన్నాం. ఇలాంటి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించిన ఓ వ్యక్తి మెదడులోంచి పుట్టుకొచ్చిన 'ఒక్క రూపాయి' ఆలోచన ఇప్పుడు అందరినీ ఆలోచింపజేస్తోంది.

భారత ఆర్మీ స్థాపన: **1-4-1895**

విధుల్లోని సైనికులు **13,25,000**

మిలటరీ బలగాలు **21,43,000**

| యుద్ధ విమానాలు | హెలికాప్టర్లు |
|---|---|
| 2,086 | 646 |

దేశ వార్షిక రక్షణ బడ్జెట్ : రూ. **2,62,390** కోట్లు

### వివిధ దేశాల్లో న్యూక్లియర్ మిసైల్స్ వివరాలు

- ✦ రష్యా - 8,500
- ✦ యూఎస్ఏ-7200-7700
- ✦ ఫ్రాన్స్ - 300
- ✦ చైనా-250
- ✦ యూకే- 225
- ✦ పాకిస్థాన్ - 120
- ✦ భారత్- 100

### ఎక్కువ సైన్యం ఉన్న దేశాలు వరుసగా...

1) యూఎస్ఏ 2) రష్యా 3) చైనా 4) భారత్ 5) యూకే

### రక్షణశాఖకు ఎక్కువ నిధులు కేటాయిస్తున్న దేశాలు వరుసగా..

1) యూఎస్ఏ 2) చైనా 3) బ్రిటన్ 4) భారత్

### మన జిల్లాలో...

★ విశాఖ జిల్లాలో జనాభా సంఖ్య దాదాపుగా.... : **20,07,735**

★ వీరంతా నెలకు రూ. 30 ప్రభుత్వ ఖాతాలో వేస్తే.. : రూ. **6,02,32,050** జమ అవుతుంది.

✦ ప్రతి జిల్లాలో సైనికులు, మాజీ సైనికుల సంక్షేమానికి ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జిల్లా సైనికబోర్డులు కృషి చేస్తున్నాయి. అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు కేటాయించడం, పింఛన్లు అందేలా చూడడం, ఇతర సదుపాయాలు సమకూర్చడానికి అధికారులు పని చేస్తున్నారు. వీర మరణం పొందిన జవానుల కుటుంబాల్ని ఆదుకునేందుకు నష్టపరిహారం అందించడంతో మాజీసైనికుల కోటాలో ఉపాధి కల్పిస్తున్నారు.



## శభాష్ రాజేందర్

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ ప్రాంతానికి చెందిన రాజేందర్ కె.గుప్తా తనకు వచ్చిన ఆలోచనను ఓ లేఖ ద్వారా 2017 జులై 19న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కార్యాలయానికి పంపించారు. ఆ లేఖను పరిశీలించిన ప్రధాని... ఈ ఆలోచనను అమలు చేస్తే బావుంటుందని రక్షణశాఖకు బదిలీ చేశారు. ఆ తర్వాత ఉన్నతాధికారులు చర్చించి... భారత సైనికుల కోసం నిధులు సమీకరించడానికి 'ఆర్మీ వెల్‌ఫేర్ అండ్ బ్యాటిల్ క్యాజువాలిటీ' పేరిట సిండికేట్ బ్యాంకులో ఖాతా తెరవడానికి ప్రతిపాదించారు. దీన్ని ప్రధాని ఆమోదించారు.

## ఇదీ లెక్క

ప్రతి భారతీయుడు ఒక సైనికుడిలా పని చేయాలంటే... దేశ సరిహద్దుల్లోనే బాధ్యతలు నిర్వర్తించాల్సిన అవసరం లేదని... ఆర్మీ బలోపేతానికి తమ వంతు కృషి చేయాలని ప్రధాని పిలుపునిచ్చారు. అందుకోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెరిచిన ఖాతాలో ప్రతి పౌరుడు రోజుకు కనీసం ఒక్క రూపాయి వేస్తే.... దాదాపు రూ. 130 కోట్లు జమవుతుంది. ఈ లెక్కన నెలకు రూ. 3,900 కోట్లు... ఏడాదికి రూ. 47,000 కోట్లు (దాదాపుగా..) జమవుతుంది.

✦ ఈ లెక్కన ప్రతి భారతీయుడు స్పందిస్తే... అమెరికా, రష్యా, జపాన్ తదితర దేశాలను తలదన్నేలా భారత ఆర్మీ అత్యాధునిక ఆయుధాలను సమకూర్చుకోవచ్చు. ప్రపంచంలోనే శక్తిమంతమైనదిగా ఎదగొచ్చు.

✦ దేశవ్యాప్తంగా చాలామంది తమకున్న శక్తి మేరకు వంద రూపాయల నుంచి లక్ష రూపాయల దాకా ఆ ఖాతాలో జమ చేస్తున్నారు. విదేశాల్లో ఉంటున్న భారతీయులు బాగా ఎక్కువగా స్పందిస్తున్నారని అధికారులు చెబుతున్నారు. ఇటీవలే బాలీవుడ్ హీరో అక్షయ్‌కుమార్ రూ. 80 లక్షలు జమ చేశారు.

## సైనికుల సంక్షేమమే లక్ష్యం



దేశరక్షణకు ప్రతి జవాను తన ప్రాణాలను పణంగా పెట్టి పని చేస్తున్నారు. కుటుంబాలకు దూరంగానే ఉంటున్నారు. వీరి సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశ పెడుతోంది. అవన్నీ వారికి అందేలా మేం పని చేస్తున్నాం. కేంద్రం ప్రకటించిన ఈ ఖాతాలో ప్రజలు బాధ్యతగా ఎంతోకొంత సొమ్ము జమ చేస్తే బావుంటుంది. పూర్తి వివరాలకు మహారాణిపేటలోని సైనిక్‌భవన్‌లో గాని, కింది నంబర్లలో (0891-2706511, 9848190308) గాని సంప్రదించవచ్చు.

– సత్యప్రసాద్, విశాఖ జిల్లా సైనిక సంక్షేమ అధికారి.

## పౌరులు స్పందించాలి



బాధ్యత గల దేశ పౌరులు స్పందించాలి. అప్పుడే మన రక్షక బలం పెరుగుతుంది. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని ప్రదేశాల్లో... నిత్యం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహిస్తున్న సైనికుల సంక్షేమానికి అందరూ పాటు పడాలి. దేశం లోపల, బయట శత్రుమూకలతో యుద్ధం చేసే వారికి అత్యాధునిక ఆయుధాలను సమకూర్చితే.. శత్రువులను సులువుగా మట్టి కరిపించవచ్చు.

– కంచరాన కన్నారావు, ఆర్మీ విశ్రాంత అధికారి

## రాజస్థాన్ ఎడారిలో పని చేశా



నేను రాజస్థాన్ ఎడారి ప్రాంతంలోనే ఎక్కువ కాలం పని చేశా. అక్కడ ప్రతికూల వాతావరణంలో ప్రతి సైనికుడు నిత్యం అప్రమత్తంగానే వ్యవహరించే వారు. సరిహద్దు ప్రాంతంలో సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డాం. శత్రువులను సమర్థంగా తిప్పి కొట్టేందుకు మరింత అధునిక సాంకేతక పరికరాలను అందించాలి. అప్పుడే సైన్యం మరింత బలోపేతం అవుతుంది.

– కె.అసిరినాయుడు, ఆర్మీ విశ్రాంత ఉద్యోగి



### సొమ్ము జమ చేయాల్సిన ఖాతా వివరాలు

Army Welfare Fund Battle Casualties,
Syndicate Bank, Account No : 90552010165915,
South Block, New Delhi–110011,
Branch Code: 9055, IFSC Code : SYNB0009055

### డీడీ రూపంలో జమ చేయాలంటే...

Army Welfare Fund Battle Casualties,
Adjutant General's Branch, Ceremonial & Welfare Directorate
(Accounts Section), Room No 281–B, South Block, IHQ of
MOD (Army), New Delhi–110011.

## 18, 19 తేదీల్లో డిప్లొమా కోర్సుల కౌన్సెలింగ్

ఏయూ ప్రాంగణం: ప్రత్యేక ఫీజు (స్పెషల్ ఫీ స్ట్రక్చర్)లో ఎంబీఏ, వివిధ డిప్లొమా కోర్సులకు ఈ నెల 18, 19 తేదీల్లో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ఏయూ ప్రవేశాల విభాగం సంచాలకుడు ఆచార్య రాజేంద్రప్రసాద్ తెలిపారు.

## రూ.8కోట్లతో అప్పన్న మెట్లమార్గం అభివృద్ధి

### రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ అనూరాధ

సింహాచలం: సింహాచలం అప్పన్నకొండ మెట్లమార్గాన్ని రూ. 8కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ వై.అనూరాధ తెలిపారు. దేవస్థానం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు సూచన మేరకు గురువారం ఆమె మెట్లమార్గాన్ని పరిశీలించారు. 15 అడుగుల వెడల్పు ఉన్న మార్గాన్ని మరో 15 అడుగుల మేర విస్తరించేటప్పుడు పర్యావరణం దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మార్గంలోని జలధారల్ని అభివృద్ధి చేయాలన్నారు. ఈ మార్గంలో వెళ్లే భక్తులు సేద తీరడానికి విశ్రాంత మందిరాలు నిర్మించి, శీతల పానీయాలు విక్రయించేలా ఏర్పాటు చేస్తే భక్తులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈవో కె.రామచంద్రమోహన్, రాష్ట్ర దేవాదాయశాఖ సూపరింటెండెంటు సుబ్బారావు, ఈఈ కోటేశ్వరరావు, డీఈ సీహెచ్ రమణ, ఏఈ రాంబాబు పాల్గొన్నారు.



అధికారులకు సూచనలిస్తున్న కమిషనర్ అనూరాధ